ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 59 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : హైదరాబాద్ శనివారం 10 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 59 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : HYDERABAD SAT 10 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Hyderabad, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


## హిమాచల్ ప్రదేశ్ లో ఘోర బస్సు ప్రమాదం...

# 12 మంది మృతి

- హిమాచల్ ప్రదేశ్‌లో 200 మీటర్ల లోతైన లోయలో పడిన ప్రైవేట్ బస్సు
- ప్రమాదంలో 12 మంది మృతి, 33 మందికి గాయాలు
- పొగమంచు కారణంగానే ప్రమాదం జరిగిందని ప్రాథమిక అంచనా
- ఘటనపై విచారణకు ఆదేశించిన హిమాచల్ ప్రభుత్వం


హైదరాబాద్ పెన్ పవర్:హిమాచల్ ప్రదేశ్‌లో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సిర్మౌర్ జిల్లాలో ప్రయాణికులతో వెళుతున్న ఓ ప్రైవేట్ బస్సు అదుపుతప్పి సుమారు 200 మీటర్ల లోతైన లోయలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 33 మంది గాయపడ్డారు.వివరాల్లోకి వెళితే.. సిమ్లా నుంచి కుప్వీకి వెళుతున్న ఈ బస్సులో మొత్తం 45 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరంతా 'పోష్' పండుగ సందర్భంగా తమ స్వగ్రామాలకు తిరిగి వెళుతున్నారు. హరిపుర్ధార్ మార్కెట్‌కు

వివరాలు 2లో..



## ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోరా?

### పదే పదే సినిమా టికెట్ రేట్లు ఎందుకు పెంచుతున్నరు



- 'రాజాసాబ్' టిక్కెట్ ధరల పెంపు.. తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం
- టిక్కెట్ ధరలు పెంచుకోవడానికి అవకాశం కల్పించడాన్ని తప్పుబట్టిన హైకోర్టు
- తెలివిగా మెమోలు ఎందుకు ఇస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు
- మంత్రి స్వయంగా టిక్కెట్ ధరలను పెంచబోమని ప్రకటించారని గుర్తు చేసిన హైకోర్టు

హైదరాబాద్ పెన్ పవర్:సినిమా టిక్కెట్ ధరల పెంపుపై తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభాస్ నటించిన 'ది రాజాసాబ్' సినిమా టిక్కెట్ ధరలను పెంచుకునేందుకు అధికారులు అనుమ

వివరాలు 2లో..

## ఉక్రెయిన్ పై అత్యాధునిక క్షిపణి ప్రయోగించిన రష్యా...

### పుతిన్ నివాసంపై దాడికి ప్రతీకారం



- ఉక్రెయిన్ పై మిసైళ్లు, డ్రోన్లతో విరుచుకుపడ్డ రష్యా
- ధ్వని వేగం కంటే 10 రెట్లు వేగంగా ప్రయాణించే క్షిపణిని ప్రయోగించిన రష్యా
- దీన్ని అడ్డుకునే ఆయుధాలు లేవని ప్రకటించిన రష్యా

హైదరాబాద్ పెన్ పవర్:రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మరింత ఉద్రిక్త స్థాయికి చేరుకుంది. గత రాత్రి పశ్చిమ లివివ్ పై రష్యా భారీ దాడులు చేసింది. ఇందులో అత్యాధునిక ఒరెష్నిక్ బాలిస్టిక్

వివరాలు 2లో..

# వివాదాలొద్దు నీళ్లే కావాలి

## ఉమ్మడి రాష్ట్రంలో అనుమతులు వచ్చిన ప్రాజెక్టులపై అడ్డంకులు సృష్టించొద్దు

- చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నా: వివాదాలపై రేవంత్ రెడ్డి కీలక సూచన
- అబ్జక్షన్ల వల్లే కేంద్రం నుంచి నిధులొస్తలేవ్
- కూర్చోని మాట్లాడుకుంటేనే సమస్యలకు పరిష్కారం
- పోర్టు కనెక్టివిటీ కోసం పొరుగు రాష్ట్రాల సపోర్ట్ మస్ట్ ఏపీ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రతోనూ వివాదాలు కోరుకుంటలేం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ పెన్ పవర్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సూచన చేశారు. జల వివాదాలను పరస్పరం కూర్చుని మాట్లాడుకోవడం ద్వారా పరిష్కరించుకుందామని అన్నారు. రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో సుజెన్ మెడికేర్ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ, రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉండకూడదనే కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా నీటి సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.కోర్టుల ద్వారా కాకుండా మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు. జల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు. పంచాయితీ కావాలా, నీళ్లు కావాలా అని నన్ను అడిగితే తెలంగాణకు నీళ్లు కావాలని చెబుతానని, అదే సమయంలో వివాదాలు కావాలా, పరిష్కారం కావాలా అని అడిగితే పరిష్కారం కావాలని స్పష్టంగా చెబుతానని ఆయన అన్నారు.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ వేదిక ద్వారా విజ్ఞప్తి చేస్తున్నానని, కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు సృష్టించవద్దని కోరారు. అలా అడ్డంకులు కలిగిస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రావడం లేదని, దీనివల్ల రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాము వివాదాలు కోరుకోవడం లేదని, పరిష్కారం మాత్రమే కోరుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. తమకు కావలసింది రాజకీయ ప్రయోజనాలు కాదని, ప్రజల ప్రయోజనాలని అన్నారు.తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ ఉండాలంటే పక్క రాష్ట్రం సహకారం ఉండాల్సిందే అన్నారు.

రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని వ్యాఖ్యానించారు. జల వివాదాల విషయంలో ఆంధ్రప్రదేశ్ ఒక్క అడుగు ముందుకు వేస్తే తాము 10 అడుగులు ముందుకు వేస్తామని ఆయన అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, పెట్టుబడులకు తెలంగాణ అనుకూలమైన రాష్ట్రమని అన్నారు. పెద్ద పెద్ద కంపెనీలకు మన దేశానికి చెందిన వారే సీఈవోలుగా ఉన్నారని ఆయన తెలిపారు.

## డీజీపీకి ఊరట.. మధ్యంతర ఉత్తర్వులకు హైకోర్టు నో

- యూపీఎస్సీ ప్రాసెస్ 4 వారాల్లో పూర్తిచేయాలని ఆదేశం
- ఆ తర్వాతే కౌంటర్ దాఖలు చేయాలని సూచన
- కేసు తదుపరి విచారణ ఫిబ్రవరి 5కు వాయిదా



హైదరాబాద్ పెన్ పవర్: హైకోర్టులో డీజీపీ శివధర్ రెడ్డికి ఊరట లభించింది. ఆయన నియామక ఉత్తర్వు లను సస్పెండ్ చేసేందుకు హైకోర్టు నిరాకరించింది. రెగ్యులర్ ప్రాసెస్ ను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని ఆదేశించింది. యూపీఎస్సీ ప్రక్రియను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని ఆదేశిస్తూ ఆ తర్వాతే కౌంటర్ వేయాలని ప్రభుత్వానికి తెలిపింది. డీజీపీ నియామక ఆర్డర్ ను సస్పెండ్ చేయాలన్న ఇంటర్ లాక్యుటరీ అప్లికేషన్ ను కొట్టేసింది. తదుపరి విచారణను వచ్చే నెల ఫిబ్రవరి 5కి వాయిదా వేసింది. డీజీపీగా బి.శివధర్? రెడ్డి నియామకాన్ని సవాల్ చేస్తూ, హైదరాబాద్ కు చెందిన సామాజిక కార్యకర్త టీ ధన్ గోపాల్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 2025 సెప్టెంబర్ లో సర్కార్ జారీ చేసిన ఉత్తర్వులు...
2018 నాటి సుప్రీంకోర్టు

వివరాలు 2లో..

## గుజరాత్‌లో వరుస భూప్రకంపనలు..

### గంటల వ్యవధిలో 12కు పైగా ప్రకంపనలు



- గురువారం రాత్రి నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు ప్రకంపనలు
- రిక్టర్ స్కేలుపై తీవ్రత 2.6 నుంచి 3.8 మధ్య నమోదు
- భూమి కంపించడంతో ఇళ్లలో నుంచి బయటకు పరుగు తీసిన ప్రజలు

వివరాలు 2లో..

## రికార్డు స్థాయిలో వేడెక్కిన సముద్రాలు.. చరిత్రలో ఎన్నడూ లేనంతగా పెరిగిన ఉష్ణం

- 2025లో రికార్డు స్థాయిలో వేడెక్కిన ప్రపంచ మహాసముద్రాలు
- ఆధునిక రికార్డుల ప్రారంభం తర్వాత ఇదే అత్యధిక ఉష్ణమని వెల్లడి
- పెరిగిన వేడి కారణంగా తీవ్రమవుతున్న వరదలు, కరవులు
- భూతాపం పెరిగేకొద్దీ ఈ రికార్డులు కొనసాగుతాయని శాస్త్రవేత్తల హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్:వాతావరణ మార్పుల తీవ్రతకు అద్దం పడుతూ ప్రపంచ మహాసముద్రాలు 2025లో రికార్డు స్థాయిలో వేడిని గ్రహించాయి. ఆధునిక పద్ధతుల్లో రికార్డులను నమోదు చేయడం ప్రారంభించినప్పటి నుంచి ఇదే అత్యధికమని శుక్రవారం విడుదలైన ఒక అంతర్జాతీయ అధ్యయనం వెల్లడించింది. 'అడ్వాన్సెస్ ఇన్ అట్మాస్ఫియరిక్ సైన్సెస్' అనే జర్నల్‌లో ప్రచురితమైన ఈ నివేదిక, సముద్ర గర్భంలో పెరిగిన ఉష్ణం పెను ప్రమాదాలకు సంకేతమని హెచ్చరించింది.ప్రపంచవ్యాప్తంగా 31 పరిశోధనా

వివరాలు 2లో..

## నిరుద్యోగులెవరూ ఆందోళన చెందొద్దు..

# త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం



హైదరాబాద్ పెన్ పవర్: జాబ్ క్యాలెండర్‌పై మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. నిరుద్యోగులెవరూ ఆందోళన చెందొద్దని.. త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని తెలిపారు. శుక్రవారం (జనవరి 9) ఐటీ హైదరాబాదులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీధర్ బాబు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. జాబ్ క్యాలెండర్‌పై బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టుందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ తొమ్మిది ఏళ్లలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు.

వివరాలు 2లో..

# మౌలానా వర్సిటీ భూ వివాదం...

## తెలంగాణ ప్రభుత్వానికి విద్యార్థుల హెచ్చరిక

- మౌలానా వర్సిటీకి చెందిన 50 ఎకరాల భూమిని వెనక్కి తీసుకునే యత్నం
- ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరిక
- బీఆర్ఎస్ నేత కేటీఆర్‌ను కలిసి మద్దతు కోరిన విద్యార్థులు
- కాంగ్రెస్ ప్రభుత్వం 'సీరియల్ ల్యాండ్ గ్రాబర్' అంటూ కేటీఆర్ తీవ్ర విమర్శ
- మైనారిటీ వర్సిటీ భూమిని కబ్జా చేస్తుంటే రాహుల్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్న

వివరాలు 2లో..



## గాజాలో పాక్ సైన్యం వద్దు...

### నమ్మకం లేని దేశాలతో పనిచేయలేం

- గాజాలో శాంతి పరిరక్షణ దళంలో పాకిస్థాన్ పాత్రను తిరస్కరించిన ఇజ్రాయెల్
- నమ్మకం, దౌత్య సంబంధాలు లేని దేశాలతో కలిసి పనిచేయలేమని స్పష్టీకరణ
- హమాస్‌కు పాక్ ఉగ్రసంస్థలతో సంబంధాలున్నాయని ఇజ్రాయెల్ ఆరోపణ
- ముందు హమాస్‌ను పూర్తిగా నిర్మూలించాకే పునర్నిర్మాణం అంటున్న ఇజ్రాయెల్



పెన్ పవర్ డెస్క్:గాజాలో శాంతిని పర్యవేక్షించేందుకు ఉద్దేశించిన అంతర్జాతీయ బలగాల్లో పాకిస్థాన్ సైన్యాన్ని కూడా చేర్చాలన్న ప్రతిపాదనను ఇజ్రాయెల్ తీవ్రంగా వ్యతిరేకించింది. తాము విశ్వసించని, సరైన దౌత్య సంబంధాలు లేని దేశాలతో కలిసి పనిచేయలేమని స్పష్టం చేసింది. అమెరికా ప్రతిపాదించిన ఇంటర్నేషనల్ స్టెబిలైజేషన్ ఫోర్స్ లో

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ప్రభుత్వ విద్యా వ్యవస్థ వెలుగు తగ్గుతున్న అక్షర దీపం

అక్కడ భవనాలున్నాయి. తరగతి గదులు ఉన్నాయి. వసతులూ ఉన్నాయి. బోధించడానికి ఉపాధ్యాయులు కూడా ఉన్నారు. లేనిదల్లా ఒక్క విద్యార్థులు మాత్రమే. అవి ప్రభుత్వ పాఠశాలలు. అలాంటివి ఈ దేశంలో ఎనిమిది వేలకు పైగా ఉన్నట్లు స్వయంగా కేంద్ర మానవ వనరుల శాఖ ప్రకటించింది. ఒకనాడు చదువంటే ప్రభుత్వ విద్య. పాఠశాల అంటే సర్కారు బడి. అతికొద్ది మిషనరీ స్కూళ్లు మాత్రమే సేవా భావంతో పేద ప్రజలకు విద్యను అందించేవి. నాడు చదువుకునే వారికి ప్రభుత్వ బడులు మాత్రమే తెలుసు. మరి, నేడు ఎందుకు ఈ దుస్థితి దాపురించింది? దేశంలో 10.13 లక్షల పాఠశాలలు ప్రభుత్వ రంగంలో నడుస్తున్నాయి. గతంలో అవి ఇంకా ఎక్కువగా ఉండేవి. ఇప్పుడవి క్రమంగా తగ్గుతూ నేడు ఈ సంఖ్యకు, ఈ స్థితికి చేరుకున్నాయి. దేశంలో కోటి మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. కానీ, విద్యా ప్రమాణాల గురించి ఎంత తక్కువ మాట్లాడు కుంటే అంత మంచిది. దేశవ్యాప్తంగా నేడు ఎనిమిది వేల బడుల్లో ఒక్క విద్యార్థి కూడా విద్యను అభ్యసించడం లేదు. అంటే జీరో ఎన్రోల్మెంట్. కానీ ఇలాంటి బడులలో 20187 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నట్లు యుడైస్ నివేదిక స్పష్టం చేస్తున్నది.ఇది ఎలా సాధ్యం? టీచర్లు లేని బడులు ఊహించుకోగలం. కానీ, విద్యార్థులు లేని పాఠశాలలు, వాటిలో ఇన్ని వేల మంది ఉపాధ్యాయులు పనిచేయడం అంతు పట్టని విషయం. ఒకప్పుడు బడులు నెలకొల్పినా వాటిలో టీచర్లు ఉండేవారు కాదు. కానీ నేడు టీచర్లు ఉన్నారు. చదువుకునే విద్యార్థులే కరువయ్యారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో 3812 ప్రభుత్వ బడుల్లో జీరో ఎన్రోల్మెంట్ నమోదు కాగా వాటిలో 17965 మంది ఉపాధ్యాయులు పనిచేయడం హాస్యాస్పదం. దురదృష్టవశాత్తు తెలంగాణ రాష్ట్రం రెండవ స్థానాన్ని ఆక్రమించింది. ముఖ్యంగా నల్లగొండ జిల్లాలో 315 ప్రభుత్వ పాఠశాలలో ఒక్క విద్యార్థి కూడా చేరకపోవడం దేన్ని సూచిస్తుంది? అధికారుల అలసత్వమా, ఉపాధ్యాయుల అనాసక్తతా, తల్లిదండ్రుల ఆలోచనలో మార్పా అనేది వెంటనే విద్యాశాఖ సమీక్షించాల్సిన విషయమిది. ప్రభుత్వ బడుల సంఖ్య క్రమంగా తగ్గుతుండగా ప్రయివేటు పాఠశాలల సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తున్నది. ప్రభుత్వ విద్య ప్రమాదంలో పడిందనేది నిర్వివాదాంశం.దేశంలో 25 కోట్ల మంది విద్యార్థులు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో చదువుకుంటున్నారు. డ్రాపౌట్ల సంఖ్య అత్యధికంగా మణిపూర్ రాష్ట్రంలో ఉండగా, కేరళలో అత్యల్పంగా ఉండడం గమనార్హం. లక్ష ఏకోపాధ్యాయపాఠశాలలు నడుస్తుండగా వాటిలో 33 లక్షల మంది పిల్లలు విద్యాభ్యాసం చేస్తున్నారు. రానురానూ నమోదు తక్కువ కావడం బాధాకరం. డ్రాపౌట్ల సంఖ్య క్రమంగా పెరుగుతున్నది. కోటి మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నా ప్రమాణాలు మాత్రం పెరగకపోవడం శోచనీయం. బడ్జెట్ కేటాయింపులలోనూ ప్రభుత్వాలు పిసినారితనమే ప్రదర్శిస్తున్నాయి. జీడీపీలో కనీసం మూడు శాతం నిధులు కూడా కేటాయించలేకపోతున్నాయి. ఫలితంగా పథకాలు, 'ప్రాధమ్యాలు' కాగితంపై ఘనంగా కనబడుతున్నా చివరికి చేరుకుంటున్న లక్ష్యలు అట్టడుగున దర్శనమిస్తున్నాయి. ఆలోచనలకు, అమలుకు, ఆకాశానికి అధ: పాతాళానికి ఉన్న తేడా కనిపిస్తోంది. అంటే కేవలం చిత్తశుద్ధి లేకపోవడం అనేది సుస్పష్టం.ఒకపక్క కేంద్ర ప్రభుత్వం వికసిత భారత్ శిక్ష అధిష్టాన్ పేరుతో కొత్త చట్టాన్ని తీసుకురాబోతున్నది. దాని పర్యవసానంగా దేశంలోని వైద్య న్యాయ విద్య మినహా మిగిలిన ఉన్నత విద్యా సంస్థలన్నీ ఆ చట్టం పరిధిలో పనిచేస్తాయి. ఇప్పటికే చరిత్రను వక్రీకరిస్తూ రకరకాల చారిత్రక అంశాలను మార్చుతూ విద్యను కాషాయీకరించే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నది కేంద్రం. దీంతో దశాబ్దాల క్రితం ఏర్పడిన రాజ్యాంగ సంస్థలు యూజీసీ, ఏఐసిటిఈ, ఎన్సీటిఈ లాంటి సంస్థలు రద్దవుతాయి. విద్య ప్రయివేటీకరణకు మార్గం సుగమమవుతుంది. విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తికి ఈ బిల్లు అడ్డుపడుతుంది. ఇదంతా చూస్తే విద్యపై ఒక పథకం ప్రకారం జరుగుతున్న కుట్రగా కనిపిస్తున్నది! ఇక తెలంగాణ రాష్ట్రంలోనూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు నానాటికి తీసికట్టుగా సాగుతున్నది 2024- 25 సంవత్సరంలో 2245 బడులలో ఒక్క విద్యార్థి కూడా చేరలేదు విద్యాశాఖ వారు చెప్పే కుంటిసాకులు ఆశ్చర్యం కలిగిస్తాయి విద్యార్థులు క్రమంగా గురుకులాల్లోనూ ప్రయివేటు పాఠశాలలకు ఆకర్షితులవుతున్నారనేది వారి వాదన. ప్రయివేటు రంగంలోని పాఠశాలల్లో ప్రతి సంవత్సరము విద్యార్థుల నమోదు పెరుగుతూ ఉన్నది. నిజమే గురుకులాల్లో గత రెండేళ్లుగా అడ్మిషన్లు తగ్గుముఖం పట్టాయి.ఒక దశాబ్ద కాలం వైభవంగా నడిచిన గురుకులాలు నేడు కునారిల్లుతున్నాయి. ఆరువందల గురుకులాలకు సొంతభవనాలు లేవు అద్దె భవనాలకు చెల్లించవలసిన బకాయిలు పేరుకుపోయి యజమానులు వాటికి తాళాలు వేసుకుంటున్న పరిస్థితినెలకొంది. రకరకాల కారణాలతో వందకు పైగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. కలుషిత ఆహారం, పాముకాట్లు, ఎలుకల కాట్లు ఇవన్నీ గురుకుల వ్యవస్థను అప్రతిష్టపాలు చేశాయి. ఇది కూడా కావాలనే జరుగుతున్న పరిణామాలుగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే ప్రస్తుత ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ గురుకులాలను నిర్మిస్తున్నది. ఒక్కొక్క క్యాంపస్ నందు నాలుగు లేదా ఐదు గురుకులాలు వివిధ యాజమాన్యాల కింద నడుస్తాయి. ఒక్కొక్క కాంప్లెక్స్‌లో 2500 మంది విద్యార్థులు చదువు నేర్చుకుంటారు. ప్రతి క్యాంపస్ కొరకు రూ.200 కోట్లతో భవనాలు నిర్మిస్తున్నారు. ఈ విధంగా ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ గురుకుల కాంప్లెక్స్ నిర్మిస్తారు. అంటే 117 నియోజకవర్గాలకు రూ.200 కోట్ల చొప్పున బడ్జెట్ కేటాయిస్తారు.ఇంత కాలంగా సొంత భవనాల్లో నడుస్తున్న 400 పైగా గురుకుల భవనాలు క్వార్టర్స్ ఏమవుతాయి? ఆరువందల గురుకులాలకు సొంత భవనాలు సమకూర్చితే సరిపోయేదానికి వేల కోట్ల రూపాయల ఖర్చు సబబేనా? దిగజారుతున్న ఆర్థిక స్థితిలో ఇది సాధ్యమేనా అన్నది విద్యాభిమానుల ప్రశ్న. ఈ బడ్జెట్లో పదోవంతు ప్రభుత్వ పాఠశాలలకు కేటాయించినా వాటికి పునరుజ్జీవం కలిగించ వచ్చు. మరోపక్క దేశంలోనే మూతబడుతున్న పాఠశాలల సంఖ్యలో తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉంది. విద్యార్థులు టీచర్లు లేని పాఠశాలలు 1441 ఉన్నాయి. 2024-25 విద్యా సంవత్సరంలో 2245 జీరో ఎన్రోల్మెంట్ బడులు ఉన్నాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే ఆరువందల బడులల్లో టీచర్ల పోస్టులు ఉన్నాయి, పిల్లలే లేరు. మూడు వేలకు పైగా ప్రాథమికోన్నత పాఠశాలలు కూడా మూత పడడానికి సిద్ధంగాఉన్నాయి. మొత్తంగా ఐదు వేల పాఠశాలలు కనుమరుగు కాబోతున్నాయి. ప్రతియేటా లక్షకు పైగా విద్యార్థుల సంఖ్య ప్రభుత్వ పాఠశాలలో తగ్గిపోతుండడం గమనార్హం. అన్ని రకాల శిక్షణ, విద్యార్హతలు ఉన్న ఉపాధ్యాయులు పనిచేసే ప్రభుత్వ బడులు క్రమంగా నిర్వీర్యమై విద్యార్థులకు దూరమవుతున్నాయి.విద్యాహక్కు చట్టం నిస్సహాయం కాబోతున్నది. 6 నుంచి 14 సంవత్సరాల మధ్య పిల్లలకు నిర్బంధంగా అందించాల్సిన ఉచిత విద్య ఇక కాగితాలకే పరిమితం కాబోతున్నది. ఏనాడైనా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలే వరంగా నడుస్తూ వచ్చాయి. కానీ అవే నేడు వారికి దూరం అవుతున్న నేపథ్యంలో వారికి ప్రయివేటు బడులే తప్ప గత్యంతరం లేదు. ప్రభుత్వ రంగంలోని బడులలో నాణ్యత, మౌలిక వసతులు, భవనాలు, టాయిలెట్స్, మంచినీటి సౌకర్యం, నేటి తరానికి అవసరమైన కంప్యూటర్ సౌకర్యాలు లోపించడంతో తల్లిదండ్రులు, వారి పిల్లలు ప్రయివేటుకే మొగ్గు చూపుతున్నారు. ఇంకా 20 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పర్యవేక్షణ అధికారులు లేరు. పదోన్నతులు లేక అనేక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎంతసేపు 'పెద్దపెద్ద కంపెనీలతో ఎంవోయూలు కుదుర్చుకున్నాం, ఇక అద్భుతాలే' అన్న ప్రకటనలే కానీ క్షేత్రస్థాయిలో అంతా శూన్యం.పాఠాలు చెప్పవలసిన ఉపాధ్యాయులు ఫారాలు నింపడానికి, శిక్షణకు తమ శక్తులు ధారపోస్తున్నారు. ఇవి చాలనట్లు వేలాదిమందిని ఇతర పాఠశాలల్లో బోధన పరీక్షించి పరిశీలించి సలహాలకు సూచనలకు వినియోగించుకుంటున్నారు. అయినా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యత పెరగాలని అడ్మిషన్లు పెరగాలని కోరుకోవడం అత్యాశ కాదా? ఐదవ తరగతి విద్యార్థి రెండో తరగతి స్థాయిలో నైపుణ్యాలు సంపాదించడం బాధాకరం. ప్రభుత్వ విద్య నిర్వీర్యమవుతున్నది. ప్రభుత్వమే పరోక్షంగా ప్రయివేటు విద్యకు పట్టం కడుతున్నది. ప్రోత్సహిస్తున్నది ధనవంతులు. వారి విద్యార్థుల సంగతి ఎలాగున్నా సబ్బండ వర్గాలకు ప్రభుత్వ విద్య మరింత దూరమవుతున్నది. కొంత కాలానికి ప్రభుత్వ విద్య మాయమవుతుందన్న ఆందోళన విద్యాభిమానుల్లో ఉంది. ప్రయివేటు విద్యాలయాలను నియంత్రించగల శక్తి సామర్థ్యాలు సదుద్దేశాలు ప్రభుత్వాలకు లేవని ఈ ఐదారు దశాబ్దాలలో నిరూపణ అయింది. కనీసం ప్రభుత్వ పాఠశాలలక???నా కొంతమేరకు ప్రాణప్రతిష్ట చేస్తే ప్రజల్లో వాటిపైన విశ్వాసం కలిగి మళ్లీ పుంజుకునే అవకాశం ఉంది.

# ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోరా?

- మొదటి పేజి తరువాయి

తించడాన్ని హైకోర్టు తప్పుబట్టింది.ధరల పెంపునకు అవకాశం కల్పిస్తూ తెలివిగా మెమోలు ఎందుకు ఇస్తున్నారని ప్రభుత్వం తరఫు న్యాయవాదిని హైకోర్టు ప్రశ్నించింది. సినిమా టిక్కెట్ ధరలను పెంచబోమని సినిమాటోగ్రఫీ మంత్రి స్వయంగా ప్రకటన చేశారని గుర్తు చేసింది. అయినప్పటికీ ధరలు పెంచుకోవచ్చని మెమోలు ఎందుకు ఇస్తున్నారని అసహనం వ్యక్తం చేసింది. ఎన్నిసార్లు చెప్పినా మీ ఆలోచన ఎందుకు మారడం లేదని హైకోర్టు నిలదీసింది. మెమో ఇచ్చే అధికారికి నిబంధనలు తెలియవా అని వ్యాఖ్యానించింది.'ది రాజాసాబ్' సినిమా టిక్కెట్ ధరలు పెంచుకునేందుకు అధికారులు గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం నుంచి ఈ నెల 11 వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.105, మల్టీప్లెక్స్‌లలో రూ.132 పెంపునకు అనుమతి ఇచ్చింది. 12 నుంచి 18వ తేదీ వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.62, మల్టీప్లెక్స్‌లలో రూ.89 పెంపునకు అనుమతి ఇచ్చింది. టిక్కెట్ ద్వారా వచ్చే లాభాల్లో 20 శాతం ఫిలిం ఫెడరేషన్‌కు ఇవ్వాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.'రాజాసాబ్' టిక్కెట్ ధరల పెంపును సవాల్ చేస్తూ హైకోర్టులో విజయ్ గోపాల్ అనే న్యాయవాది పిటిషన్ దాఖలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా టిక్కెట్ల ధరల పెంపునకు అనుమతిస్తున్నారని న్యాయవాది విజయ్ గోపాల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. హోంశాఖ కార్యదర్శికి మెమో జారీ చేసే అధికారం లేదని ఆయన కోర్టుకు తెలిపారు. జిల్లాస్థాయి కలెక్టర్లు, హైదరాబాద్‌లో సీపీ మాత్రమే టిక్కెట్ల ధరల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వాల్సి ఉంటుందని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.

# గుజరాత్‌లో వరుస భూప్రకంపనలు.. గంటల వ్యవధిలో 12కు పైగా ప్రకంపనలు

గుజరాత్‌లోని సౌరాష్ట్ర ప్రాంతంలో గురువారం రాత్రి నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు 12 సార్లకు పైగా భూప్రకంపనలు సంభవించడంతో రాజ్‌కోట్ జిల్లాలో భయాందోళనలు నెలకొన్నాయి. చాలామంది ఇళ్ల నుంచి బయటకు వచ్చి బహిరంగ ప్రదేశాల్లోనే ఉండిపోయారు. అయితే ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ఈ ప్రకంపనల తీవ్రత రిక్టర్ స్కేలుపై 2.6 నుంచి 3.8 మధ్య నమోదయింది. పాత భవనాల్లోని కొన్ని పాఠశాలలకు అధికారులు సెలవులు ప్రకటించారు. శిథిలావస్థలో ఉన్న నిర్మాణాల నుంచి ప్రజలు బయటకు రావాలని అధికారులు సూచించారు. గంటల వ్యవధిలోనే పలుమార్లు భూమి కంపించడంతో ప్రజలు భయపడి ఇళ్లలో నుంచి బయటకు పరుగు తీశారు. ఉప్లేటా, ధోరాజీ, జెత్‌పూం

తాలుకాల్లో ఈ ప్రకంపనలు సంభవించాయి.

గురువారం రాత్రి 8.42 గంటల ప్రాంతంలో తొలిసారి భూమి కంపించిందని రాజ్‌కోట్ జిల్లా కలెక్టర్ తెలిపారు. భూకంప కేంద్రం ఉప్లేటా పట్టణంలో ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు. భూమి పొరల్లో అప్పటికే ఉన్న చీలికల మధ్యకు నీరు చేరి ఒత్తిడి తీవ్రమైనప్పుడు ఇలా భూమి పలుమార్లు కంపిస్తుందని ఆయన వివరించారు.

# గాజాలో పాక్ సైన్యం వద్దు... నమ్మకం లేని దేశాలతో పనిచేయలేం

- మొదటి పేజి తరువాయి

పాకిస్థాన్ సైన్యాన్ని కూడా భాగం చేయాలని వాషింగ్టన్ భావిస్తున్న నేపథ్యంలో ఇజ్రాయెల్ ఈ మేరకు తన అధికారిక వైఖరిని వెల్లడించింది.భారత్‌లో ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ ఎన్డీటీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాలను వెల్లడించారు. "మేము నమ్మకంగల దేశాలతోనే కలిసి పనిచేయగలం. పాకిస్థాన్‌తో మాకు అలాంటి సంబంధాలు లేవు" అని ఆయన తేల్చిచెప్పారు. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే లష్కర్-ఏ-తోయిబా, జైష్-ఏ-మహమ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలతో హమాస్‌కు సంబంధాలు బలపడుతున్నాయని ఇజ్రాయెల్ ఆందోళన వ్యక్తం చేసింది. గత మూడేళ్లుగా హమాస్ సీనియర్ కమాండర్ నజీ జహీర్ తరచూ పాకిస్థాన్‌లో పర్యటించి ఆయా సంస్థల ప్రతినిధులతో సమావేశమవుతున్నట్లు తమ వద్ద ఇంటెలిజెన్స్ సమాచారం ఉందని అజార్ పేర్కొన్నారు.

గాజాలో ఎలాంటి రాజకీయ పరిష్కారం లేదా పునర్నిర్మాణం చేపట్టాలన్నా

ముందుగా హమాస్‌ను పూర్తిగా నిర్మూలించడం తప్పనిసరి అని ఇజ్రాయెల్ గట్టిగా చెబుతోంది. హమాస్ ఉనికిలో ఉండగా శాంతి పరిరక్షణ దళాలను పంపడంలో అర్థం లేదని, హమాస్‌తో పోరాడటానికి చాలా దేశాలు సిద్ధంగా లేవని ఆయన గుర్తుచేశారు. ఈ అంశంపై ఇజ్రాయెల్ ఇంత బహిరంగంగా, అధికారికంగా స్పందించడం ఇదే మొదటిసారి.

# మౌలానా వర్సిటీ భూ వివాదం... తెలంగాణ ప్రభుత్వానికి విద్యార్థుల హెచ్చరిక

హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీకి కేటాయించిన 50 ఎకరాల భూమిని వెనక్కి తీసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై వివాదం ముదురుతోంది. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోకపోతే, తమ ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని విద్యార్థులు హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం కొందరు విద్యార్థులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసి తమ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.గండిపేట మండలం, మణికొండలోని వర్సిటీ క్యాంపస్‌లో ఉన్న భూమిని కేటాయించిన ప్రయోజనాలకు వినియోగించడం లేదని, కాబట్టి దానిని ఎందుకు వెనక్కి తీసుకోకూడదో వివరణ ఇవ్వాలంటూ రెవెన్యూ అధికారులు ఇటీవల హెచ్‌చీఖఖ రిజిస్ట్రార్ ఇష్తియాక్ అహ్మద్‌కు షోకాజ్ నోటీసు జారీ చేశారు. ప్రభుత్వ చర్య వర్సిటీ భవిష్యత్తుకు ముప్పు కలిగిస్తుందని విద్యార్థులు కేటీఆర్ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. నిరసన ప్రకటన తర్వాత తనకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయని ఓ విద్యార్థి నాయకుడు ఆరోపించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ సర్కారు 'సీరియల్ కిల్లర్' లాగా 'సీరియల్ ల్యాండ్ గ్రాబర్'గా మారిందని ఆరోపించారు. రియల్ ఎస్టేట్

వ్యాపారం కోసమే వర్సిటీ భూమిని అక్రమంగా చేజిక్కించుకోవాలని చూస్తోందని విమర్శించారు. తొలుత అగ్రికల్చర్ వర్సిటీ,

ఆ తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను లాక్కోవాలని చూసిందని గుర్తుచేశారు.

దేశంలో మైనారిటీల రక్షకుడినని చెప్పుకునే రాహుల్ గాంధీ.. తెలంగాణలో మైనారిటీ వర్సిటీ భూమిని కబ్జా చేస్తుంటే ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. "ఇదేనా మీ 'మొహబ్బత్ కీ దుకాణ్'?" అని నిలదీశారు. హెచ్‌చీఖఖ విద్యార్థులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, తాము తిరిగి అధికారంలోకి వచ్చాక వర్సిటీ విస్తరణకు అవసరమైన నిధులు కేటాయిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు.

# డీజీపీకి ఊరట.. మధ్యంతర ఉత్తర్వులకు హైకోర్టు నో

- మొదటి పేజి తరువాయి

అదేశాలను ఉల్లంఘించడమేనని పిటిషన్ లో పేర్కొ న్నారు. ఈ పిటిషన్? పై జస్టిస్ పుల్ల కార్తీక్ నిన్న విచారణ చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, కేంద్రం తరపున అదనపు సొలిసిటర్ జనరల్ నరసింహ శర్మ, యూపీఎస్సీ కౌన్సెల్ అజయ్? కుమార్ కులకర్ణి వాదనలు వినిపించారు.

కోర్టు ఆదేశాల మేరకు తాము యూపీఎస్సీకి జాబితాను పంపామని, కమిషన్ దాన్ని తిప్పి పంపిందని ఏజీ అన్నారు. కోర్టు ఉత్తర్వులు యూపీఎస్సీకి కూడా వర్తిస్తాయని, రాష్ట్ర జాబితాను తిరిగి పంపకూడదన్నారు. రాష్ట్ర సిఫార్సులను పునః పరిశీలించేలా యూపీఎస్సీని ఆదేశించాలని కోరారు. ఈ విషయంలో కేంద్ర హోం శాఖకు ఎలాంటి పాత్ర లేదని ఏఎస్ జీ న్యాయస్థానానికి తెలిపారు. ఇది రాష్ట్రానికి, యూపీఎస్సీకి మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల అంశమన్నారు. రాష్ట్రం వైపు నుంచి జరిగిన జాప్యం, డీజీపీల నియామకానికి సంబంధించి సుప్రీం ఆదేశాల దృష్ట్యా అటార్నీ జనరల్? ను న్యాయ సలహా కోరామన్నారు. వాదనలు నమోదు చేసుకున్న హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులిచ్చేందుకు నిరా కరించింది.

## హిమాచల్ ప్రదేశ్ లో ఘోర బస్సు ప్రమాదం...

# 12 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

సమీపంలో మధ్యాహ్నం 3:30 గంటల ప్రాంతంలో బస్సు ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. దట్టమైన పొగమంచు కారణంగా బస్సు రోడ్డుపై నుంచి జారిపోయి ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాద తీవ్రతకు బస్సు నుజ్జునుజ్జయింది.ప్రమాద సమాచారం అందిన వెంటనే స్థానికులు, పోలీసులు, ఆరోగ్య సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని నాహన్, రాజ్‌గఢ్ ఆసుపత్రులకు తరలించారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని మెరుగైన చికిత్స కోసం సిమ్లాలోని ఐజీఎంసీ ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు.ఈ ఘటనపై హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా నిలవాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ప్రమాదంపై మెజిస్టీరియల్ విచారణకు కూడా ప్రభుత్వం ఆదేశించింది.

## ఉక్రెయిన్ పై అత్యాధునిక క్షిపణి ప్రయోగించిన రష్యా...

- మొదటి పేజి తరువాయి

క్షిపణిని ప్రయోగించింది. దీన్ని ఈ యుద్ధంలో ప్రయోగించడం రెండోసారి అని తెలుస్తోంది. రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకారం, ఇది పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్ దాడి ప్రయత్నానికి ప్రతీకారంగా చేసింది. ఒరెష్నిక్ క్షిపణి ధ్వని వేగం కంటే 10 రెట్లు (గంటకు సుమారు 13,000 కి.మీ.) వేగంగా ప్రయాణిస్తుంది. ఇది ఇంటర్మీడియట్-రేంజ్ బాలిస్టిక్ మిసైల్. అణు లేదా సాధారణ వార్‌హెడ్‌లు మోసుకెళ్లగలదు. యూరప్ మొత్తం దీని పరిధిలోకి వస్తుందని, ఇప్పటి వరకు దీన్ని అడ్డుకునే ఆయుధాలు లేవని రష్యా ప్రకటించింది. మొత్తం దాడిలో రష్యా 36 క్షిపణులు (ఇందులో ఒరెష్నిక్ ఒకటి), 242 డ్రోన్లు ప్రయోగించింది. ఉక్రెయిన్ ఎయిర్ ఫోర్స్ చాలా డ్రోన్లు, కొన్ని క్షిపణులను అడ్డుకుంది. ఈ దాడుల్లో నలుగురు మరణించారు, 22 మంది గాయపడ్డారు (ఇందులో ఒక పారామెడిక్, రెస్క్యూ వర్కర్లు కూడా). రెసిడెన్షియల్ భవనాలు, ఎనర్జీ సదుపాయాలు దెబ్బతిన్నాయి. నాటో సరిహద్దుకు సమీపంలో ఒరెష్నిక్ పడిందని... ఇది ఐరోపా భద్రతకు పెను ముప్పని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి అన్నారు.

## రికార్డు స్థాయిలో వేడెక్కిన సముద్రాలు.. చరిత్రలో ఎన్నడూ లేనంతగా పెరిగిన ఉష్ణం

- మొదటి పేజి తరువాయి

సంస్థలకు చెందిన 50 మందికి పైగా శాస్త్రవేత్తలు ఈ అధ్యయనంలో పాల్గొన్నారు. వారి విశ్లేషణ ప్రకారం గతేడాది సముద్రాలు గ్రహించిన ఉష్ణం ఏకంగా 23 జెట్టా జౌల్స్‌గా నమోదైంది. 2023 వరకు 37 ఏళ్ల పాటు ప్రపంచం వినియోగించిన విద్యుచ్ఛక్తితో సమానం. సముద్ర ఉపరితలం నుంచి 2,000 మీటర్ల లోతు వరకు ఉష్ణోగ్రతలు చరిత్రలో ఎన్నడూ లేనంత గరిష్ఠ స్థాయికి చేరాయని పరిశోధకులు నిర్ధారించారు. ముఖ్యంగా అట్లాంటిక్, నార్త్ పసిఫిక్, దక్షిణ మహాసముద్ర ప్రాంతాల్లో ఈ వేడి అత్యంత వేగంగా పెరిగింది.సముద్ర ఉపరితల ఉష్ణోగ్రత 2025లో మూడో అత్యధికంగా నమోదైంది. ఈ అధిక ఉష్ణోగ్రతలు భూమిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. సముద్రపు నీరు ఎక్కువగా ఆవిరై, వాతావరణంలో తేమ పెరగడానికి ఇది కారణమవుతోంది. దీని ఫలితంగా ఆగ్నేయాసియా, మెక్సికోలలో భారీ వరదలు, మధ్యప్రాచ్యంలో తీవ్ర కరవు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయని శాస్త్రవేత్తలు తెలిపారు.సముద్రాలు ఇలా వేడెక్కడం వల్ల నీరు వ్యాకోచించి సముద్ర మట్టాలు పెరుగుతాయని, తుపానులు మరింత బలపడతాయని వారు హెచ్చరించారు. భూమిపై వేడి తగ్గేంత వరకు సముద్ర ఉష్ణోగ్రతలు ఇలాగే రికార్డులు సృష్టిస్తూనే ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశారు.

## నిరుద్యోగులెవరూ ఆందోళన చెందొద్దు.. త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం


- మొదటి పేజి తరువాయి


2 లక్షల ఉద్యోగాల భర్తీలో ప్రణాళిక బద్ధంగా మా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని స్పష్టం చేశారు. గ్రూప్ 1, 2, 3, 4 ద్వారా ఇప్పటి వరకు 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని ఆయన చెప్పారు.

# చైల్డ్ పోర్న్... 24 మందిని అరెస్టు చేసిన తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్

- చైల్డ్ పోర్న్ చూస్తూ, అప్‌లోడ్ చేస్తున్న వారిని అరెస్టు చేసిన సైబర్ సెక్యూరిటీ పోలీసులు
- అరెస్టైన వారిలో ఎక్కువ మంది 18 నుంచి 48 ఏళ్ల వయస్సువారు
- నిందితులకు దేశవ్యాప్తంగా 37 సైబర్ క్రైమ్ కేసులతో సంబంధం ఉన్నట్లు గుర్తింపు

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ సైబర్ సెక్యూరిటీ పోలీసులు చైల్డ్ పోర్న్ చూస్తూ, అప్‌లోడ్ చేస్తున్న 24 మందిని అరెస్టు చేశారు. చైల్డ్ పోర్న్‌పై సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు ఈరోజు భారీ ఆపరేషన్ చేపట్టారు. చైల్డ్ పోర్న్ నిందితుల్లో నీటి పారుదల శాఖ అధికారి కూడా ఉన్నట్లు సమాచారం.అరెస్టైన 24 మందిలో ఎక్కువ మంది 18 నుంచి 48 ఏళ్ల వయస్సు కలిగిన వారుగా గుర్తించారు. నిందితులకు దేశవ్యాప్తంగా 37 సైబర్ క్రైమ్ కేసులతో సంబంధం ఉన్నట్లు గుర్తించారు. నిందితుల్లో పది మందికి మ్యూల్ ఖాతాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.ఈ మ్యూల్ ఖాతాలా ద్వారా రూ.26 కోట్ల లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. నేరస్థులు అక్రమంగా సంపాదించిన తమ డబ్బును చట్టబద్ధమైన మార్గంలోకి మార్చడానికి ఉపయోగించే బ్యాంకు ఖాతాను మ్యూల్ ఖాతా అంటారు. కమిషన్ ఇస్తామని చెప్పి కొంతమంది ఖాతాలను నేరస్తులు ఉపయోగించుకుంటారు.





# ఐడీఓసీ షామీర్పేట్‌లో ముగ్గుల పోటీలు..

## ఉత్సాహంగా పాల్గొన్న ఉద్యోగులు.. విజేతలకు బహుమతుల ప్రదానం..





మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 9:మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా షామీర్పేట్‌లోని ఐడీఓసీ ప్రాంగణంలో శుక్రవారం ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టీజీవోస్ మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఉత్సాహంగా తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. రంగురంగుల ముగ్గులతో ఐడీఓసీ ప్రాంగణం కళకళలాడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీమతి డాక్టర్ సాయి రాధా మనోహర్ (జిల్లా కలెక్టర్ సతీమణి) పోటీలను ప్రారంభించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) హరిప్రియ, ఎస్సీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ జి. వినోద్ కుమార్, డీఈఓ విజయకుమారి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఝాన్సీ, లా ఆఫీసర్ చంద్రావతి, పాల్గొని పోటీలను ప్రారంభించి, బహుమతులు ప్రదానం చేశారు.. అలాగే డీఆర్‌డీఓ పీడీ సాంబశివరావు, విజేతలకు బహుమతులు అందజేశారు. టీజీవోస్ జిల్లా జనరల్ సెక్రటరీ కురుమూర్తి, జాయింట్ సెక్రటరీ ఆనంద్‌తో పాటు ఇతర సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని ముగ్గుల పోటీలను విజయవంతం చేశారు..



## కాంగ్రెస్ పార్టీ చేసిన పనులు చెప్పుకుంటూ పోతే ఇంకో పార్టీకి భవిష్యత్తు ఉండదు

- డిప్యూటీ సీఎం బట్టిమల్లు విక్రమార్క
- మధిర అభివృద్ధి చెందితేనే భవిష్యత్ తరాలకు మంచిది
- మధిర నగరం క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలి అనుకునే వారినే గెలిపించుకోవాలి
- మధిర మున్సిపల్ కీలక నాయకుల ప్రత్యేక సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

5లో...

# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్





- అశ్వారావుపేట నుంచి రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ యాంత్రీకరణ ..
- ప్రకృతి వ్యవసాయ పథకాలు ప్రారంభించిన మంత్రులు..
- వరి ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్.: నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్..

# రైతు అభ్యున్నతే... ప్రభుత్వ ప్రధాన లక్ష్యం..!

## మంత్రులు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు..



ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 9:రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం, ప్రకృతి వ్యవసాయ విధానాల అమలుకు అశ్వారావుపేటను కేంద్రంగా చేసుకొని శ్రీకారం చుట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయ, సహకార మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భారీ నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని పథకాలను ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు మేళా, టీజీ ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూసార పరీక్ష--ఆయిల్‌పామ్ పత్రాల సమగ్ర పరిశీలనా ప్రయోగశాల, నేషనల్ మిషన్ ఆఫ్ నేచురల్ ఫార్మింగ్ కార్యక్రమాలను మంత్రులు ప్రారంభించారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో బయోడైవర్సిటీ పార్కు ఏర్పాటు, రూ.5 కోట్లతో బాలికల వసతి గృహ నిర్మాణం, రూ.3 కోట్లతో 3 కిలోమీటర్ల బీటీ రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.వ్యవసాయ యంత్ర పరికరాలు, ఆధునిక సాంకేతిక సేద్య పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం, యాంత్రీకరణ సామగ్రితో ఏర్పాటు చేసిన ప్రదర్శన శాలలను మంత్రులు పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. అనంతరం రైతు మేళాలో పాల్గొన్నారు.

-4 లో

గణతంత్ర దినోత్సవం కోసం, వివిధ శాఖల అధికారులతో చర్చిస్తున్న అడిషనల్ కలెక్టర్..



కలెక్టరేట్ పాంగణం పరిశీలనకై అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి..



# గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం చేయాలి

## వివిధ శాఖల అధికారులకు అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశాలు..



డి.విజయేందర్‌రెడ్డి.. మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్..

మేడ్చల్--మల్కాజిగిరి, జనవరి 9: మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు..శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు కలెక్టరేట్ ప్రాంగణాన్ని రంగురంగుల పూలతో అలంకరించి ఆకర్షణీయమైన వేదికను ఏర్పాటు చేయాలని ఉద్యానశాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా విద్యాశాఖ సమన్వయంతో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.. ప్రజాప్రతినిధులు, ప్రజలు వేడుకలను సౌకర్యవంతంగా తిలకించేందుకు షామియానాలు, కుర్చీలు, తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి శాఖ అధికారులు పూర్తి బాధ్యతతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు..

వివిధ శాఖల అధికారులతో సమీక్షలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి..



### ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా చూడాలి..

జాతీయ జెండా ఆవిష్కరణ, గౌరవ వందనం, అధికార ప్రసంగాల కోసం నాణ్యమైన మైక్, పి.ఏ. సిస్టమ్ ఏర్పాటు చేయాలని సమాచార శాఖను ఆదేశించారు.. వేడుకలు ముగిసే వరకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ ముందస్తు చర్యలు తీసుకోవాలని, కలెక్టరేట్ ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ కమిషనర్ చర్యలు చేపట్టాలని సూచించారు. వాహనాల రాకపోకల సమయంలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా రోడ్లు, భవనాల శాఖ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.. సమీక్ష అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించి కలెక్టరేట్ ప్రాంగణాన్ని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఓ సాంబశివరావు, సీపీఓ శేఖర్, ఉద్యాన శాఖాధికారి శ్రీధర్, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులు వినోద్ కుమార్, ఝాన్సీరాణి, సివిల్ సప్లై డీఎం సుగుణ బాయి, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, పోలీస్, ఫైర్ శాఖల అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి రద్దీకి చెక్..

## హైదరాబాద్-విజయవాడ హైవేపై కొత్త ప్రయోగం.. ఆగకుండానే టోల్ చెల్లింపు!




- సంక్రాంతి రద్దీని తగ్గించేందుకు పంతంగి టోల్ ప్లాజా వద్ద కొత్త టెక్నాలజీ
- శాటిలైట్, కెమెరాలతో ఆటోమేటిక్‌గా టోల్ వసూలుపై ట్రయల్ రన్
- ట్రయల్స్‌లో కొన్ని సాంకేతిక సమస్యలు గుర్తింపు.. పరిష్కారంపై అధికారుల దృష్టి
- హైవేపై టోల్ ఫీజు మినహాయింపునకు కేంద్ర ప్రభుత్వం నిరాకరణ
- రద్దీ దృష్ట్యా అదనపు కౌంటర్లు ఏర్పాటు చేసే యోచన

హైదరాబాద్ పెన్ పవర్:సంక్రాంతి పండుగ ప్రయాణాలు మొదలవడంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ పెరుగుతోంది. ముఖ్యంగా పంతంగి టోల్ ప్లాజా వద్ద ఏటా కిలోమీటర్ల మేర నిలిచిపోయే ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఈసారి ఒక నూతన టెక్నాలజీని ప్రయోగాత్మకంగా అమలు చేస్తోంది. వాహనాలు ఆగకుండానే, కేవలం మూడు సెకన్లలో టోల్ వసూలు చేసేందుకు వీలుగా శాటిలైట్ ఆధారిత ఆటోమేటిక్ విధానాన్ని పరీక్షిస్తోంది. ఇందులో భాగంగా యాదాద్రి జిల్లా పంతంగి టోల్ ప్లాజా వద్ద నిన్న సాయంత్రం ట్రయల్ రన్ నిర్వహించారు.విజయవాడ వైపు వెళ్లే 8 టోల్ బూత్‌లలో ఈ ట్రయల్ రన్ చేపట్టారు. ఈ విధానంలో కెమెరాలు వాహనం నంబర్ ప్లేట్‌ను గుర్తించగానే, సెన్సార్లు ఫాస్టాగ్‌ను స్కాన్ చేసి ఆటోమేటిక్‌గా టోల్ రుసుమును వసూలు చేస్తాయి. ఈ పరీక్షల సమయంలో కొన్ని వాహనాలకు టోల్ ఫీజు సరిగ్గా కట్ కాకపోవడం వంటి సాంకేతిక సమస్యలను అధికారులు గుర్తించారు. పండుగ రద్దీ ప్రారంభమయ్యేలోపు ఈ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు ఎన్‌హెచ్‌ఏఐ, టోల్ ప్లాజా సిబ్బంది ప్రయత్నిస్తున్నారు.సంక్రాంతికి ఊహించిన దానికంటే ఎక్కువ రద్దీ ఉండే అవకాశం ఉన్నందున, విజయవాడ మార్గంలో అదనంగా మరో రెండు టోల్ బూత్‌లను తెరవాలని అధికారులు యోచిస్తున్నారు. ఈ కౌంటర్లలో మాత్రం హ్యాండ్‌గన్‌లతో ఫాస్టాగ్‌లను స్కాన్ చేసి టోల్ వసూలు చేస్తారు. ఈ విధానాన్ని కూడా ట్రయల్ రన్‌లో పరీక్షించారు. ప్రస్తుతం హైదరాబాద్-విజయవాడ హైవేపై కేవలం పంతంగి వద్ద మాత్రమే ఈ కొత్త టెక్నాలజీని అమలు చేస్తున్నారు.ఇదిలా ఉంటే... పండుగ సందర్భంగా జనవరి 9 నుంచి 18 వరకు హైదరాబాద్-విజయవాడ హైవేపై టోల్ ఫీజు రద్దు చేయాలని తెలంగాణ ఆర్ అండ్ బీ శాఖ కేంద్రాన్ని కోరింది. అయితే, ఈ అభ్యర్థనను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించినట్లు సమాచారం. టోల్ మినహాయింపు సాధ్యం కాదని తెలియజేసినట్లు తెలుస్తోంది.

# రైతు అభ్యున్నతే.. ప్రభుత్వ ప్రధాన లక్ష్యం..!







## ప్రకృతి వ్యవసాయంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి:ఉత్తమ్ కుమార్ రెడ్డి..

వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయం రెండూ రైతులకు అత్యంత ఉపయోగకరమైన పథకాలని, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.. గతంలో నిలిచిపోయిన యాంత్రీకరణ పథకాలను పునఃప్రారంభించి 50 శాతం సబ్సిడీతో రైతులకు యంత్ర పరికరాలు అందించడం శుభపరిణామంగా పేర్కొన్నారు.. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.31 లక్షల మంది రైతులకు రూ.101 కోట్ల వ్యయంతో వ్యవసాయ పరికరాలు అందించనున్నట్లు తెలిపారు.. ప్రకృతి వ్యవసాయంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో నాచురల్, ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వరి ఉత్పత్తిలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని, ఈ సీజన్‌లో 148 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి జరిగిందన్నారు. వరి కొనుగోలులో 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడంతో పాటు బోనస్ కూడా అందజేస్తున్నామని చెప్పారు

## నిధులు వెచ్చించినందుకు కృతజ్ఞతలు అశ్వారావుపేట ఎమ్మెల్యే..

గుమ్మడవెల్లి ప్రాజెక్టు రింగ్‌బండ్ నిర్మాణానికి రూ.3 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ముడిపడి ఉన్నందున ఆధునీకరణకు చర్యలు చేపట్టాలని కోరారు. అశ్వారావుపేటలోని అంకమ్మ చెరువు నుంచి లోతువాగు--దెబ్బతోగు ద్వారా గుమ్మడవెల్లి ప్రాజెక్టుకు నీరు చేరే అవకాశం ఉందని, ఇందుకు సంబంధించిన భూ సేకరణ కొంతవరకు పూర్తై, కొంత పెండింగ్‌లో ఉందని పేర్కొంటూ భూ సేకరణను పూర్తి చేయాలని మంత్రులను కోరారు.. మూకమామిడి ప్రాజెక్టు ద్వారా 7,675 ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని, ఈ ప్రాజెక్టు మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని నీటిపారుదల శాఖ మంత్రిని కోరారు..

### రూ.8 కోట్ల వ్యయంతో వ్యవసాయ కళాశాల ప్రారంభం..

దివంగత నేత ఎన్టీఆర్ సుమారు 35 సంవత్సరాల క్రితం స్థాపించిన అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల దేశ విదేశాల్లో నిపుణులను తయారు చేస్తున్న ప్రతిష్టాత్మక సంస్థగా ఎదిగిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు..ఈ కళాశాల అభివృద్ధికి వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి రూ.8 కోట్ల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ కళాశాల కంటే మిన్నగా అభివృద్ధి చెందాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏ పంట వేసినా పండించే సామర్థ్యం ఉన్న రైతులు ఉన్నారని ప్రశంసించారు. ఆయిల్ పామ్ సాగులో కోకో, మిరియాలు, జాజి వంటి అనుబంధ పంటలను కూడా రైతులు విజయవంతంగా సాగు చేస్తున్నారని తెలిపారు. గిరిజన రైతులు అధికంగా ఉన్న ఈ జిల్లాలో గోదావరి జలాలతో పాటు అధిక ఆదాయం ఇచ్చే

ఆధునిక పంటలను సాగు చేసి జిల్లా తెలంగాణకే కాకుండా దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు.. రాబోయే నాలుగేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు లక్ష్యంగా అధికారులు ముందుకు సాగుతున్నారని, చిన్న, సన్నకారు, గిరిజన, బీసీ రైతుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి చొరవతో 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. 2047 నాటికి వ్యవసాయ రంగం ద్వారా 400 బిలియన్ డాలర్ల ఆదాయం సాధించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు..

## ప్రకృతి వ్యవసాయం, బయోచార్ తయారీపై అవగాహన: కలెక్టర్ జితేష్ వి.పాటిల్..

జిల్లాలో వ్యవసాయ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా వ్యవసాయ శాఖ మంత్రి దిశానిర్దేశంలో భాగంగా పలు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం, బయోచార్ తయారీ వంటి అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పిస్తున్నామన్నారు. యువ రైతులు ఆధునిక సాంకేతికతతో వ్యవసాయంలోకి రావాలని పిలుపునిచ్చారు..వ్యవసాయ యాంత్రీకరణను సమర్థవంతంగా వినియోగించుకొని రైతులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకంటే ఎక్కువ ఆదాయం సంపాదించే అవకాశం ఉందన్నారు. సమీకృత వ్యవసాయాన్ని అవలంబించాలని, ములకలపల్లి మండలం మొరంపల్లి బంజర గ్రామంలో మహిళలు సమీకృత వ్యవసాయం ద్వారా అధిక లాభాలు సాధిస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.. ఈ కార్యక్రమానికి పీజేటీఎస్ ఏయూ, కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం వీసీలు జానయ్య, రాజిరెడ్డి, టీజీ ఆయిల్ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, వ్యవసాయశాఖ ప్రధాన కార్య దర్శి సురేంద్రమోహన్, వ్యవసాయశాఖ సంచాల కులు గోపి, ఉద్యానశాఖ సంచాలకులు, టీజీ ఆయిల్ఫెడ్ ఎండీ యస్మిన్ బాషా హాజరు అయ్యారు. సమావేశంలో టీజీ ఆయిల్డ్ బోర్డు సభ్యుడు ఆలపాటి రామచంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మరో మూడు విడతలుగా ఇందిరమ్మ ఇళ్లను ఇస్తాం ఇచ్చాకే ఎన్నికలకు వెళ్తాం.. మంత్రి పొంగులేటి





**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో పెన్ పవర్ జనవరి 9**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపీ బలరాం నాయక్ తో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఇల్లందు నియోజకవర్గ పరిధిలో ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన ప్రజా ప్రతినిధులను సన్మానించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రానున్న మూడేళ్లలో పల్లెలు పట్టణాల్లో మూడు విడతలగా ఇందిరమ్మ ఇళ్ళను ఇవ్వడం జరుగుతుందని ఇచ్చిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామన్నారు. మరో ఐదేళ్లు ఇందిరమ్మ ప్రభుత్వమే రానందని మంత్రి జోష్యం చెప్పారు. రానున్న మున్సిపల్ ఇతర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రెండు సంవత్సరాల పాలన పూర్తి చేసుకుని ప్రభుత్వం మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టిందని రెండేళ్ల పాలనలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో 68 నుంచి 69% సర్పంచులు ఉప సర్పంచ్లు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిన వారిని గెలిపించాలని తెలిపారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా సన్న బియ్యం పంపిణీ, ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 76వ జీవో సమస్య పరిష్కరిస్తానని తెలిపారు అనేక అభివృద్ధి కార్యక్రమాలు పట్టణంలో నిర్వహించి ఇల్లందు పట్టణాన్ని అద్దంలా అభివృద్ధి చేస్తామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లోను ఇల్లందులో ప్రతి వార్డులో పర్యటిస్తానని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ నియోజకవర్గం లో వందకు పైగా పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ మద్దతు అభ్యర్థులు గెలుచుకోవడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమమే లక్ష్యంగా పని చేయాలని ఈ సందర్భంగా సర్పంచులకు ఎమ్మెల్యే తెలిపారు. రానున్న మున్సిపల్ జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు.

## 10,942 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో...

## ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో పెన్ పవర్ జనవరి 9**

లియూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

జిల్లాలో యాసంగి సాగు అవసరాలకు సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, ప్రస్తుతం మన జిల్లాలో 10 వేల 942 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటి వరకు రైతులకు 36 వేల 314 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయ శాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ తెలిపారు.

## ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన భద్రాద్రి కొత్తగూడెం ఆరోగ్య అధికారి తుకారం రాథోడ్





**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో పెన్ పవర్ జనవరి 9** జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ జిల్లా కేంద్రంలోని కారుకొండ రామవరం మరియు యు ఎఫ్ డబ్ల్యు సి కొత్తగూడెంను సందర్శించడం జరిగినది. జిల్లాలో ప్రతి శుక్రవారం జరిగే ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమమును ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది .ప్రజలతో ఆయా గ్రామాలలో వారి ఇంటి చుట్టూపరిసరాలను శుభ్రంగా ఉంచేటట్లు వారికి అవగాహన ఇవ్వాలని తెలియజేశారు. రికార్డులను పరిశీలించారు అదేవిధంగా యు ఎఫ్ డబ్ల్యు సి కొత్తగూడెం ను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. వ్యాధి నిరోధక టీకాలు నిల్వ ఉంచే గదిని పరిశీలించి, మందులను సరైన ఉష్ణోగ్రత ను మెయింటెన్ చేయాలని, మరియు ఒకసారి ఓపెన్ చేసిన వయల్ మీద తేదీ సమయం తప్పకుండా రాసి కంటైనర్లు నిల్వ చేయాలని సూచించారు. రికార్డులను సక్రమంగా రాసి భద్రంగా భద్రపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మోహన్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# లూయిస్ బ్రెయిలీ స్పూర్తితో అత్యున్నత శిఖరాలు అధిరోహించాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లేలినా





**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో పెన్ పవర్ జనవరి 9**

లూయిస్ బ్రెయిలీ 217 వ జయంతోత్సవ వేడుకలను జిల్లా సంక్షేమ శాఖ వారి కార్యాలయ మీటింగ్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. బ్రెయిలీ పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారం రాథోడ్ మరియు జిల్లా సంక్షేమ శాఖ అధికారినీ జే.ఎం.స్వర్ణలతా లెనిన పాల్గొన్నారు. బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి జయంతోత్సవాన్ని ప్రారంభించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారిని మాట్లాడుతూ బ్రెయిలీ కనిపెట్టిన చుక్కల లిపి ద్వారా అందుల జీవితాలలో వెలుగులు నింపారని ఈ లిపి ద్వారా అందులు విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అదిరోహించారని లూయిస్ త్యాగాన్ని కీర్తించారు. దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని దివ్యాంగుల వివాహ ప్రోత్సాహం, పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్,ఈపాస్ ద్వారా సహాయ ఉపకరణాలు,ఓబిఎంఎంఎస్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. డి ఎం హెచ్ ఓ అధికారి తుకారం రాథోడ్ మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ స్పూర్తితో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, బ్రెయిలీ లిపి కనుగొనడం ద్వారా ఎంతో మంది

జీవితాలలో వెలుగులు నింపారని కీర్తించారు. అంధులైన ఉద్యోగస్తులకు, అందుల కొరకు వివిధ రంగాల్లో సేవ చేస్తున్న వారికి సన్మానించి గోడ గడియారాలు బహుకరించారు. ఈ జయంతోత్సవాలకు బ్లైండ్ అసోసియేషన్ సభ్యులు ఎం.నరేందర్, రాజ్ కిరణ్, రమణయ్య,ఉపేంద్రమ్మ, అనుష,కిరణ్,వరప్రసాద్, నాగేశ్వరరావు,నరేష్,ప్రవీణ్ మరియు డిహెచ్ఈడబ్ల్యు సిబ్బంది పాల్గొన్నారు.

# 25మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని పేదలకు రూ.7,65,000 మేరకు లబ్ధి**



**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో పెన్ పవర్ జనవరి 9** ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య సేవలు పొందిన పేద మధ్యతరగతి ప్రజానీకాన్ని ఆదుకునేందుకు.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి( సీఎంఆర్ఎఫ్)నుంచి చెక్కులు మంజూరయ్యాయి. ఈ మేరకు శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు రూ.7,65,000 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను విద్యానగర్ కాలనీలోని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో..కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవీ ప్రసన్న, తదితరులుతో కలిసి ఎంపీ రఘురాం రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. అర్హులైన పేదలందరికీ లబ్ధి చేకూరేలా, ఆరోగ్య భరోసా లభించేలా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో.. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించిన మంత్రి పొన్నం



**హుస్నాబాద్: పెన్ పవర్:** హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఏర్పాటు చేసిన ఆర్వీఎం హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ప్రారంభించారు.
హెల్త్ క్యాంప్ లో హెల్త్ చెకప్ కోసం వచ్చిన వారితో మాట్లాడి వారికి ఎలాంటి వైద్య పరీక్షలు అయిన చేస్తామని అవసరమైన చికిత్స హైదరాబాద్ లో చేయిస్తామని హామీ ఇచ్చారు.తరువాత డాక్టర్ల తో మాట్లాడుతూ హెల్త్ చెకప్ తర్వాత వారికి అవసరమైన మందులు అందించాలని సూచించారు. కంటి చూపుకు సంబంధించి అద్దాలు అవసరమైన వారికి తనే స్వయంగా కంటి అద్దాలు ఇప్పిస్తానని తెలియజేసారు.తరువాత జూనియర్ కళాశాల విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకోని విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని బాగా చదువుకొని లక్ష్యాన్ని సాధించాలని సూచించారు.

# హోంగార్డుల సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ అండ



**మహబూబ్ నగర్: పెన్ పవర్:** హోంగార్డుల సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. శుక్రవారం హోంగార్డ్ అధికారుల సంక్షేమ నిధుల నుండి ఎం.డి. రఫియుద్దీన్ భార్యకు జరిగిన వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం రూ.10,000/-, బి.కంకి రెడ్డి కుమారునికి జరిగిన వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం రూ.10,000/- .వైద్య రీయింబర్స్మెంట్ చెక్కులను జిల్లా ఎస్పీ డి. జానకి లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే హోంగార్డు అధికారుల సంక్షేమం పోలీసు శాఖకు అత్యంత ముఖ్యమని, అవసర సమయంలో వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఆర్ఐ లు నగేశ్, కృష్ణయ్య, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో కేటిఆర్ దిష్టిబొమ్మ దహనం



**పెద్దపల్లి: పెన్ పవర్:** ఏఐసీసీ నాయకుడు, పార్లమెం ట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ డిమాండ్ చేశారు. కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసనగా యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కేటీఆర్ దిష్టిబొమ్మ ను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ మాట్లాడుతూ ఫామ్‌హౌజ్‌ల్లో తిరిగే కేటీఆర్‌కు రాహుల్ గాంధీ ప్రతిభ గురించి ఏం తెలుసని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌కు పోయే కాలం వచ్చిందని, అందుకే మతి తప్పి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఇటీవల ఎన్నికల్లో ఓడించినా కూడా కేటీఆర్‌కు బుద్ధి రాలేదని, ఒక జాతీయ పార్టీ అధినేతను, ఒక ముఖ్యమంత్రిని నోటికి వచ్చినట్లుగా మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. మట్టి మాఫియా,ఇసుక మాఫియా వంటి దందాలు వారి హయాంలోనే జరిగాయని, నేరెళ్ల ఘటనలో దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఘనత కేటీఆర్‌దని ఆయన ఆరోపించారు. కేటీఆర్ వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని,లేకుంటే రానున్న కాలంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రోడ్ల మీద తిరగనివ్వమని బొంకూరి అవినాష్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మండలాధ్యక్షుడు రాజు, పట్టణ అధ్యక్షులు శ్రావణ్, కాల్వశ్రీరాంపూర్ మండల అధ్యక్షులు శివరామకృష్ణ, ఓదెల మండల అధ్యక్షుడు రాహుల్, మహేష్,రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ చేసిన పనులు చెప్పుకుంటూ పోతే ఇంకో పార్టీకి భవిష్యత్తు ఉండదు





- డిప్యూటీ సీఎం బట్టిమల్లు విక్రమార్క
- మధిర అభివృద్ధి చెందితేనే భవిష్యత్ తరాలకు మంచిది
- మధిర నగరం క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలి అనుకునే వారినే గెలిపించుకోవాలి
- మధిర మున్సిపల్ కీలక నాయకుల ప్రత్యేక సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో పెన్ పవర్ జనవరి 9** కాంగ్రెస్ పార్టీ చేసిన పనులు చెప్పుకుంటూ పోతే ఈ దేశంలో ఇంకో పార్టీ పుట్టేదే కాదు, మరో పార్టీకి భవిష్యత్తు ఉండేది కాదు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఆయన మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి లో కాంగ్రెస్ కీలక నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఇతర పార్టీలు రెండు మూడు దశాబ్దాల క్రితం చేసిన ఐదు లక్షల పనిని మైకు దొరికిన ప్రతిసారి చెప్పుకుంటూ పోతారు, కానీ
కాంగ్రెస్ శ్రేణులు ప్రచారంలో వెనుకంజలో ఉండటం మూలంగా ఇబ్బంది ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మధిర మున్సిపాలిటీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మధిర నగరానికి వచ్చిన రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి పథకాలను ప్రతి నాయకుడు రోజు పదిమందికి వివరిస్తే చాలని సూచించారు. మధిర పట్టణం అభివృద్ధి చెందాలి క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంటేనే భవిష్యత్తు తరాలు బాగుపడతాయని ఆలోచించే వ్యక్తులను గెలిపించుకోవాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. మధిర పట్టణానికి కాంగ్రెస్ చేయని పని అంటూ లేదు అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్తు, చెరువులను టూరిజం పార్కులుగా తీర్చిదిద్దడం, డిగ్రీ, ఇంటర్, హై స్కూల్ విద్యాసంస్థలకు సొంత భవనాలు, అగ్రికల్చర్ పాలిటెక్నిక్, జనరల్ పాలిటెక్నిక్, ఐటిఐ ని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా మార్చడం, బస్టాండ్, ట్రెజరీ, బ్యాంకులను తీసుకురావడం వంటి గొప్ప పనులు చేసాం ఇవి మున్సిపాలిటీలోని ఓటర్లకు వివరించాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఒక మంచి ఇల్లు కట్టాలి అనుకున్నప్పుడు మొదట సిమెంటు, కంకర, ఇటుకలు ఎక్కడపడితే అక్కడ ఉంటాయి చిందరవందరగా కనిపిస్తుంది కానీ ఇల్లు పూర్తయిన తర్వాత అందంగా కనిపిస్తుంది అదే తరహాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి అది పూర్తయితే నగరం సుందరంగా మారుతుందని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన చోట మట్టిని పూడ్చాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన తర్వాత మధిర నగరం మొత్తంగా కొత్త సిసి రోడ్ల నిర్మాణం జరుగుతుందని వివరించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా టాయిలెట్లలోని మురుగునీరు బయటకు వెళ్తుంది, సీనరేజి ట్రీట్మెంట్ ప్లాంట్లలో ఆ మురుగునీటిని శుద్ధి చేసి బయటకు విడుదల చేస్తారు, వర్షం నీటిని ఏట్లోకి మళ్లించేందుకు ప్రత్యేకంగా డ్రైనేజీ వ్యవస్థ ఉంటుందని వివరించారు. మధిర మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని అభివృద్ధి పనులు చేసుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు అభివృద్ధి పనులు జరిగితేనే మధిర పట్టణం అభివృద్ధి చెందుతుంది తద్వారా భవిష్యత్తు తరాలకు మంచి జరుగుతుందని వివరించారు.

# జిల్లాలో 14075 ఎకరాల ఆయిల్ పామ్ తోట అయిల్ ఫామ్ ఫ్యాక్టరీని పరిశీలించిన హరీష్ రావు



**సిద్దిపేట: పెన్ పవర్:** నంగునూర్ మండలం నర్మేట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మాజీ మంత్రి హరీష్ రావు శుక్రవారం సందర్శించారు.
హరీష్ రావు మాట్లాడుతూ సిద్దిపేట నియోజక వర్గం పూర్తి స్థాయిలో నూనె ఉత్పత్తిని ప్రారంభించింది. మాజీ సీఎం కేసీఆర్ కలలు నేడు నిజమైన సందర్భంగా చాలా ఆనందంగా ఉంది.. రైతులకు కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలు చేసింది. కరోనా వచ్చిన కూడా కేసీఆర్ రైతు బంధు ఆపలేదు. రైతులకు నీళ్ల బాధ లేకుండా చేసిండు కేసీఆరని అన్నారు.
కేసీఆర్ హయాంలో ఎరువుల కొరత లేదు.. వ్యవసాయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో వ్యవస్థ అస్తవ్యస్తమైంది. కాంగ్రెస్ పాలనలో కరెంట్ 12 గంటలకు మించి రావడం లేదు.. కాంగ్రెస్ యూరియా కోసం యాప్ లు పెట్టి రైతులను ఇబ్బందులు పెడుతుంది.. రేవంత్ రెడ్డి రెండు పంటలకు రైతు బంధు ఎగొట్టాడు. వానకాలం పంట 600 కోట్ల బోనస్ పెండింగ్ పెట్టింది. రెండేళ్లలో ఒక్క గజం కాళేశ్వరం కాలువ తవ్వలేదు, 5 కోట్లు ఖర్చు చేస్తే కాలువల ద్వారా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వవచ్చని అన్నారు.
కావాలని రేవంత్ రెడ్డి రైతుల పై కక్షగట్టి పనిచేస్తున్నాడు. రెండు ఎండ్లలో పంటల బీమా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. హస్తం గుర్తు కాస్త మొండి హస్తం అయింది. కొంతమంది కాంగ్రెస్ నేతలు ఆయిల్ పామ్ మేమే చేసినము అని మొండి వాదన చేస్తున్నారు. 25 మార్చి 2021 లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పెట్టడానికి క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. జూన్ 5, 2021లో అశ్వారావు పేట నుండి ఆయిల్ పామ్ మొక్కను తెచ్చి ఇక్కడ నాటము. నేడు జిల్లాలో 14075 ఎకరాల ఆయిల్ పామ్ తోట కొనసాగుతుంది.. నర్మేటలో 65ఎకరాల్లో 300 కోట్లతో 13ఏప్రిల్ 2022లో ఫ్యాక్టరీ శంకుస్థాపన చేశాం. ఇప్పటి వరకు 3500 గేలలను క్రషింగ్ చేస్తున్నాం. సిద్దిపేట కు గోదావరి జలాలు 40 ఏండ్ల కల. సిద్దిపేట జిల్లాలో 8 వేల ఎకరాల నుండి 80 వేల ఎకరాల్లో వరి సాగు విస్తీర్ణం కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే పెరిగింది. త్వరలోనే రిఫైనరీ ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్ననని అన్నారు.
రేవంత్ రెడ్డి దేవుడి మీద ఒట్టు పెట్టి సగం మందికి కూడా రుణమాఫీ చేయలేదు. సిద్దిపేట నియోజక వర్గంలో 22వేల మందికి రుణమాఫీ కాలేదు. రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నాడు. రేవంత్ రెడ్డి ఫ్యాక్టరీ ప్రారంభించడానికి వస్తే బాగుండు.. సిద్దిపేట నియోజకవర్గంలో 22 వేల మంది రైతులకు రుణ మాఫీ కావాలని అడుగుతా. 22 వేల మంది రుణ మాఫీ కానీ రైతులతో ఇక్కడ కి వస్తాము. రుణమాఫీ చేసే దాక రైతు లతో ఇక్కడే కూర్చుంటా. కెసిఆర్ కట్టిన వాటిని రేవంత్ రెడ్డి కత్తెరిస్తున్నాడు.. ఉన్న పనులు అపుతున్నాడు. వేలమంది పోలీసులను పెట్టుకొని అశోక్ నగర్ లో రేవంత్ రెడ్డి సినిమా టాకీస్ ప్రారంభానికి పోతున్నాడు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ సెంట్రల్ లైబ్రరీకి పోయి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. నిన్న దిల్సుఖ్ నగర్ విద్యార్థులు రోడ్ పైకి వచ్చి ధర్నా చేస్తున్నారు.. అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీకి పోయి ఇచ్చిన హామీ గురించి చెప్పు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీకి పోవాలని అన్నారు.

# పెండింగ్ జాతర పనులు సకాలంలో పూర్తి చేయాలి



**పెద్దపల్లి: పెన్ పవర్:** జిల్లాలో సమ్మక్క సారలమ్మ జాతర పనులు సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రామగుండం గోదావరి నది వద్ద, అంతర్గాం గోలివాడ , సుల్తానాబాద్ లోని నీరుకుల్ల వద్ద నిర్వహించే సమక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ మన జిల్లాలో గోదావరిఖని, గోలివాడ, నీరుకుల్ల ప్రాంతాలలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు 5 లక్షల పైగా భక్తులు రానున్న నేపధ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, జాతర నిర్వహణ కు సంబంధించి జాతర కమిటీకు సంపూర్ణ సహకారం అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జనవరి 28 నుంచి జనవరి 31 వరకు నిర్వహించే సమక్క సారలమ్మ జాతరలో ఎలాంటి ఇబ్బందు లు కల్గకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని , అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకునే ఈ జాతరను విజయ వంతంగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని అన్నారు. జాతర సందర్భంగా పారిశుద్యంనిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, అవసర మైన మేర అదనపు పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జాతర నిర్వహించు ప్రదేశంలో తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించాలని, శుభ్ర పర్చడానికి వ్యక్తులను నియమించాలని, ప్రతి రోజు చెత్తను శుభ్రపర్చు ట, స్నానాలు ఆచరించడానికి షవర్స్, స్త్రీలు దుస్తులు మార్చుకోవడానికి గదులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ దీపాలంకరణ సాయంత్రం నుండి ఉదయం వరకు నిరంతరాయంగా సాగేటట్లుగా చూడాలని అన్నారు. విద్యుత్ అంతరాయం కల్గకుండా జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని, గోదావరి నదీ ప్రాంతంలో సేఫ్టి ఫెన్సింగ్ ఏర్పాటు పనులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జాతర జరుగు 4 రోజులు వైద్య సిబ్బంది,108 వాహనం, మందులు అందుబాటులో ఉంచాలని, ఫైర్ ఇంజన్ 24 గంటల పాటు షిఫ్ట్ డ్యూటిలలో అందుబాటులో ఉంచాలని తెలిపారు. జాతర జరుగు ప్రాంతాలలో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ ఇబ్బంది కల్గకుండా చూడాలని,అవసరమైన చోట సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పుణ్య స్నానాలు చేసే ప్రాఅంతంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ శాఖల సిబ్బందికి భోజన ఏర్పాటు, జాతర ప్రారంభానికి వి.ఐ.పి.ల ఆహ్వానం, పబ్లిక్ అడ్రెస్ సిస్టం ఏర్పాటు, నిర్వహణ వంటి పనులు నిర్వహించాలని, గోదావరిఖని ఆర్టిసి డిపో మేనేజరు జాతర జరుగు ప్రాంతాలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులు భక్తులకు ఇబ్బందు లు ఏర్పడకుండా నడపాలని, జాతర పరిసరాల ప్రాంతాలలో ని అనుమతి లేని మద్యం దుకాణాలు మూసివేయాలని, పోలీసు భద్రత ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జాతర నిర్వహణ అంశంలో ప్రతి ఒక్క శాఖ తమకు కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారుఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ , కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు కుమార స్వామి, జిల్లా అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, సింగరేణి, ఎన్టిపిసి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 11 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణను ప్రపంచ ఐటీ పటంలో అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ), ఇమేజ్ 2.0 వంటి నూతన విధానాలను అమలు చేస్తోంది. 2025-26 నాటికి రూ.3.60 లక్షల కోట్ల ఐటీ ఎగుమతులు, 11 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించి, హైదరాబాద్‌ను జీసీసీ హబ్‌గా మార్చనున్నారు. యానిమేషన్, గేమింగ్ రంగాల కోసం ఇమేజ్ 2.0 విధానాన్ని తెస్తూ.. సృజనాత్మక రంగంలో యువతకు ఉపాధి పెంచనున్నారుతెలంగాణను ప్రపంచ ఐటీ రంగంలో అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త
వ్యూహాలతో ముందుకు సాగుతోంది. ముఖ్యంగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) పాలసీ, ఇమేజ్ 2.0 విధానాలను ప్రవేశపెట్టడం ద్వారా భారీగా పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2025-26 ఆర్థిక సంవత్సరం నాటికి ఐటీ ఎగుమతులను రూ.3.60 లక్షల కోట్లకు చేర్చడమే కాకుండా.. దాదాపు 11 లక్షల మందికి ఉపాధి కల్పించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది.స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొననున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రపంచ స్థాయి కంపెనీల సీఈఓలతో సమావేశమై హైదరాబాద్‌ను ప్రధాన ఐటీ హబ్‌గా ప్రదర్శించనున్నారు. కృత్రిమ మేధ, సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్ వంటి రంగాల్లో పనిచేసే గ్లోబల్ కంపెనీలను రాష్ట్రానికి తీసుకురావడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం.వినోద, సాంకేతిక రంగాల కలయికతో 'ఇమేజ్ 2.0' పాలసీని ప్రభుత్వం




రూపొందిస్తోంది. ఇది కేవలం సాఫ్ట్‌వేర్ రంగమే కాకుండా యానిమేషన్, గేమింగ్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగాల్లో తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మారుస్తుంది. దీనివల్ల కళాత్మక నైపుణ్యం ఉన్న యువతకు హై-స్కిల్ ఉద్యోగాలు లభిస్తాయి. మెటావర్స్, డిజిటల్ కంటెంట్ తయారీలో మరిన్ని స్టార్టప్‌లు వచ్చేలా రాయితీలు కల్పించనున్నారు. కొత్త విధానాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం పరిశ్రమల నుంచి నేరుగా నిపుణులను కన్సల్టెంట్లుగా నియమించుకోవాలని నిర్ణయించింది.
ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్న నైపుణ్య లోటును భర్తీ చేసేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుంది. అంతర్జాతీయ సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరపడానికి.. పెట్టుబడి ప్రతిపాదనలను వేగంగా ఆమోదించడానికి ఈ నిపుణుల బృందం పని చేస్తుంది. ఈ చర్యల ద్వారా తెలంగాణ కేవలం సేవల రంగంలోనే కాకుండా.. పరిశోధన మరియు అభివృద్ధి ) విభాగాల్లోనూ అగ్రగామిగా నిలవనుంది. మిషన్ 2047 లక్ష్యంలో భాగంగా రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంతోపాటు.. అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి ఈ సరికొత్త ఐటీ పాలసీలు కీలకం కానున్నాయి.

# డీలర్ దగ్గరే వాహనాల రిజిస్ట్రేషన్




**హైదరాబాద్ జనవరి 9, పెన్ పవర్:**
తెలంగాణ రాష్ట్రంలో రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. కొత్తగా వ్యక్తిగత వాహనాలను కొనుగోలు చేసే సామాన్యులకు ఊరటనిచ్చేలా ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై కొత్త వాహనాలరిజిస్ట్రేషన్ కోసం వాహనదారులు ప్రాంతీయ రవాణా కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేదు. వాహనం కొనుగోలు చేసిన షోరూమ్‌లోనే అంటే డీలర్ వద్దనే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసేలా నూతన సంస్కరణలనుఅమల్లోకి తెచ్చారు. కొంతకాలంగా ఆర్టీఏ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ అంటేనే అవినీతికి నిలయమనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా వ్యక్తిగత వాహనాల శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాలకువెళ్లినప్పుడు, అక్కడ ఉండే మధ్యవర్తులు లేదా అధికారులకు ముడుపులు ఇస్తేనే పనులు జరుగుతున్నాయన్న ఫిర్యాదులు పెరిగాయి. . ఈ పరిస్థితిని గమనించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గతేడాది డిసెంబర్ 19న రవాణా శాఖాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా, డీలర్ల వద్దనే నేరుగా రిజిస్ట్రేషన్ చేసే విధానాన్ని తీసుకురావాలనిఆయన సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రవాణాశాఖ కమీషన్ ఇలంబర్తి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నూతన విధానాన్ని సంబంధించి అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను కేవలం 15 రోజుల్లోగా సిద్ధంచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఈ సేవలను వేగవంతం చేసేందుకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందిస్తున్నారు. వాస్తవానికి కేంద్ర రోడ్డు రవాణా, రహదారి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోవాహన్, సారథి పోర్టల్ ద్వారా దేశంలోని పలు రాష్ట్రాల్లో ఈ విధానం ఇప్పటికే అమలవుతోంది. అయితే తెలంగాణలో ఈ పోర్టల్‌లు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావడానికి మరో ఆరు నెలల సమయం పట్టే అవకాశంఉండటంతో, ప్రజలకు తక్షణ సౌకర్యం కోసం ప్రభుత్వం ఈ తాత్కాలిక సాఫ్ట్‌వేర్ ఏర్పాటు చేస్తోంది.ఇప్పటి వరకు ఉన్న నిబంధనల ప్రకారం, ఎవరైనా కొత్త వాహనాన్ని కొనుగోలు చేస్తే డీలర్ వద్ద కేవలం తాత్కాలిక రిజిస్ట్రేషన్ మాత్రమే జరిగేది. శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం తప్పనిసరిగా వాహనాన్ని ఆర్టీఏ కార్యాలయానికి
తీసుకెళ్లాల్సి వచ్చేది. కానీ కొత్త నిబంధనల ప్రకారం, అధీకృత డీలర్ వద్దనే శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

వాహనదారులు డీలర్ వద్ద సమర్పించాల్సిన పత్రాలు
**వాహన్ ఇన్వాయిస్**
ఫారం-21( విక్రయ ధ్రువీకరణ పత్రం)
ఫారం-22(రోడ్డు అనుకూలత ధ్రువీకరణ)
బీమా
కొనుగోలుదారుల చిరునామా ధ్రువీకరణ పత్రం
సదరు వ్యక్తి పేరు మీద మరో వాహనం లేదని తెలిపే డిక్లరేషన్
కొనుగోలుదారుల ఫొటో, సంతకం స్కాన్ కాపీ
వాహనం ఇంజిన్, ఛాసిస్ నంబర్లు ఫొటోలు
రవాణా శాఖ నిర్దేశించే ఇతర అవసరమైన పత్రాలు
ఈ పత్రాలన్నింటినీ డీలర్ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఆ తర్వాత రిజిస్టరింగ్ అథారిటీ లేదా అదనపు రిజిస్టరింగ్ అథారిటీ ఆ పత్రాలను నిశితంగా పరిశీలిస్తారు. అన్ని నిబంధనల ప్రకారం ఉంటే దరఖాస్తును ఆమోదిస్తారు. లేని పక్షంలో తిరస్కరించే అధికారం ఉంటుంది. దరఖాస్తు ఆమోదం పొందిన తర్వాత, వాహనదారులకు రిజిస్ట్రేషన్ పత్రం కోసం ఎదురు చూడాల్సిన పని లేదు. నమోదు ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఆర్సీ కార్డు నేరుగా స్పీడ్ పోస్టు ద్వారా కొనుగోలుదారుల చిరునామాకు పంపిస్తారు. దీని వల్ల వాహనదారులకు సమయం ఆదా అవుతుంది. కార్యాలయాల చుట్టూ తిరిగే శ్రమ తప్పుతుంది. ఈ సడలింపుల వల్ల ఎటువంటి అక్రమాలు జరగకుండా ప్రభుత్వం కఠిన నిబంధనలను కూడా పెట్టింది. డీలర్ల వద్ద ఉన్న వాహనాల నిల్వలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను అధికారులు ఎప్పుడైనా తనిఖీ చేయవచ్చు. వెహికల్ ఇన్‌స్పెక్టర్, ఆర్టీవో, డీటీసీ, జేటీసీ,
రవాణా కమిషనర్ కూడా అధీకృత డీలర్ల వద్ద తనిఖీలు చేయవచ్చు. తద్వారా నిబంధనలు ఉల్లంఘించే డీలర్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# కవితను టార్గెట్ చేసిన కేటీఆర్ టీమ్





**హైదరాబాద్, జనవరి 9, పెన్ పవర్:**
శాసనమండలిలో మొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భావోద్వేగంతో మాట్లాడింది కదా.. తమ కుటుంబ దైవం లక్ష్మీనరసింహస్వామి, తన ఇద్దరు కొడుకుల పై ఒట్టు వేసి.. తనది ఆస్తికోసం పోరాటం కాదని.. ఆత్మగౌరవం కోసం పోరాటమని చెప్పింది కదా.. పదేళ్లలో ఏం పీకి కట్టలు కట్టిన మని జాతీయస్థాయికి పోయినమని.. తన తండ్రి పరిపాలనను ఉద్దేశించి విమర్శించింది కదా.. ఇక ఎప్పుడైతే కవిత ఆ మాటలు మాట్లాడిందో..
అప్పటినుంచి కేటీఆర్ కాంపౌండ్ లో పనిచేసే వ్యక్తులు రెచ్చిపోవడం మొదలుపెట్టారు.సోషల్ మీడియాలో కవితను ఉద్దేశించి పిచ్చిపిచ్చిగా వ్యాఖ్యలు చేస్తున్నారు. అసలు ఆమె ఉంటే ఎంత.. చస్తే ఎంత అన్నట్టుగా పోస్టులు పెడుతున్నారు. వాస్తవానికి ఇటీవల కాలంలో కవిత మీద కాంగ్రెస్ పార్టీ కంటే, కాషాయం పార్టీ కంటే గులాబీ పార్టీ అనుకూల సోషల్ మీడియానే యుద్ధం చేస్తోంది. కవిత వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా పోస్టులు పెడుతోంది. ఇక కిరాయి యూట్యూబ్ ఛానల్స్ అయితే పిచ్చిపిచ్చిగా వార్తలను ప్రసారం చేస్తున్నాయి. కెసిఆర్ లాంటి మహానుభావుడి కడుపులో కవిత అనవసరంగా పుట్టిందని.. ఇప్పుడు తండ్రికి తలంపులు తెచ్చే దుర్మార్గానికి శ్రీకారం చుట్టిందని ఆరోపిస్తున్నారు. చెత్త అని, చెదలు అని, కేసుల మాఫీ కోసం కాంగ్రెస్ పార్టీ, బిజెపి నాయకులతో చేయి కలిపిందని ఆరోపిస్తున్నారు.త్వరలో కవిత కాంగ్రెస్ పార్టీలో చేరబోతుందని..
ఇప్పటికే రేవంత్ రెడ్డి తో మంతనాలు జరిపిందని.. అందువల్లే భారత రాష్ట్ర సమితి మీద తీవ్రస్థాయిలో ఆరోపణలు చేస్తోందని.. కొంతమంది నాయకులు ఆరోపిస్తున్నారు. ఇక మిగతా నాయకులైతే కవితను దారుణంగా తిడుతున్నారు. సోషల్ మీడియాలో.. ప్రధాన మీడియాలో కవితను ప్రశ్నిస్తూ గులాబీ పార్టీ నాయకులు విమర్శలు చేస్తున్నారంటే వారు ఏ స్థాయిలో అసహనంతో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. వాస్తవానికి కవిత లేవనెత్తుతున్నది తనకు జరిగిన అన్యాయం పైన.. తనది ఆస్తుల కోసం పోరాటం కాదని చెబుతూనే ఉంది. అలాంటప్పుడు కేటీఆర్ అనుకూల వ్యక్తులు ఆమెను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం ఏంటి. కవిత సంధించిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత అయితే కేసీఆర్ లేకుంటే కేటీఆర్ మీద ఉంటుంది. మధ్యలో ఈ కిరాయి యూట్యూబర్లకు ఏం అవసరం. ఈరోజు బిస్కెట్లు పడేస్తున్నారు కాబట్టి కుక్కల మాదిరిగా తోకలు ఊపుతారు. ఆ తదుపరి ఏం చేస్తారని కవిత వర్గం నాయకులు ప్రశ్నిస్తున్నారు.కవిత కూడా తన సోషల్ మీడియాను బలోపేతం చేసింది. ట్విట్టర్లో కవితక్క అప్డేట్స్ పేరుతో ఒక ఎకౌంటు ఓపెన్ అయింది. అందులో ప్రధానంగా సంతోష్ రావు చేసిన అక్రమాలు.. హరీష్ రావు చేసిన దుర్మార్గాలు ప్రస్తావిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి అధికారంలో 10 సంవత్సరాలలో తెలంగాణలో ఏం జరిగింది.. ఏ పథకంలో ఎంత నొక్కారు.. అనే విషయాలను కవితక్క అప్డేట్స్ అనే అకౌంట్ ద్వారా బయటపెడుతున్నారు. దీంతో గులాబీ పార్టీకి. ఆ పార్టీ అనుకూల కిరాయి సోషల్ మీడియాకు బలమైన సమాధానం చెబుతున్నారు. త్వరలో కవిత రాజకీయ పార్టీ పెడుతుంది కాబట్టి.. అది కూడా లాంచనమే కాబట్టి.. కవితక్క వర్సెస్ గులాబీ పార్టీ అన్నట్టుగా పొలిటికల్ వ్యవహారం సాగుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## మిర్యాలగూడ ఈదులగూడలో ప్రమాదం: డీసీఎం వ్యాన్ సిమెంట్ టం ఢీకొని ముగ్గురు మరణం



**నల్గొండ: పెన్ పవర్:** మిర్యాలగూడ మండలం ఈదులగూడ చౌరస్తా దగ్గర గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంతో ముగ్గురు కూలీలు మరణించారు. హైదరాబాద్ నుంచి గుంటూరుకు టైల్స్‌తో వెళ్తున్న డీసీఎం వ్యాన్ సిమెంట్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో టైల్స్ కూలీలపై పడి ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.మరో ముగ్గురు ఆస్పత్రిలోప్రమాదంతో తీవ్ర గాయాలతో మరో ముగ్గురు కూలీలను మిర్యాలగూడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల పేర్లు ఇంకా తెలియలేదు.
వన్ టౌన్ పోలీసులు స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. డీసీఎం డ్రైవర్ వేగంగా వెళ్తూ ప్రమాదానికి కారణమయ్యాడని అనుమానం

## పెద్ద అంబర్ పేటలో రోడ్డు ప్రమాదం

## సినిమా షూటింగ్ కు వెళ్తున్న బస్సు బోల్తా

**రంగారెడ్డి: పెన్ పవర్:** బిగ్ పిక్చర్స్ కు చెందిన బస్సు విశాఖపట్నం నుండి బయలుదేరి మణికొండకు వెళుతుండగా పెద్ద అంబర్పేట ఫ్లైఓవర్ స్టార్టింగ్ లో డివైడర్ను ఢీకొని బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ బీరం విజయ భాస్కర్ రెడ్డి, ఎలక్ట్రిషన్ పుట్టా బీసన్న మాత్రమే బస్సులో ఉన్నారు. డ్రైవర్ విజయ్ కి ఎడమ చేతికి స్వల్ప గాయం అయింది.

## హైదరాబాద్కు చేరుకున్న నిఖిత మృతదేహం

**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికాలో ఉన్నత చదువుల కోసం వెళ్లి, రూమ్మేట్ చేతిలో దారుణ హత్యకు గురైన హైదరాబాద్ యువతి నిఖిత మృతదేహం శుక్రవారం నగరానికి చేరుకుంది. నిఖితను హత్య చేసిన మాజీ ప్రియుడు అర్జున్ శర్మ, హత్య చేసి ఇండియాకు తిరిగొచ్చినట్లు సమాచారం. డిసెంబర్ 31న అపార్ట్మెంట్కి వెళ్లి, అదే రోజు నిఖితను కత్తితో పొడిచి చంపినట్లు అనుమానిస్తున్నారు. అప్పుగా ఇచ్చిన డబ్బులు తిరిగి అడిగినందుకే నిఖితను హత్య చేసినట్లు తెలుస్తోంది.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 14 కోట్ల గంజాయి పట్టివేత




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు శుక్రవారం ఉదయం దాదాపు 14 కిలోల హైడ్రోఫోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఖతర్ నుంచి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద ఈ గంజాయిని గుర్తించారు. దీని విలువ సుమారు రూ.14 కోట్లు ఉంటుందని అంచనా. పట్టుబడిన ఇద్దరు ప్రయాణికులను అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఇటీవల కాలంలో విదేశాల నుంచి హైడ్రోఫోనిక్ గంజాయి అక్రమ రవాణా పెరగడంతో, డీఆర్ఐ అధికారులు నిఘా పెంచారు.

## రైల్వే స్టేషన్‌లో వ్యక్తి మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:** జమ్మికుంట రైల్వే స్టేషన్‌లో మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్‌కు చెందిన వడ్లూరి కుమార్ (36) అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. రెండు నెలల క్రితం జమ్మికుంటకు వచ్చి కూలి పని చేసుకుంటూ రైల్వే స్టేషన్ వద్ద నిద్రించేవాడు. అనారోగ్యం కారణంగానే మరణించి ఉండవచ్చని భావిస్తున్నారు. మృతుని భార్య స్వప్న, ఇద్దరు కొడుకులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు.

## నకిలీ విలేఖరుల హల్చల్



**రంగారెడ్డి: పెన్ పవర్:** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపాలిటీలో గురువారం సాయంత్రం నకిలీ విలేఖరులు హల్చల్ చేశారు. మీడియా పేరుతో ఐదు మంది ఓ గ్యాస్ రీఫిలింగ్ దుకాణంలోకి చొరబడి వీడియోలు తీశారు. సదరు వ్యాపారి తస్లీమ్ ను బెదిరించి రూ.లక్ష డిమాండ్ చేశారు. అందుకు ఆమె అంత ఇచ్చుకోలేనని ప్రాధేయపడటంతో రూ.10 వేలకు బేరం కుదిరింది. ఆ డబ్బులు తీసుకువచ్చేందుకు వెళ్లిన ఆమె అనుమానంతో స్థానిక పోలీసులకు సమాచారం అందించింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు. విచారణలో భాగంగా హైదరాబాద్ కు చెందిన శ్రీనివాసరావు, వాణి, స్వప్న, కీర్తి, నాగమల్లేష్ గా గుర్తించారు. ఒకరి నుండి శుభోదయం, మరొకరి నుండి జీకే టీవీ పేరుతో ఉన్న ప్రైవేట్ ఐడి కార్డులు లభించాయి. వ్యాపారిని బెదిరించినందుకు, నకిలీ గుర్తింపు కార్డులుగా అనుమానించి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై గోపాలకృష్ణ వివరించారు. వీరి నుండి సెల్ ఫోన్లు, కారును స్వాధీనం చేసుకున్నారు.

# ఫాతిమా షేక్ కు సీఎం రేవంత్ నివాళులు

**హైదరాబాద్ పెన్ పవర్:** సంఘ సంస్కర్త, సావిత్రిబాయి పూలే సహోపాధ్యాయి, బాలికా విద్య, మహిళల అభ్యున్నతికి కృషి చేసిన వైతాళికురాలు ఫాతిమా షేక్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మహనీయురాలికి ఘనంగా నివాళులు అర్పించారు. ఆధునిక భారత తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలిగా ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని స్మరించుకున్నారు.

# అగ్రి యూనివర్సిటీలో పరీక్షా పత్రాల లీక్

## ఇది రేవంత్ మార్క్ ప్రభుత్వ వైఫల్యం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగిన పరీక్షా పత్రాల లీక్ ఘటన, పరీక్షల నిర్వహణలో ప్రభుత్వ చేతగాని తనాన్ని, అసమర్థతను, అవినీతిని బట్టబయలు చేస్తోందని మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు.మొన్నటి పీజీ వైద్య విద్య పరీక్షల్లో బయటపడిన మెడికల్ స్కాం ఇంకా మరువకముందే, ఇప్పుడు అగ్రికల్చర్ బీఎస్సీ పరీక్షల్లో ప్రశ్నాపత్రాలను వాట్సాప్ ద్వారా ముందుగానే లీక్ చేసి, ఏఐ పెన్లతో రాసిన మోడరన్ స్కాం రాష్ట్రాన్ని దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. ఇంత బహిరంగంగా, అక్రమంగా పరీక్షలు జరుగుతుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు? విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుంటే, ఈ ప్రభుత్వం ఎందుకు మొద్దు నిద్రలో మునిగి ఉందని నిలదీసారు.మార్పు తెస్తామంటూ అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, రెండేళ్ల వ్యవధిలోనే స్కాంలకు చిరునామాగా మారడం దురదృష్టకరం.చివరకు విద్యా సంస్థలు సైతం అవినీతికి కేంద్రంగా మారడం రాష్ట్ర ప్రభుత్వ దిగజారుడు తనానికి, రేవంతు రెడ్డి విలువల్లేని తనానికి నిదర్శనం. రేవంత్ రెడ్డి "కాదేదీ స్కాంకు అనర్హం" అని చెప్పడమే కాకుండా, చేసి చూపిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వడం చేతకాదు, పరీక్షలను సక్రమంగా నిర్వహించడం చేతకాదు..ఇది రేవంత్ మార్క్ ప్రభుత్వ వైఫల్యం. పరీక్షల నిర్వహణలో అక్రమాలకు పాల్పడిన అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# మహిళల సేఫ్టీలో తెలంగాణ ఫోర్త్ ప్లే స్

**హైదరాబాద్ జనవరి 9, పెన్ పవర్:** దేశంలోనే మహిళలకు బెస్ట్ సిటీగా బెంగళూరు రికార్డు సృష్టించింది. టాప్ సిటీస్ ఫర్ ఉమెన్ ఇన్ ఇండియా 2025 నివేదిక ప్రకారం.. మహిళా సాధికారత, ఉద్యోగ అవకాశాల్లో బెంగళూరు దేశంలోనే నంబర్ 1 నగరంగానిలిచింది. భద్రతలో మొదటి స్థానంలో చెన్నై ఉండగా.. హైదరాబాద్ నాలుగో స్థానంలో నిలిచింది. మొత్తం మీద దక్షిణ, పశ్చిమ భారతదేశ నగరాలు మహిళలకు అత్యంత సురక్షితమైన, వృద్ధిని ఇచ్చే ప్రాంతాలుగా తమఆధిపత్యాన్ని చాటుకున్నాయి.తమిళనాడు రాజధాని చెన్నైకి చెందిన అవతార్ గ్రూప్ అనే ప్రముఖ వర్క్‌ప్లేస్ ఇంక్లూజన్ సంస్థ 2025 ఏడాదికి గానూ దేశంలోని వివిధ నగరాలపై.. పలు అంశాలపై అధ్యయనం

నిర్వహించింది. ఈ తాజా అధ్యయనంలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2025లో భారతదేశంలో మహిళలు నివసించడానికి, పనిచేయడానికి అత్యంత అనుకూలమైన నగరంగా కర్ణాటక రాజధాని బెంగళూరుఅగ్రస్థానంలో నిలిచింది. ఈ రిపోర్ట్‌లో మొత్తం దేశంలోని 125 నగరాలను విశ్లేషించి.. సిటీ ఇంక్లూజన్ స్కోర్ (సీఐఎస్) ఆధారంగా ఆయా నగరాలకు అవతార్ గ్రూప్ ర్యాంకులను కేటాయించారు.మొత్తం స్కోరులో53.29 పాయింట్లతో మొదటి స్థానంలో బెంగళూరు నిలిచింది. ఆ తర్వాత 49.86 పాయింట్లతో చెన్నై రెండో స్థానంలో నిలిచింది. ఇక టాప్ -5లో ఉన్న పుణె (46.27).. హైదరాబాద్ (46.04).. ముంబై(44.49) వరుసగా నిలిచాయి. ప్రధానంగా రెండు అంశాల మీద ఆధారపడి ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. ఒకటి సామాజిక భద్రత, జీవన ప్రమాణాలను కొలిచే సోషల్ ఇంక్లూజన్ స్కోర్.. రెండోది ఉద్యోగఅవకాశాలు, పని వాతావరణాన్ని కొలిచే ఇండస్ట్రియల్ ఇంక్లూజన్ స్కోర్.మహిళల భద్రత, ప్రభుత్వ సేవలు, విద్య, ఆరోగ్య సదుపాయాల విషయంలో చెన్నై నగరం దేశంలోనే అగ్రస్థానాన్ని దక్కించుకుంది. అయితే..బలమైన కార్పొరేట్ వ్యవస్థ, స్టార్టప్‌లు, విస్తృతమైన ఉద్యోగ అవకాశాల కారణంగా బెంగళూరు పారిశ్రామిక విభాగంలో అగ్రస్థానంలో నిలిచి ఓవరాల్‌గా నంబర్ 1 నగరంగా మారింది. హైదరాబాద్, పుణె నగరాలు అటుసామాజిక భద్రతలోనూ.. ఇటు ఉద్యోగ అవకాశాలలోనూ సరైన సమతుల్యతను కలిగి ఉన్నాయని ఈ నివేదిక వెల్లడించింది.ఈ నివేదికలోని మరో ఆసక్తికరమైన అంశం ఏంటంటే.. టాప్ 10 నగరాల జాబితాలో దక్షిణభారతదేశం నుంచి.. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, తిరువనంతపురం, కోయంబత్తూర్ అనే 5 నగరాలు చోటు దక్కించుకున్నాయి. ఇది దక్షిణ భారత్‌లో మహిళలకు ఉన్న సురక్షితమైన, వృద్ధిదాయకమైనవాతావరణాన్ని ప్రతిబింబిస్తోంది. ఉత్తర భారతదేశం నుంచి.. గురుగ్రామ్ ఒక్కటే 6వ స్థానంలో నిలిచి టాప్ 10 నగరాల జాబితాలో చేరింది.

# పురపోరుకు అంతా రెడీ

**హైదరాబాద్ జనవరి 9, పెన్ పవర్:** రాష్ట్రంలోమున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేయనుంది. సంక్రాంతి పండుగకు మూడు రోజులు ముందుగానే ప్రకటించే అవకాశం ఉంది. నేడు రాజకీయ పార్టీలతోతెలంగాణ ఎన్నికల అధికారి భేటీ కానున్నారక. స్థానిక సంస్థల ఏర్పాట్లపై ఎస్ఈసీ చర్చించనుంది. రాష్ట్రంలో 117 మున్సిపాలిటీలకు ఈనెల 20లోగా నోటిఫికేషన్ వెలువడే అవకాశముందని తెలిసింది. తెలాంగాణలోని117 మునిసిపాలిటీలు, 6 మునిసిపల్ కార్పొరేషన్లలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా తయారీని షెడ్యూల్ ప్రకారం సిద్ధంచేస్తోంది. ఈనెల 12న రాష్ట్రవ్యాప్తంగా అన్ని మునిసిపాలిటీలు, కార్పొరేషన్‌ల పరిధిలో వార్డులవారీగా తుది ఓటరు జాబితాను విడుదల చేయనున్నారు.మున్సిపాలిటీల్లో ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని, కార్యదర్శి మంద్ మకరంద్ అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల కమిషనర్లతో బుధవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తిచేయాలని కమిషనర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎప్పుడైనా మున్సిపాలిటీకి సంబంధించిన నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశముంది. ఇటీవల పంచాయతీ ఎన్నికలను మూడు దఫాలుగా సజావుగా నిర్వహించిన నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికలను కూడా మూడు దశల్లో నిర్వహించాలని నిర్ణయించారుఈనెల 12న అన్ని మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో ఓటర్ల తుది జాబితాను ప్రచురించాలని, 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రచురణ.. ఆ వెంటనే 'టీ-పోల్' సాఫ్ట్‌వేర్‌లో అప్‌లోడ్ చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారులు సూచించారు.. 16న ఫొటోలతో కూడిన ఓటర్ల తుది జాబితాను పోలింగ్ కేంద్రాల వారీగా ప్రచురించాలని

# ఇదేం... దాడి...

## మహిళా అధికారి క్యారెక్టర్ పై కథనాలా

**హైదరాబాద్, జనవరి 9, పెన్ పవర్:** రాజకీయ నేతలు రాజకీయ కుట్రల కోసం హద్దులు దాటిపోతూంటారు. ఇప్పటి వరకూ రాజకీయ నేతలు.. రాజకీయ నేతలపై కుట్రలు చేసుకుంటూ..తప్పుడు ప్రచారాలు చేసుకుంటూ ఉంటారు. కానీ తెలంగాణలో ఇది మరో స్థాయికి దిగజారిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలేయడానికి.. ఓ మంత్రి అంటూ.. మరో ఐఏఎస్ అధికారిణి పేరును లింక్ పెట్టి తప్పుడు ప్రచారాలు ప్రారంభిస్తున్నారు. ఓ ఊరూపేరూ లేని చానల్ లో ఆ కథనాన్ని ప్రసారం చేయిస్తున్నారు. తర్వాత ఆ వీడియోను బీఆర్ఎస్ సోషల్ మీడియాకు చెందిన వారు పోస్టు చేసి.. ఆ మంత్రి ఎవరు.. ఆ ఐఏఎస్ అధికారి ఎవరూ అంటూ క్విజ్ ప్రోగ్రాం పెట్టి వైరల్ చేస్తున్నారు. రాజకీయ నేతలు తమపై బురద చల్లించుకోవడానికి.. ఎదుటి వారిపై చల్లడానికి రెడీగా ఉంటారు. కానీ ఈ విషయంలోకి మహిళా ఐఏఎస్ అధికారిని తీసుకు రావడమే అత్యంత వివాదాస్పదమైన అంశంగా మారింది.గౌరవప్రదమైన స్థానంలో ఉన్న మహిళా ఐఏఎస్ అధికారిణిని లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న సోషల్ మీడియా తప్పుడు ప్రచారం, కొన్ని వార్తా సంస్థల తీరు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాజకీయ ప్రయోజనాల కోసం ఒక అధికారిణి వ్యక్తిత్వాన్ని హననం చేయడం ఆమె కుటుంబాన్ని ఈ వివాదంలోకి లాగడంపై పౌర సమాజం నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఎటువంటి ఆధారాలు లేకుండా, కేవలం ఊహాగానాలతో ఆమె వ్యక్తిగత జీవితంపై అసభ్యకరమైన ఆరోపణలు చేస్తున్నారు. పరోక్షంగా కాకుండా, దాదాపు నేరుగా ఆమెను ఉద్దేశిస్తూ చేస్తున్న వ్యాఖ్యలు జర్నలిజం విలువలకే మచ్చ తెచ్చేలా ఈ కథనాలు ఉంటున్నాయి.ఈ వివాదంలో బీఆర్ఎస్ పార్టీ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్స్, ఆ పార్టీ మద్దతుదారులు, సోషల్ మీడియా కార్యకర్తలు సానుభూతి చూపిస్తున్నట్లుగా నటిస్తూ.. ట్వీట్లు చేస్తున్నారు. ఆ వీడియోను కావాలని వైరల్ చేస్తున్నారు. వారి ప్రమేయం ఉండ బట్టే వాటిని ఇలా వైరల్ చేస్తున్నారని అనుకోవచ్చు. ఒక ఉన్నత స్థాయి అధికారిణి ప్రతిష్టను దెబ్బతీసేలా అసభ్యకరమైన గాసిప్స్‌ను వీరు వ్యాప్తి చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పైకి సానుభూతి చూపిస్తున్నట్లు నటిస్తూనే, లోలోపల

అసత్య ప్రచారాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లే వ్యూహాన్ని వీరు అమలు చేస్తున్నారు.రాజకీయ పార్టీలు తమ ప్రత్యర్థులపై పైచేయి సాధించడానికి అనేక మార్గాలను అన్వేషించవచ్చు, కానీ ఒక మహిళా అధికారిణి వ్యక్తిత్వాన్ని హననం చేయడం, ఆమె క్యారెక్టర్‌ను తక్కువ చేసి చూపడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. కేవలం సదరు అధికారిణిని మాత్రమే కాకుండా, ఆమె కుటుంబాన్ని కూడా ఈ వివాదాల్లోకి లాగడంపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. వ్యక్తిగత ప్రతిష్టను మంటగలిపేలా జరుగుతున్న ఈ దాడులు సదరు అధికారిణి మానసిక ధైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని, ఇది వ్యవస్థకే ప్రమాదకరం. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న మహిళా అధికారులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న అభిప్రాయం అధికారవర్గాల్లో వినిపిస్తోంది.

# శాటిలైట్ సాయంతో... సంక్రాంతికి ట్రాఫిక్ క్లియర్....



**నల్గొండ, జనవరి 9, పెన్ పవర్:** తెలుగు రాష్ట్రాల్లో అత్యంత రద్దీగా ఉండే రహదారుల్లో హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి ప్రధానమైంది. ముఖ్యంగా సంక్రాంతి , దసరా వంటి పండుగ సమయాల్లో ఈ రోడ్డుపై వాహనాల రద్దీ ఏ స్థాయిలోఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కిలోమీటర్ల మేర బారులు తీరే వాహనాలు, టోల్ ప్లాజాల వద్ద గంటల తరబడి వేచి చూడటం ప్రయాణికులకు ఒక నరకంలా మారుతోంది. అయితే, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంచూపే దిశగా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అడుగులు వేస్తోంది. తాజాగా యాదాద్రి జిల్లాలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద శాటిలైట్ ఆధారిత టోల్ వసూలు విధానాన్ని ప్రయోగాత్మకంగా పరీక్షించారు. గురువారంసాయంత్రం పంతంగి టోల్ ప్లాజాలో మొత్తం 16 టోల్ బూత్‌లు ఉండగా విజయవాడవైపు వెళ్లే మార్గంలో 8 బూత్‌లను ఈ పరీక్ష కోసం కేటాయించారు. దాదాపు అరగంటపాటు సాగిన ఈ ట్రయల్ రన్‌లో శాటిలైట్‌సాంకేతికత పనితీరును అధికారులు నిశితంగా పరిశీలించారు. ఈ నూతన విధానంలో వాహనం టోల్ ప్లాజా వద్ద ఆగాల్సిన అవసరం ఉండదు. శాటిలైట్, హై- స్పీడ్ కెమెరాల సాయంతో వాహనం, నంబర్‌ను గుర్తించి,సెన్సార్ల ద్వారా ఆటోమేటిక్‌గా టోల్ ఫీజు కట్ చేస్తారు. ఈ ప్రక్రియ ఎంత వేగంగా జరుగుతుందంటే, కేవలం 3 సెకన్లలోనే ఫాస్టాగ్ స్కాన్ పూర్తవుతుంది. దీని వల్ల నిమిషానికి 20 వాహనాలు ఎటువంటి ఆటంకం లేకుండాప్లాజాను దాటి వెళ్లే అవకాశం ఉంటుంది.ట్రయల్ రన్‌లో ఎదురైన సవాళ్లుఏదైనా కొత్త సాంకేతికతను ప్రవేశ పెట్టినప్పుడు ప్రారంభంలో కొన్ని ఇబ్బందులు సహజం. పంతంగి వద్ద నిర్వహించిన పరీక్షల్లో కూడా కొన్ని సాంకేతిక లోపాలు వెలుగులోకి వచ్చాయి. కొన్ని వాహనాలు ప్లాజాదాటుతున్నప్పుడు సెన్సార్లు సరిగా స్పందించకపోవడం, టోల్ వసూలు కాకపోవడం వంటి అంశాలను గుర్తించారు. ఈ లోపాలను సరిదిద్దే పనిలో ప్రస్తుతం NHAI, టోల్‌ప్లాజా సాంకేతిక నిపుణులు నిగ్నమయ్యారు.రాబోయే సంక్రాంతి రద్దీని దృష్టిలో ఉంచుకొని, ఒక వేళ వాహనాల సంఖ్య విపరీతంగా పెరిగితే, అదనంగా రెండు బూత్‌లను కూడా అందుబాటులోకి తెచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. అక్కడ హ్యాండ్ గన్ ద్వారాఫాస్ట్‌గన్‌లను స్కాన్ చేసి ట్రాఫిక్ వేగంగా క్లియర్ చేసేందుకు ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఫాస్టాగ్ విధానం వల్ల పాత నగదు చెల్లింపుల కంటే సమయం ఆదా అవుతున్నప్పటికీ,వాహనాలు గేట్ల వద్ద ఆగాల్సిన వస్తోంది. కానీ శాటిలైట్ ఆధారిత విధానం వల్ల కలిగే ప్రయోజనాలు చాలా ఉన్నాయి.జీరో నిరీక్షణ సమయం: వాహనాలు వేగాన్ని తగ్గించకుండా టోల్ చెల్లింపు పూర్తి చేయవచ్చు.

ఇంధన ఆదా: ట్రాఫిక్ జామ్‌లలో ఇంజిన్ ఆన్ చేసి ఉంచడం వల్ల వృథా అయ్యే ఇంధనం ఆదా అవుతుంది.పర్యావరణ హితం: వాహనాల కాలుష్యం తగ్గుతుంది.పారదర్శకత: శాటిలైట్ ట్రాకింగ్ వల్ల టోల్ వసూళ్లలో అక్రమాలకు తావుండదు.హైదరాబాద్- విజయవాడ హైవేపై ప్రస్తుతం పంతంగి వద్ద మాత్రమే ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. ఇది విజయవంతం అయితే దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రధాన టోల్ ప్లాజాల్లో దీనినివిస్తరించనున్నారు.

# పీవీ పేరిట జిల్లా...

**కరీంనగర్, జనవరి 9, పెన్ పవర్:** తెలంగాణలో జిల్లాల పునర్వ్యవస్థీకరణపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలతో కొత్త జిల్లాల డిమాండ్లు ఊపందుకున్నాయి. గతంలో జరిగిన విభజన అశాస్త్రీయమని మంత్రి అనడంతో.. హుజూరాబాద్‌నుజిల్లాగా ప్రకటించాలని స్థానికులు ఉద్యమిస్తున్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జన్మస్థలమైన ఈ ప్రాంతాన్ని ఆయన పేరు మీదనే 'పీవీ నరసింహారావు జిల్లా'గా ఏర్పాటు చేయాలని కోరుతూ భారీ ర్యాలీనిర్వహించారు. పరిపాలన ప్రజలకు దగ్గరవ్వాలంటే హుజూరాబాద్ జిల్లా కేంద్రం కావడం అవసరమని నాయకులు స్పష్టం చేశారు. మంత్రి హామీ మేరకు ప్రభుత్వం త్వరలోనే ఈ దిశగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని,భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం చేపట్టిన జిల్లాల విభజన అశాస్త్రీయంగా జరిగిందని.. దానిని పునర్వ్యవస్థీకరిస్తామని రెవెన్యూ మంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రకటన ఇప్పుడు కొత్త చర్చకు దారితీసింది. ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలోని హుజూరాబాద్ ప్రాంత ప్రజలు తమ ప్రాంతాన్ని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమ బాటపట్టారు. రాష్ట్రంలోని మండలాల నుంచి జిల్లాల వరకు విభజన ప్రక్రియ ప్రజల సౌలభ్యం కంటే రాజకీయ ప్రయోజనాల కోసమే జరిగిందని మంత్రి విమర్శించారు.ఒకే నియోజకవర్గంలోని మండలాలు వేర్వేరు జిల్లాలపరిధిలోకి వెళ్లడం వల్ల పరిపాలన పరంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. దీనిపై అధికారుల నుంచి సమగ్ర నివేదిక తెప్పించి.. అసెంబ్లీలో చర్చించిన తర్వాతే మార్పులు చేస్తామని హామీఇచ్చారు. ఈ క్రమంలోనే ఏ ప్రాతిపదికన జిల్లాలను మారుస్తారో అనే అంశంపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.మంత్రి వ్యాఖ్యల నేపథ్యంలో.. హుజూరాబాద్ పట్టణాన్ని కేంద్రంగా చేసుకుని కొత్త జిల్లాను ఏర్పాటు చేయాలనిస్థానిక నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మాజీ ప్రధాని, దివంగత నేత పీవీ నరసింహారావు ఈ గడ్డ బిడ్డ కావడంతో.. ఆయన గౌరవార్థం ఈ జిల్లాకు 'పీవీ నరసింహారావు జిల్లా' అని పేరు పెట్టాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం నుంచి అంబేద్కర్ కూడలి వరకు సాగిన ఈ ర్యాలీలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. సైదాపూర్ క్రాసింగ్ వద్ద ఉన్న పీవీ విగ్రహానికి పూలమాలలు వేసి తమనిరసనను విన్నవించారు.హుజూరాబాద్ నియోజకవర్గం చుట్టుపక్కల ఉన్న మండలాలకు ఇది కీలకమైన వాణిజ్య కేంద్రంగా ఉంది. జిల్లా కేంద్రమైన కరీంనగర్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే అన్ని ప్రభుత్వసేవలు అందేలా జిల్లా హోదా కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. తెలంగాణలో ప్రస్తుతం 33 జిల్లాలు ఉన్నాయి. ప్రజల డిమాండ్ మేరకు కొత్త జిల్లాలను ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వం భౌగోళిక సరిహద్దులు,జనాభా ప్రాతిపదికన పలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. హుజూరాబాద్ వంటి ప్రాంతాల్లో జిల్లా కార్యాలయాల ఏర్పాటుకు అవసరమైన భూమి, భవనాల

సౌకర్యాలను ప్రభుత్వం సమీక్షించాల్సి ఉంటుంది. కొత్తజిల్లాల ఏర్పాటు వల్ల కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం వంటి మౌలిక సదుపాయాల కోసం భారీగా నిధులు అవసరమవుతాయి. మంత్రి పొంగులేటి చెప్పినట్లుగా కేబినెట్‌లో చర్చించి.. అన్ని పార్టీల అభిప్రాయాలను తీసుకున్నతర్వాతే తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం హుజూరాబాద్ ప్రజలు చేస్తున్న డిమాండ్ ప్రభుత్వం దృష్టికి వెళ్ళింది. రాబోయే పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో ఈ విజ్ఞప్తిని ప్రభుత్వం ఎలా పరిగణనలోకితీసుకుంటుందో వేచి చూద్దాం.

# నవ్వు దైవ దత్త దివ్యౌషధం

**హైదరాబాద్ పెన్ పవర్:** నవరసాల సారమే జీవనం. అందులో ఏ రసం పాలు తక్కువైనా సమస్య లేదు కానీ, హాస్యరసం పాలు మాత్రం అసలు తక్కువ కాకూడదు. అది లోపిస్తే జీవితమంతా వేదనే మిగులుతుంది. అయితే, నేటి యాంత్రిక జీవనంలో, పోటీ ప్రపంచంలో మన జీవితాల్లో హాస్యరస పాలు క్రమంగా తగ్గిపోతోంది. ఆవేశం, ఆగ్రహం, అసంతృప్తి, అహం, మానసిక ఒత్తిడి వంటివి నవ్వును, నవ్వే గుణాన్ని మింగేస్తున్నాయి. ప్రపంచ నవ్వుల దినోత్సవం మొదటి సారిగా 1998, జనవరి 10న భారత దేశంలోని ముంబైలో జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా నవ్వు యోగా ఉద్యమాన్ని ప్రారంభించిన డాక్టర్ మదన్ కటారియా ఈ దినోత్సవాన్ని ఏర్పాటు చేశాడు. మొదట జనవరి రెండవ ఆదివారం జరుపుకునే వారు. జనవరిలో చలి ఎక్కువగా ఉంటుందన్న హాస్య ప్రియులు కోరిక మేరకు లాఫ్టర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ దీన్ని మే మొదటి ఆదివారం జరుపుతూ వచ్చింది. అయితే భారత దేశంలో జనవరి 10న మొదటి సారి ఈ దినోత్సవాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది భారత దేశమే, భారతీయుడే కావడం విశేషం. ముంబైకి చెందిన ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ మదన్ కటారియా ప్రపంచ నవ్వుల దినోత్సవాన్ని సృష్టించారు. 'నవ్వు ఒక యోగం' అనే కాన్సెప్ట్ను ప్రపంచానికి చాటిన అయన భారతీయుడే కావడం విశేషం. వ్యక్తులు తమను తాము మార్చుకోవటానికీ, ప్రపంచాన్ని శాంతియుతంగా, సానుకూలంగా మార్చడానికి అవసరమైన శక్తివంతమైన భావోద్వేగం నవ్వు ఒక్కటే. నవ్వు అనేది ఒక వ్యక్తి ముఖ కవళికలపై, భావోద్వేగాలపై ప్రభావం చూపుతుందన్న ఉద్దేశ్యంతో మదన్ కటారియా నవ్వు యోగా ఉద్యమాన్ని ప్రారంభించాడు. మొదట్లో నవ్వుల క్లబ్ (లాఫర్ క్లబ్)గా ప్రారంభమైన ఈ వేడుక తరువాత కాలంలో 65 దేశాలలో ఆరు వేల క్లబ్బుల వరకు విస్తరించింది. నవ్వడం వలన శరీరంలో ఉన్న రోగాలన్నీ మటుమాయమై పోతాయని ఆరోగ్య నిపుణులు చెపుతున్నారు. నవ్వడం మూలాన జీవితంలోని ఎన్నో రకాల ఆరోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండొచ్చని వారంటున్నారు. రోజులో కనీసం నాలుగైదు సార్లయినా మనసారా నవ్వడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం చేకూరుతుంది. ఒక మనిషి సంతోషంగా ఉంటే అతని కుటుంబం సంతోషంగా ఉంటుంది. అలా కుటుంబాలన్నీ సంతోషంగా ఉంటే సమాజమంతా సంతోషంగా ఉంటుంది.. అప్పుడు ప్రపంచమంతా సంతోషంగా ఉంటుందనేది ఈ నవ్వుల దినోత్సవ నిర్వహణ వెనుక ఉన్న భావన.

హాస్యానికి పుట్టినిల్లు భారత్‌భారతదేశంలో హాస్యానిది తొలి నుంచీ పెద్దపీటే. రాజుల ఆస్థానాలలో విదూషకులు కేవలం మహారాజులను నవ్వించడానికే ఉండేవారు. తెనాలి రామకృష్ణుడు, బీర్బల్ పండించిన హాస్యం అజరామరం. ఈ రెండు తరహాలు కథలు నవ్వుతో పాటు ఆలోచననూ కలిగిస్తాయి. నిజానికి నవ్వుతో లేదా జోక్‌తో ఆలోచనను రేకెత్తించే హాస్యమే మరుపు రాకుండా మిగిలి పోతుంది. అక్బర్ – బీర్బల్ కథలు ఎన్నో ఆలో చనలను రేకెత్తిస్తాయి. తెనాలి రామకృష్ణుడి కథలు తెలివిని పెంచుతాయి. పరమానందయ్య శిష్యుల కథలు కూడా మంచి హాస్యాన్ని పుట్టిస్తాయి. మన జానపద గీతాల్లోనూ హాస్యరసం పొంగి పొర్లుతుంది. ఇంకా పల్లెసుద్దుల్లో, పల్లెల్లో పనిపాటు చేసుకుంటూ పాడుకునే పాటల్లో ఎంతో సునిశిత హాస్యం దొర్లుతుంది. పువ్వులు, పక్షులు, జంతువులు.. తమ తమ స్వభావాలతో తమ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని, పరిసరాలను ఆనందమయంగా చేసుకుంటాయి. వాటితో పోలిస్తే విచక్షణ, వివేకం కలిగిన మానవులం ఈ జీవితాన్ని, ఎందుకు సంతోషకరం చేసుకోలేం. ఈ సృష్టిలో పైసా ఖర్చు లేనిది చిరునవ్వు మాత్రమే. కానీ, దాన్ని 'కొనితెచ్చు' కోవాల్సినంత దుస్థితిలో మానవ జీవితాలు ఉన్నాయి. రోజుల్లో వస్తున్న సగం జబ్బులకు ఒత్తిడే కారణం. 70 శాతం రోగాలు ఒత్తిడితోనే కలుగుతున్నాయనేది వైద్య అధ్యయనాల సారాంశం. అధిక రక్తపోటు, గుండె జబ్బులు, డిప్రెషన్ (కుంగుబాటు), అలర్జీ, ఇన్సోమియా, మైగ్రేయిన్, ఆతృత, పెప్టిక్ అల్సర్.. ఇవన్నీ ఒత్తిడి వల్ల వచ్చేవే. నవ్వుల టానిక్ మాత్రమే వీటికి ఔషధం. ఉదయం లేస్తూనే ఒక చిరునవ్వును ముఖంపైకి తెచ్చుకుంటే ఇవన్నీ మటుమాయమైనట్టే. నవ్వుతో రోగనిరోధక వ్యవస్థకు అవసరమైన లింపాజైట్స్ ఉత్పత్తి పెరుగుతుంది. ముక్కు, శ్వాసకోశాల్లోని పొరల్లో మెరుగుదల ఉంటుంది. శరీరంలో సహజరోగ నిరోధక హార్మోన్ల ఉత్పత్తి పెరిగి ఆర్థరైటిస్, స్పాండలైటిస్, మైగ్రేన్ లాంటి వ్యాధులకు ఉపశమనం లభిస్తుంది. ఊపిరి తిత్తుల సామర్థ్యం, రక్తంలో ఆక్సిజన్ పరిమాణం పెరుగుతాయి. దీని వల్ల ఆస్తమా రోగులకూ మేలు జరుగుతుంది. మనుషులు వేర్వేరు భాషలు, దేశాలకు చెందిన వారైనా అందరికీ అర్థమయ్యే, అందరికీ వచ్చే యూనివర్సల్ లాంగ్వేజ్ మాత్రం నవ్వే. ఇది ఎవరూ నేర్చుకొనే అవసరం లేని భాష. అందరిలోనూ సహజ, స్వభావ సిద్ధంగా ఉంటుంది. అయితే, ప్రతి మనిషీ తనలో సహజంగా ఉండే నవ్వును నవ్వడం లేదా దానిని ఉపయోగించడం నానాటికీ మరిచి పోతున్నాడు.

పుట్టుకతోనే అబ్బే విద్య నవ్వు మాత్రమే. సకల జీవరాశిలో మనిషికి మాత్రమే నవ్వుకునే, నవ్వే గుణమూ, లక్షణమూ ఉన్నాయను కోవడం అజ్ఞానం. చాలా గుణాలలాగే నవ్వు కూడా మన చుట్టూ ఉన్న జీవరాశి అంతటిలో ఉన్నాయి. పువ్వులు వికసించడమే హాసం. పక్షుల కిలకిలరావాలే కిలకిలల నవ్వులు. జంతువులు చేసే కొన్ని శబ్దాలు నవ్వులకు సంకేతాలే. నవ్వు అనేది మనిషి అభ్యాసంతో నేర్చుకునే
విద్య కాదు. జన్మతః లభించిన లక్షణం. సెల్ ఫోన్లు మానవ జీవితంపై ఎంతో ప్రభావం చూపుతున్నాయి. సెల్‌ఫోన్లు వచ్చాక మనుషుల మధ్య మాటలే కరువయ్యాయి. ఇద్దరు మనసు విప్పి మాట్లాడు కుంటేనే కదా.. ఆ సంభాషణలో నుంచి హాస్యం పుట్టేది. ఇప్పుడు ఎవరికి వారు సెల్‌ఫోన్ల తోనే మాట్లాడు తున్నారు. అరచేతిలోని సెల్ ఫోన్ మనసుకు నవ్వును తాకనివ్వడం లేదని ఎవరూ గుర్తించడం లేదు. వాట్సాప్‌లో పోస్టుల జోకులకే నవ్వు తున్నాం. స్వతహాగా నవ్వడం ఏనాడో మరిచి పోయాం. చింతలు, చికాకులు, అర్థం లేని లక్ష్యాల వైపు పరుగులతో మనిషిలో హాస్య ప్రియత్వ సహజ లక్షణం తగ్గిపో తున్నది. నవ్వు ఇలా మహా భాగ్యమై పోయినందుకే లాఫింగ్ క్లబ్బులు వచ్చాయి.

మనిషి కొత్తగా నవ్వడం నేర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నవ్వు యోగమే కాదు.. నవ్వు వ్యాయామం కూడా. ముఖంలో నవ్వు కనబడాలి అంటే ముఖం లోని ముప్పై రెండు కండరాలు కదలాలట. నవ్వడం కూడా ఒక వ్యాయామం. ఒక్క నవ్వుతో 32 కండరాలను కదిలించడం అంటే అది ఎంత గొప్ప వ్యాయామం కాక మరేమిటి. చక్కని నవ్వు వల్ల ముఖ కవళికలు మెరుగవుతాయి. ముఖ కండరాల్లో రక్త ప్రసరణ బాగా జరుగుతుంది. వృద్ధాప్య ఛాయలు, ముడతలను దరి చేరనివ్వదు. మనసు స్వచ్ఛంగా ఉన్న వాళ్లకే స్వచ్ఛమైన నవ్వు వస్తుంది. యోగాతో పోలిస్తే నవ్వడం చాలా సులువు. యోగా అంటే కొన్ని భంగిమలు ప్రదర్శించాలి. దీనికి అవేమీ అవసరం లేదు. పెదాలను కాస్త కదిలిస్తే చాలు.. మానసిక ఒత్తిడిని నవ్వు తగ్గిస్తుంది. హాయిగా నవ్వడం వల్ల ఒత్తిడి దిగిపోయి రిలాక్స్ కలుగుతుంది. కుంగుబాటు (డిప్రెషన్) నుంచి నవ్వు బయట పడవేస్తుంది. ఉద్విగ్నత, భావోద్వేగాలను నవ్వు సమస్థితిలో ఉంచుతుంది. ఇవి అదుపులో ఉంటేనే ఇతరులతో సంబంధ బాంధవ్యాలు సవ్యంగా గలుగుతారు. అంటే మనసులో ఎటువంటి కల్మషం లేని వారు మనసారా స్వచ్ఛంగా నవ్వగలరు.

# వివాదాల్లో రఘురాముడు..

**ఏలూరు, జనవరి 9, పెన్ పవర్:**
ఏపీ రాజకీయాల్లో మరోసారి హాట్ టాపిక్‌గా మారింది డిప్యూటీ స్పీకర్ రఘురామరాజువ్యవహారం. రాజ్యాంగ పదవిలో ఉంటూ ఆయన చేస్తున్న రాజకీయ వ్యాఖ్యలు, ఇటు టీవీ అటు యూట్యూబ్ డిబేట్లలో పాల్గొని ప్రత్యర్థి పార్టీలపై విమర్శలు చేయడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో జైభీమ్ పార్టీ నేతలు నేరుగా రాష్ట్రపతి దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది. డిప్యూటీ స్పీకర్ హోదాలో ఉండి రాజకీయ విమర్శలు చేయడం రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధమని జైభీమ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరసా సురేష్ కుమార్ రాష్ట్రపతికి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన రాష్ట్రపతి కార్యాలయం తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. ఈ లేఖ ముఖ్యమంత్రి కార్యదర్శి విజయానంద్ )కు చేరడంతో, ఈ అంశం మరింత సంచలనంగా మారింది. ఇదిలా ఉండగా, జైభీమ్ పార్టీ అధ్యక్షుడు జడ శ్రవణ్ కుమార్ కూడా డిప్యూటీ స్పీకర్ ప్రవర్తనపై తీవ్రంగా స్పందించారు. స్పీకర్ డిప్యూటీ స్పీకర్ వంటి ఉన్నత పదవుల్లో ఉన్నవారు పార్టీ రాజకీయాలకు దూరంగా ఉండాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. అలాంటి పదవులు చేపట్టే సమయంలో పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయాలనే ఆచారం ఉందని గుర్తు చేశారు. కానీ రఘురామరాజు ఆ నిబంధనలను పట్టించుకోకుండా విపక్షంపై వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో కోర్టు ను కూడా ఆశ్రయించనున్నట్లు ప్రకటించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఏపీ రాజకీయ వాతావరణం వేడెక్కింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీతరఫున ఎమ్మెల్యేగా గెలిచిన రఘురామరాజు, మంత్రి పదవిని ఆశించినప్పటికీ, చివరకు డిప్యూటీ స్పీకర్ పదవి దక్కింది. ఆయన మాటల దూకుడే ఇందుకు కారణమని అప్పట్లో రాజకీయ వర్గాల్లో చర్చ జరిగింది. సభాపీఠంపై ఉండటం వల్ల ఆయన రాజకీయ వ్యాఖ్యలకు కట్టడి పడుతుందన్న అంచనాతోనే ఈ పదవి ఇచ్చారని కూటమినేతలు భావించినట్లు సమాచారం. అయితే ఆ అంచనాలకు భిన్నంగా రఘురామరాజు వ్యవహరిస్తున్నారని అంటున్నారు. గతంలో వైసీపీ ఎంపీగా ఉన్న సమయంలోనే స్వపక్షంపై విరుచుకుపడి సంచలనంగా మారిన ఆయన, ఇప్పుడు కూడా అదే తరహా ధోరణి కొనసాగిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అప్పట్లో తనపై నమోదైన రాజద్రోహం కేసులపై ఇప్పటికీ న్యాయపోరాటం చేస్తున్న ఆయన, మీడియా వేదికగా రాజకీయ ప్రత్యర్థులను టార్గెట్ చేస్తున్నారని విపక్షం అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ మొత్తం వ్యవహారంలో వైసీపీ నేరుగా రంగంలోకి దిగకపోయినా, జైభీమ్ పార్టీ ద్వారా ఫిర్యాదు చేయించడమే రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. డిప్యూటీ స్పీకర్ నోటికి నిజంగానే తాళం పడుతుందా? లేక ఈ వివాదం మరింత ముదిరుతుందా? అన్నది ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో అందరూ ఎదురుచూస్తున్న ప్రశ్నగా మారింది.

## రప్పా..రప్పా... రక్తాభిషేకాలు.. అండగా ఉంటామంటున్న జగన్



**అనంతపురం, జనవరి 9, పెన్ పవర్:**
వైసీపీ కార్యకర్తలపై నమోదు అవుతున్న కేసుల అంశం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ పరిణామాల నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుని వైసీపీ శ్రేణులపై నమోదు చేస్తున్న కేసులకు పార్టీ తరఫున పూర్తిస్థాయి న్యాయ సహాయం అందించాలని ఆయన నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు బుధవారం మాజీ హోంమంత్రి తానేటి వనిత నేతృత్వంలో తనను కలిసిన కార్యకర్తలకు జగన్ స్పష్టమైన భరోసా ఇచ్చారు. కార్యకర్తలు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడాల్సిన అవసరం లేదని, తమపై నమోదైన కేసుల విషయంలో పార్టీ లీగల్ టీం పూర్తిగా అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఈ కేసులు నమోదు అవుతున్నాయని, న్యాయపరంగా పోరాడి కార్యకర్తలకు రక్షణ కల్పిస్తామని జగన్ చెప్పినట్లు సమాచారం. ఈ భరోసాతో పార్టీ శ్రేణుల్లో కొంత ఊరట కనిపిస్తున్నదని అంటున్నారు. ఈ వివాదానికి కారణమైన సంఘటన ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం లో చోటుచుకుంది. గత నెలలో జగన్ పుట్టినరోజు సందర్భంగా కొందరు వైసీపీ కార్యకర్తలు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అందులో "2029లో అధికారంలోకి వచ్చాక ఒక్కొక్కడికి రప్పా.. రప్పా" అనే పదాలు ఉండటంతో ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఫ్లెక్సీ ముద్రించిన కార్యకర్తలను అరెస్ట్ చేయడంతో పాటు, ప్రింటింగ్ షాపును కూడా సీజ్ చేసినట్లు వైసీపీ ఆరోపిస్తోంది. అంతేకాదు, నిందితులను బహిరంగంగా రోడ్డుపై నడిపించారని, ఇది ఉద్దేశపూర్వక అవమాన చర్య అని పార్టీ నేతలు మండిపడుతున్నారు. ఇలాంటి ఘటనలు ఒక్క గోపాలపురం వరకే కాకుండా అనంతపురం సత్యసాయి జిల్లాల్లో కూడా చోటుచుకున్నాయని చెబుతున్నారు. అక్కడ కొందరు కార్యకర్తలు కత్తులు ప్రదర్శించడం, జంతు బలులు ఇచ్చి జగన్ పోస్టర్లకు రక్తాభిషేకం చేయడం వంటి ఘటనలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. జంతు సంరక్షణ చట్టాలు, ఆయుధాల చట్టం కింద కేసులు నమోదు చేసి పలువురిని అరెస్ట్ చేసింది. ఈ కేసులలోనూ నిందితులను కోర్టులకు తరలించే సమయంలో రోడ్డుపై నడిపించారని వైసీపీ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై జగన్ తీసుకున్న నిర్ణయాన్ని పార్టీ కార్యకర్తలు స్వాగతిస్తున్నారు. తమ అభిమానాన్ని వ్యక్తపరిచినందుకే ప్రభుత్వం అణచివేస్తోందని వారు భావిస్తుండగా, అధినేత నుంచి న్యాయ సహాయం హామీ రావడంతో ధైర్యం వచ్చిందని చెబుతున్నారు. మరోవైపు ప్రభుత్వ అనుకూల వర్గాలు మాత్రం "రప్పా.. రప్పా" వంటి నినాదాలు ప్రజాస్వామ్య రాజకీయాలకు విఘాతమని, హింసను ప్రోత్సహించేలా ఉన్నాయని విమర్శిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జగన్ నిర్ణయం రాజకీయంగా, న్యాయపరంగా మరింత పెద్ద చర్చకు దారి తీసినట్లు రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## ఆరుగురు వైసీపీ ఎమ్మెల్యేలపై కఠిన చర్యలు

**విజయవాడ, జనవరి 9, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో నైతిక విలువల కమిటీ సమావేశం అయింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు సభా కార్యక్రమాలకు హాజరుకాకుండానే, అన్ని రకాల ప్రభుత్వ ప్రయోజనాలను పొందుతున్నారనే ఫిర్యాదులపై ఈ కమిటీ చర్చించింది. ఆంధ్రప్రదేశ్ శాసనసభ నిబంధనలను ధిక్కరిస్తూ, సభా కార్యక్రమాలకు గైర్హాజరవుతున్న ఆరుగురు వైసీపీ ఎమ్మెల్యేల తీరుపై ఎథిక్స్ కమిటీ సీరియస్ అయింది. శాసనసభ సమావేశాలకు రాకుండా పార్టీ నిర్ణయం పేరుతో బయటే ఉంటున్న ఈ ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ఖజానా నుండి అందే జీతాలు, టీఏ , డీఏ లను మాత్రం క్రమంతప్పకుండా తీసుకుంటున్నట్లు కమిటీ ప్రాథమికంగా గుర్తించింది. ప్రజాప్రతినిధులుగా ప్రజల గొంతుకను సభలో వినిపించాల్సిన బాధ్యతను విస్మరించి, కేవలం ఆర్థిక ప్రయోజనాల కోసం పదవులను వాడుకోవడం నైతికంగా నేరమని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. స్పీకర్ కూడా ఈ విషయంలో అత్యంత కఠినంగా ఉండాలని భావిస్తున్నారు. సభకు రావడం అనేది ఎమ్మెల్యేల హక్కు మాత్రమే కాదు, అది వారి ప్రాథమిక బాధ్యత. ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకుంటూ సభను బహిష్కరించడం శాసనసభను అవమానించడమే అని స్పీకర్ కార్యాలయ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. నిబంధనల ప్రకారం, స్పీకర్ అనుమతి లేకుండా వరుసగా 60 రోజుల పాటు సభకు హాజరుకాకపోతే సదరు సభ్యత్వంపై అనర్హత వేటు వేసే అధికారం సభకు ఉంటుంది. అయితే, ఇప్పుడు జీతాల రికవరీ , ఇతర కఠిన చర్యల దిశగా అడుగులు పడుతున్నాయిశాసనసభ నిబంధనల ప్రకారం ఎథిక్స్ కమిటీ స్పీకర్‌కు సిఫారసులు చేసే అవకాశం ఉంది. సభకు హాజరుకాని రోజులకు సంబంధించిన జీతాన్ని, అలవెన్సులను నిలిపివేయడం లేదా రికవరీ చేయడం, నిబంధనల ఉల్లంఘన తీవ్రతను బట్టి నిర్దిష్ట కాలం పాటు సభ నుండి సస్పెండ్ చేయడం, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ, నిరంతరం గైర్హాజరవుతున్న వారి సభ్యత్వాన్ని రద్దు చేయాలని సభకు నివేదించడం చేయవచ్చు. ప్రస్తుతం ఈ వ్యవహారంలో ఆ ఆరుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసి, వివరణ కోరాలని కమిటీ నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. వారిచ్చే వివరణ సంతృప్తికరంగా లేకపోతే, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లోనే వీరిపై కఠిన చర్యలు తీసుకునేలా స్పీకర్‌కు తుది నివేదిక సమర్పించనుంది. విపక్ష హోదా లేదన్న సాకుతో సభకు రాకుండా తప్పించుకుంటున్న ఎమ్మెల్యేలకు ఈ పరిణామం ఒక పెద్ద హెచ్చరికగా మారనుంది.

**చీలక తప్పదంటున్న యనమల**

వైఎస్ జగన్ అసెంబ్లీ కార్యకలాపాలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటిస్తే, వైసీపీ ఎమ్మెల్యేలు మాత్రం ఆయనకు తెలియకుండా రిజిస్టర్లో సంతకాలు చేయడం ఆ పార్టీలో అంతర్గత విభేదాలను ప్రతిబింబిస్తోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ పరిణామాలు భవిష్యత్తులో వైసీపీలో చీలికకు దారితీయెచ్చని అభిప్రాయపడ్డారు. సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించేందుకు ప్రజలు వారిని ఎన్నుకుంటే సమావేశాలను బహిష్కరించడాన్ని ప్రజలు గమనించాలన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 190 (4) ప్రకారం అనర్హత వేటు పడుతుందనే భయంతోనే వారు ఇలా చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోందని వ్యాఖ్యానించారు.

## ఫిబ్రవరిలో డీఎస్సీ నోటిఫికేషన్

**విజయవాడ, జనవరి 9, పెన్ పవర్:** :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధ్యాయ కొలువుల కోసం నిరీక్షిస్తున్న నిరుద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు చెప్పనుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఫిబ్రవరి మొదటి వారంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు పాఠశాల విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. ఈ దఫా సుమారు 2500 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కేవలం ఖాళీలను భర్తీ చేయడమే కాకుండా విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చే దిశగా పరీక్ష విధానంలో కూడా మార్పులు చేస్తోంది. రాష్ట్రంలో గతే ఏడాది ప్రభుత్వం డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేసింది. అయినా ఇంకా ఉపాధ్యాయుల కొరత ఉండనే ఉంది. దీనికి తోడు ఈ ఏడాది కూడా భారీగా ఉపాధ్యాయులు ఉద్యోగాల నుంచి రిటైర్ కానున్నారు. పాఠశాల విద్యాశాఖ జరిపిన తాజా సమీక్షలో మొత్తం ఖాళీలు 2500 వరకు ఉన్నట్టు తేల్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో బోధన నాణ్యత తగ్గకుండా ఉండాలంటే ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. విద్యారంగంలో సంస్కరణల్లో భాగంగా గతంలో వివాదాస్పద జీవో 117ను ప్రభుత్వం రద్దు చేసింది. దీని స్థానంలో తొమ్మిది కొత్త విధానాలను అమలులోకి తీసుకొచ్చింది. ఈ కొత్త విధానం ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 9200 ప్రాథమిక పాఠశాలలను మోడల్ ప్రైమరీ స్కూళ్లుగా తీర్చి దిద్దారు. ఈ పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా నిబంధనలు మార్చారు. ఇటీవల చేపట్టిన ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియ ముగిసిన తర్వాత క్షేత్రస్థాయిలో వాస్తవ ఖాళీలపై స్పష్టత వచ్చింది. బదిలీల అనంతరం సుమారు 1146 మంది ఉపాధ్యాయులు అదనంగా అవసరం ఉన్నట్టు అధికారులు గుర్తించారు. ప్రస్తుతం ఈ స్థానాల్లో తాత్కాలికంగా అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించారు. అయినా శాస్వత ప్రాతిపదికన డీఎస్సీ ద్వారా వీరిని భర్తీచేయాలని మరో నోటిఫికేషన్ వేయనున్నారు. ఈసారి డీఎస్సీ రాసే అభ్యర్థులకు ఒక కొత్త సవాలు ఎదురుకానుంది. మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ విద్యను ప్రోత్సహించే ఉద్దేశంతో ఉపాధ్యాయులకు ఆంగ్లభాషా ప్రావీణ్యం, కంప్యూటర్ అవగాహనపై ఒక ప్రత్యేక పేపర్‌ను ప్రవేశ పెట్టాలని విద్యాశాఖ ప్రతిపాదించింది. ఇప్పటి వరకు కేవలం సబ్జెక్ట్ నైపుణ్యాలకే పరిమితమైన డీఎస్సీ, ఇకపై ఏపీపీఎస్సీ తరహాలో అభ్యర్థుల బహుముఖ నైపుణ్యాలను పరీక్షించనుంది. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు ఆంగ్ల భాషపై పట్టు సాధించేలా చేయాలంటే బోధించే ఉపాధ్యాయులకు ఆ నైపుణ్యం ఉండాలనేది ప్రభుత్వ ఆలోచన, అందుకే ఈ కొత్త పేపర్‌ను డీఎస్సీలో అంతర్భాగం చేయనున్నారు. ఇది అభ్యర్థుల ఎంపికలో కీలక పాత్ర పోషించనుంది. గత నెలలో నిర్వహించిన టెట్ లితాలను జనవరి 19న విడుదల చేయనున్నారు. ఇప్పటికే ప్రాథమిక కీ విడుదల చేశారు. దీనిపై అభ్యంతరాలను కూడా పరిశీలిస్తున్నారు. అనంతరం ఫైనల్ కీ విడుదల చేస్తారు. తర్వాత ఫలితాలను రిలీజ్ చేస్తారు. డీఎస్సీకి టెట్ అర్హత ప్రాధాన్యత కలిగినది కావడంతో ఈ ఫలితాల కోసం లక్షల మంది ఎదురు చూస్తున్నారు.

## చింతమనేనికి చిక్కులు

**ఏలూరు, జనవరి 9, పెన్ పవర్:** పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరు నియోజకవర్గం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై అసంతృప్తిగా ఉన్నారని తెలిసింది. వైసీపీ నుంచి నేతలను చేర్చుకోవడమే కాకుండా వారికే ప్రాధాన్యత దక్కుతుండటాన్ని చింతమనేని ప్రభాకర్ జీర్ణించుకోలేకపోతున్నారు. ఆళ్లనాని తో పాటు ఏలూరు కార్పొరేషన్ మేయర్ కుటుంబం టీడీపీలో చేరే సమయంలోనే చింతమనేని ప్రభాకర్ అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. తాము గత ఐదేళ్ల పాటు ఎన్నో కేసులు ఎదుర్కొని, వారి చేత మాటలు పడి.. పోలీస్ స్టేషన్ కు వెళ్లి, చివరకు జైలు జీవితం కూడా గడిపి వస్తే నేడు అధికారం కోల్పోయిన వెంటనే వారిని పార్టీలో చేర్చుకోవడంపైన కూడా చింతమనేని ప్రభాకర్ అసహనం వ్యక్తం చేస్తున్నారని తెలిసింది. చింతమనేని ప్రభాకర్ మామూలుగా దూకుడుగా ఉండేవారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం తన నియోజకవర్గం పరిధిలో మాత్రమే ఆయన రెస్పాండ్ అవుతున్నారు. అందులోనూ వైసీపీ మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి విషయంలోనే ఆయన యాక్టివ్ గా కనిపిస్తున్నారు తప్పించి జిల్లాలో జరుగుతున్న రాజకీయ పరిణామాల పట్ల ఆయన అసహనం వ్యక్తం చేస్తున్నారని తెలిసింది. జనసేన ఎమ్మెల్యేలతో పాటు టీడీపీ నాయకత్వం కూడా వైసీపీ నేతలకు ప్రాధాన్యత ఇవ్వడమేంటని చింతమనేని వర్గీయులు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో అన్నిబాధలు పడి, జెండాను వదలకుండా పార్టీ కోసం పనిచేస్తే చివరకు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆనందం లేకుండా పోయిందని అంటున్నారు. అందుకే చింతమనేని ప్రభాకర్ అధినాయకత్వానికి కూడా ఇటీవల కాలంలో టచ్ మి నాట్ అన్న తరహాలోనే ఉన్నారు. ఏదైనా పార్టీ కేంద్ర కార్యాలయం పిలుపు మేరకు ఆయన పనిచేసుకుంటూ వెళుతున్నారు. అయితే త్వరలో సంక్రాంతి పండగ వస్తుండటంతో ఆయన ఆ బిజీలో ఉన్నారని, చింతమనేని ప్రభాకర్ ప్రత్యేకంగా సంక్రాంతి పండగకు ప్రత్యేకంగా బరులను ఏర్పాటు చేసి కోడి పందేలను నిర్వహిస్తుండటం సంప్రదాయంగా వస్తుంది. అందుకోసమే ఆయన కొంత రాజకీయాలకు దూరంగా ఉన్నారని సన్నిహితులు చెబుతున్నారు. మొత్తం మీద చింతమనేని ప్రభాకర్ మాత్రం 2014 నుంచి 2019 వరకూ ఉన్న తరహాలో ఇప్పుడు ఉండటం లేదన్నది మాత్రం పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతున్న విషయం.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# భారత్‌కు.. వెనెజువెలా చమురు?




**హైదరాబాద్ పెన్ పవర్:** రష్యా నుంచి చమురు కొనుగోలు తగ్గించుకోవాలని భారత్‌పై అమెరికా ఒత్తిడి తీసుకువస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత్‌కు వెనెజువెలా చమురు విక్రయించడానికి ట్రంప్ యంత్రాంగం సిద్ధమవుతోన్నట్లు తెలుస్తోంది. అమెరికా నియంత్రణలో ఉన్న కొత్త చట్టం కింద భారత్‌కు చమురును విక్రయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వైట్‌హౌస్ అధికార వర్గాలు వెల్లడించాయి. వెనెజువెలా నుంచి అమెరికాకు 30-50 మిలియన్ బ్యారెళ్ల చమురును అప్పగించనున్న నేపథ్యంలో దానిని ప్రపంచ దేశాలకు విక్రయించాలని అమెరికా యోచిస్తోందని.. అందులోభాగంగా భారత్‌కు కూడా చమురును అమ్మడానికి సిద్ధంగా ఉందని తెలిపాయి. వెనెజువెలా చమురుపై యూఎస్ రిఫైనరీలే కాకుండా ప్రపంచ దేశాలు కూడా ఆసక్తి చూపిస్తున్నాయని పేర్కొన్నాయి. వెనెజువెలాలోని తాత్కాలిక అధికారులు అధిక నాణ్యత గల 30-50 మిలియన్ బ్యారెళ్ల చమురును యూఎస్‌కు అప్పగించనున్నట్లు ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ఈ వార్తలు రావడం గమనార్హం. వెనెజువెలా నుంచి సేకరించిన చమురును మార్కెట్ ధరకే విక్రయిస్తామని.. ఆ డబ్బు తమ నియంత్రణలోనే ఉంటుందని ఆయన తెలిపారు. ఆ డబ్బును వెనెజువెలా, అమెరికా ప్రజల ప్రయోజనాల కోసం ఉపయోగిస్తామన్నారు. ఈ ప్రణాళికను తక్షణమే అమలుచేయాలని ఇంధన కార్యదర్శి క్రిస్ రైట్‌కు తాను ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. చమురు నిల్వలను నౌకల ద్వారా రవాణా చేసి.. నేరుగా అమెరికా ఓడరేవులలో దించనున్నట్లు వెల్లడించారు.

## కవయిత్రిపై ఇమ్మిగ్రేషన్ అధికారుల కాల్పులు



**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికాలోని మిన్నియాపొలిస్ లో ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్ఫోర్స్‌మెంట్ (ఐసిఇ) అధికారులు బుధవారం జరిపిన కాల్పుల్లో ముగ్గురు పిల్లల తల్లి, కవయిత్రి అయిన రెనీ నికోల్ మాక్లిన్ గుడ్ (37) మృతి చెందారు. ఈ సంఘటన దేశవ్యాప్త నిరసనలకు దారితీసింది. నార్త్ కరోలినాలోని ట్రయాంగిల్ ప్రాంతంలో పార్టీ ఫర్ సోషలిజం అండ్ లిబరేషన్ కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు. మిన్నియాపొలిస్ వీధుల్లో నిరసనలు అర్ధిస్తూ నిరసనకారులు కవాతు నిర్వహించారు. న్యూయార్క్ నగర వీధుల్లో రాత్రి జాగరణలు, ర్యాలీలు నిర్వహించారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో ఐసిఇ కార్యాలయం వద్ద వందలాది మంది నిరసన తెలిపారు. చికాగో, ఒరెగాన్, అరిజోనా, కాలిఫోర్నియాలో నిరసన ప్రదర్శనలు, బహిరంగ సభలు జరిగాయి.. కొలరాడోలో జన్మించిన రెనీ నికోల్ మాక్లిన్ సామాన్య అమెరికా పౌరురాలు. గత సంవత్సరం కాన్సాస్ సిటీ నుండి మిన్నియాపొలిస్కు మారిన ఆమె, బుధవారం తన ఆరేళ్ల కొడుకును పాఠశాలలో దింపి, తన భర్తతో కలిసి ఇంటికి తిరిగి వస్తుండగా, మిన్నియాపొలిస్ లోని ఒక వీధిలో ఐసిఇ అధికారులు అడ్డగించి కాల్పులు జరిపారు. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. అయితే దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ వీడియోల్లో ఒక అధికారి ఆమె కారు వద్దకు వచ్చి, తలుపు తెరవమని డిమాండ్ చేస్తూ, హ్యాండిల్ను పట్టుకోవడం కనిపిస్తుంది. దాంతో కంగారుపడిన ఆమె కారును ముందుకు కదిలించింది. వాహనం ముందు నిలబడి ఉన్న మరొక ఐసిఇ అధికారి తన ఆయుధాన్ని తీసి కారు పైకి రెండు రౌండ్లు కాల్పులు జరిపారు.

## 66 అంతర్జాతీయ సంస్థలకు అమెరికా గుడ్‌బై

# క్రైమ్ ఇన్వెస్టిగేషన్ కోర్సులు



**హైదరాబాద్ పెన్ పవర్:** అరవై ఆరు అంతర్జాతీయ సంస్థల నుంచి వైదొలుగుతున్నట్లు అమెరికా బుధవారం ప్రకటించింది. వీటిలో ఐరాస జనాభా ఏజెన్సీ, అంతర్జాతీయ వాతావరణ సంప్రదింపుల కోసం ఉద్దేశించిన ఐరాస ఒప్పందం ఉన్నాయి. సంస్థలు, ఏజెన్సీలు, కమిషన్లకు అమెరికా మద్దతును ఉపసంహరిస్తూ దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. వీటిలో ఐక్యరాజ్యసమితికి చెందినవి కూడా ఉండడం గమనార్హం. ఈ అంతర్జాతీయ సంస్థలన్నీ నిరుపయోగమైనవని, సమర్థవంతంగా పనిచేయడం లేదని, ప్రమాదకరమైనవని ట్రంప్ ప్రభుత్వం తన సమీక్షలో తేల్చింది. మరికొన్ని అంతర్జాతీయ సంస్థలపై సమీక్ష కొనసాగుతోంది.

ఈ సంస్థల నిర్వహణ సరిగా లేదని, అవి కొందరి వ్యక్తిగత అజెండాల కోసం పనిచేస్తున్నాయని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో చెప్పారు. ఈ సంస్థలు అమెరికా సార్వభౌమత్వానికి, స్వేచ్ఛకు, సౌభాగ్యానికి ముప్పు గా పరిణమించాయని ఆరోపించారు. ఇలాంటి సంస్థలకు అమెరికా పన్ను చెల్లింపుదారుల సొమ్మును ధారాదత్తం చేయడం తనకు ఇష్టం లేదని ట్రంప్ స్పష్టం చేశారని తెలిపారు. కాగా వాతావరణం, కార్మికులు, వలసలు, ఇతర అంశాలపై దృష్టి సారిస్తున్న పలు ఐరాస ఏజెన్సీలు, కమిషన్లకు ట్రంప్ నిధులు ఆపేశారు. పార్టనర్‌షిప్ ఫర్ అట్లాంటిక్ కో-ఆపరేషన్, ది ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెమొక్రసీ అండ్ ఎలక్టోరల్ అసిస్టెన్స్, గ్లోబల్ కౌంటర్ టెర్రరిజం ఫోరం వంటి ఐరాస యేతర సంస్థలు కూడా ఈ జాబితాలో ఉన్నాయి.

# అమెరికా దురాక్రమణ దాడి?100 మంది మృతి



**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా దురాక్రమణ దాడిలో సుమారు 100 మంది మృతి చెందారని, అందులోనూ ఎక్కువ మంది యువతేనని వెనిజులా అంతర్గత మంత్రి డియోస్దాడో కాబెల్లో స్పష్టం చేశారు. వెనిజులా ఎప్పటికీ లొంగిపోదని, ఈ దేశం చరిత్రాత్మక, వారసత్వం కలిగిన దేశమని అన్నారు. మదురో కిడ్నాప్ అనంతరం తాత్కాలిక అధ్యక్షురాలిగా నియమితులైన డెల్సీ రోడ్రిగ్స్‌కు తాము పూర్తి మద్దతునిస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. అమెరికా దురాక్రమణ దాడి సమయంలో మదురో, ఆయనభార్య సిలియా ఫ్లోర్స్ ఇద్దరూ గాయపడ్డారని తెలిపారు. మదురో, సిలియాలను వెనక్కి తీసుకువచ్చేందుకు ప్రస్తుతం తాము యుద్ధం చేస్తున్నామని చెప్పారు. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిన అమెరికా దురాక్రమణ దాడిని, మదురోను యుద్ధ ఖైదీగా ముద్రవేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.అమెరికా దురాక్రమణ సైనిక లక్ష్యాలకే పరిమితం కాలేదని, పౌరులపై కూడా ప్రత్యక్ష ప్రభావాన్ని చూపిందని నిరూపించే సాక్ష్యాధారాలు (వీడియో) తన వద్ద ఉన్నాయని డియోస్దాడో కాబెల్లో అన్నారు. వెనిజులా, క్యూబన్లతో సహా మరణించిన వారికి ఆయన నివాళులర్పించారు. వెనిజులా ప్రజలు మదురో, సిలియాలకు మద్దతుగా ఆందోళన చేపడుతున్నారని తెలిపారు. అమెరికా జోక్యం వెనుక వాస్తవం వెనిజులా సహజ వనరులను ముఖ్యంగా చమురును స్వాధీనం చేసుకోవడమేనని పునరుద్ఘాటించారు. సమస్య ప్రజాస్వామ్యం కాదని, సమస్య దేశ వనరులు అని పేర్కొన్నారు. మదురో కిడ్నాప్, సైనిక దురాక్రమణకు ప్రతిస్పందనగా ప్రపంచ దేశాలు పంపిన సంఘీభావ సందేశాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వెనిజులాలో శాంతికి హామీ బలీవియా విప్లవమేనని అన్నారు. నేడు వెనిజులాపై అమెరికా జరిపిన దాడి, ఎక్కడైనా, ఎప్పుడైనా జరగవచ్చని అన్నారు.

# అంతరిక్ష కేంద్రంలో మెడికల్ ఎమర్జెన్సీ.. వ్యోమగామికి అనారోగ్య సమస్య..!

**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో (ఐఎస్ఎస్) మెడికల్ ఎమర్జెన్సీ తలెత్తింది. ఓ వ్యోమగామికి అనారోగ్య సమస్య రావడంతో షెడ్యూల్ చేసిన స్పేస్‌వాక్‌ను నాసా (జనవరి) నిరవధికంగా వాయిదా వేసింది. ఆ వ్యోమగామిని సాధ్యమైనంత త్వరగా భూమ్మీదకు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేపట్టింది. అసలేం జరిగిందంటే..? ఈ ఏడాది తొలి స్పేస్‌వాక్‌ను నాసా ఇటీవల ప్రకటించింది. జనవరి 8న (అమెరికా కాలమానం ప్రకారం) వ్యోమగాములు మైక్ ఫిన్కే, జెనా కార్డ్‌మన్ 6.5 గంటల పాటు స్పేస్‌వాక్ చేయనున్నట్లు వెల్లడించింది. అయితే, చివరి నిమిషంలో దీన్ని నాసా నిలిపివేసింది. క్రూ-11 మిషన్‌లో వెళ్లిన ఓ వ్యోమగామికి మెడికల్ ఎమర్జెన్సీ తలెత్తడంతో స్పేస్‌వాక్‌ను నిరవధికంగా వాయిదా వేసినట్లు ప్రకటించింది. అయితే, గోప్యతా కారణాలు, ప్రోటోకాల్ దృష్ట్యా ఆ వ్యోమ గామి పేరు, వైద్య కారణాలను నాసా బయటపెట్టలేదు.ఐబీటీ మద్రాస్‌లో పరమ్ రుద్ర సూపర్ కంప్యూటింగ్ సిస్టమ్‌వాస్తవానికి క్రూ-11 మిషన్‌లో నలుగురు వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. వీరిలో మైక్ ఫిన్కే, జెనా కార్డ్‌మన్ కూడా ఉన్నారు. ఈ వైద్య సమస్య తీవ్రమే అయినప్పటికీ.. వ్యోమగామి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు నాసా వెల్లడించింది. తాజా పరిణామాల నేపథ్యంలో నెల రోజుల ముందుగానే ఈ క్రూ-11 మిషన్ వ్యోమగాములను తిరిగి భూమ్మీదకు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలిపింది. ఇలా షెడ్యూల్ సమయానికంటే ఒ ముందుగానే ఈ మిషన్‌ను ముగించడం ఐఎస్ఎస్ 25 ఏళ్ల చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం.నిజానికి ఈ నెలలో రెండుసార్లు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో స్పేస్‌వాక్ నిర్వహించాలని నాసా ప్రణాళికలు చేపట్టింది. జనవరి 8వ తేదీతో పాటు 15న వీటిని నిర్వహిస్తామని ప్రకటించింది. ఇప్పుడు తొలి స్పేస్‌వాక్ వాయిదా పడటంతో రెండో షెడ్యూల్ పైనా ప్రభావం పడే అవకాశం కన్పిస్తోంది. ఇదిలా ఉండగా.. అంతరిక్ష కేంద్రంలో వైద్య సమస్యలు తలెత్తడం చాలా అరుదు. గతంలో మైక్రోగ్రావిటీ కారణంగా వ్యోమగాముల్లో రక్తసరఫరా సరిగా లేకపోవడం, రక్తం గడ్డ కట్టడం వంటి సమస్యలు వచ్చినట్లు సమాచారం. అయితే, ఆ కేసులను కూడా నాసా బయటకు వెల్లడించలేదు.

# తెలుగు సినీ రంగ ఆణిముత్యం ముక్కామల

**హైదరాబాద్ పెన్ పవర్:** ముక్కామల కృష్ణమూర్తి తెలుగు సినిమా రంగంలో సుస్థిరమైన ముద్ర వేశారు. ఆయన కథనాలు, పాత్రలు, దర్శకత్వం, రచనలతో తెలుగు సినిమా రంగాన్ని విస్తృతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేశారు. నటుడిగా మాత్రమే కాకుండా రచయితగా, దర్శకుడిగా, నిర్మాతగా కూడా ఆయన తన ప్రతిభను చాటారు. 1950, 1960 దశకాల్లో తెలుగు చిత్ర పరిశ్రమలో ఆయన పేరు వెలుగొందింది.

ప్రారంభ జీవితంముక్కామల కృష్ణమూర్తి ఆంధ్ర ప్రదేశ్‌లో1920 ఫిబ్రవరి 28న గుంటూరు జిల్లా గురజాలలో జన్మించారు.

వృత్తిరీత్యా న్యాయవాది అయినప్పటికీ, చిన్నతనం లోనే కళలపై ఆసక్తి కలిగి రంగస్థల నటుడిగా మంచి పేరు సంపాదించారు. ఆయన నటనలో సహజత్వం, భావోద్వేగాల ప్రదర్శన ప్రేక్షకులను మెప్పించేవి. రంగస్థల అనుభవం ఆయనకు సినిమా రంగంలో ఉపయోగ పడింది.సినీ జీవితం:ముక్కామల కృష్ణమూర్తి 1950లలో తెలుగు సినిమా రంగంలో ప్రవేశించారు. అప్పటి తెలుగు సినిమాలు భక్తి, చారిత్రక, జానపద కథల ఆధారంగా సాగేవి. ఈ తరహా సినిమాల్లో ఆయన పాత్రలు అత్యంత గుర్తింపు పొందాయి.

ముఖ్య చిత్రాలు...జగదేక వీరుని కథ, శ్రీకృష్ణ పాండవీయం, ఉమాచండి గౌరి శంకరుల కథ, లైలా మజ్ను (ఈ సినిమాలో భానుమతి తండ్రిగా నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు), మాయాబజార్ వంటి చిత్రాల్లో ఆయన విలక్షణమైన పాత్రలను పోషించి ప్రేక్షకుల హృదయాలను గెలుచు కున్నారు.దర్శకుడు, రచయితగా ....ముక్కామల నటనకే పరిమితం కాకుండా రచయితగాను దర్శకుడిగా తన ప్రతిభను చాటారు.దర్శకత్వం: ఆయన దర్శకత్వం వహించిన "మరదలు పెళ్లి" , "ముష్యశృంగ" వంటి చిత్రాలు ప్రేక్షకుల ప్రశంసలు పొందాయి. రచన: కథలు రాయడం ఆయనకు ప్రత్యేకమైన అభిరుచి. ఆయన రాసిన కథలు నాటకీయతతో, భావోద్వేగాలతో నిండి ఉండేవి.సహజత్వానికి ప్రాముఖ్యత:ముక్కామల నటనలో సహజత్వానికి ప్రధాన ప్రాధాన్యత వుంది. విలన్ పాత్రలు, రాజకీయ నాయకుల పాత్రలు, కుటుంబ పెద్దల పాత్రల్లో ఆయన స్వాభావిక దాయకంగా నిలిచారు. ఆయన నటనలో భావోద్వేగాల ప్రదర్శన ప్రేక్షకులను చలింపచేసేది.ఇతర భాషల్లో కృషి:తెలుగు చిత్రాలకే పరిమితం కాకుండా తమిళ, కన్నడ భాషా చిత్రాల్లో కూడా నటించారు. వివిధ భాషల్లో తన ప్రతిభను చాటుతూ దక్షిణాది సినిమా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందారు.వ్యక్తిగత ఆసక్తులు:ముక్కామల కేవలం సినిమాలకే పరిమితం కాకుండా కళల పట్ల విస్తృతమైన ఒ ఆసక్తి కలిగి ఉండేవారు. ఫోటోగ్రఫీ, పెయింటింగ్, మరియు నాటకరంగం ఆయనకు ప్రత్యేకమైన హాబీలు. నూతన నటీ నటులకు సహకారం అందించడంలో ఆయన ముందుండేవారు. ముక్కామల వారసత్వం:ముక్కామల కృష్ణమూర్తి 1987 జనవరి 10న చివరి శ్వాస విడిచారు. ఆయన చేసిన కృషి తెలుగు సినీ రంగానికి చిరస్మరణీయం. ఆయన నటన, రచన, దర్శకత్వం ఇప్పటికీ ప్రేక్షకుల గుండెల్లో జీవిస్తోంది.ముక్కామల కృష్ణమూర్తి తెలుగు సినిమా రంగానికి చేసిన సేవలు అద్భుతమైనవి. ఆయన ప్రతిభ, సినీ రంగానికి తన జీవితాన్ని అంకితం చేసిన తపన, నేటి తెలుగు సినిమా అభివృద్ధికి పునాది వేసిన గొప్ప వ్యక్తిగా గుర్తించ బడతారు. ఈయన అందించిన స్ఫూర్తి, వారసత్వం సినిమాపై మక్కువ ఉన్న ప్రతి కళాకారుడికి ఆదర్శంగా నిలుస్తాయి.

# విశ్వ విపణిలో హిందీ ప్రభ: మూడవ అతిపెద్ద భాష నుండి కృత్రిమ మేధ వరకు!

**హైదరాబాద్ పెన్ పవర్:** మొదటి 'ప్రపంచ హిందీ సమావేశం' నాగ్‌పూర్‌లో 10 జనవరి 1975న జరిగింది. ఈ ముఖ్యమైన సంఘటనను గుర్తుచేసుకు నేందుకు, భారత ప్రభుత్వం 2006 నుండి ప్రతి సంవత్సరం జనవరి 10న 'ప్రపంచ హిందీ దినోత్సవం'ను నిర్వహించాలని నిర్ణయించింది. ఇది ప్రపంచ వేదికలలో హిందీ భాషను ప్రోత్సహించడానికి, గౌరవించడానికి ఉద్దేశించబడింది. ఈ రోజు హిందీ యొక్క సాంస్కృతిక, భాషా ప్రాముఖ్యతను కూడా నొక్కి చెబుతుంది. ఇది ఇంగ్లీష్, మాండరిన్ చైనీస్ తర్వాత ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషలలో 3వది. గొప్ప సాంస్కృతిక వారసత్వం గురించి అవగాహన కల్పించడానికి, విద్య, పాలన మరియు మీడియాతో సహా వివిధ రంగాలలో దాని వాడకాన్ని ప్రోత్సహించడానికి ఈ వేడుకలు ఉపయోగించవచ్చు. ఈ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా హిందీ మాట్లాడే సమాజాల మధ్య ఐక్యతను పెంపొందించగలవు. ప్రపంచ హిందీ దివస్-2026 యొక్క ఇతివృత్తంగా "హిందీ: సాంప్రదాయ విజ్ఞానం నుంచి కృత్రిమ మేధ వరకు" అనబడే థీమ్ ఈ డిజిటల్ యుగంలో హిందీ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది, సాంకేతిక ప్రపంచ ప్రేక్షకులకు దాని పరిధిని ఎలా విస్తరించిందో చూపిస్తుంది.అత్యధికంగా మాట్లాడే 3వ ప్రపంచ భాష - హిందీ: ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషలు ఇంగ్లీష్ (1,456 మిలియన్లు), మాండరిన్ చైనీస్ (1,138 మిలియన్లు), హిందీ (610 మిలియన్లు) స్పానిష్ (559 మిలియన్లు), ఫ్రెంచ్ (309 మిలియన్లు), అరబిక్ (274 మిలియన్లు), బెంగాలీ (273 మిలియన్లు) మరియు రష్యన్ (255 మిలియన్లు). ఇండో-యూరోపియన్ భాషా కుటుంబంలో ఇండో-ఆర్యన్ సమూహంలో సభ్యురైనా హిందీ భాష, దక్షిణాఫ్రికా, మారిషస్, యెమెన్, ఫిజీ, అమెరికా, ఉగాండాలో కూడా హిందీ మాట్లాడే ముఖ్యమైన సంఘాలు కనిపిస్తాయి. హిందీ భాష దేవనాగరి లిపిలో వ్రాయబడింది, సంస్కృతం ద్వారా బలంగా ప్రభావితమైంది.

హిందీ భాష భారతదేశంలో అత్యధికంగా మాట్లాడే భాషగా విస్తృతంగా గుర్తించబడింది. ముఖ్యంగా ఉత్తర భారతదేశం యొక్క ప్రధాన భాషగా పరిగణించబడుతుంది. ప్రపంచంలోని దాదాపు 4.46 శాతం మంది ప్రజలు హిందీ మాట్లాడతారు. హిందీలో దాదాపు 16 మాండలికాలు, భారతదేశంలో దాదాపు 528 మిలియన్ల మంది స్థానికంగా మాట్లాడే ప్రజలు ఉన్నారు, ఇది భారతదేశ మొత్తం జనాభాలో 43 శాతం అని గమనించాలి. ప్రపంచ హిందీ దినోత్సవాన్ని నిర్వహించడంలో ప్రధాన ఉద్దేశ్యాలు ప్రపంచవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు, సాంస్కృతిక పరిరక్షణ, విద్యా ప్రోత్సాహం, అంతర్జాతీయ ఐక్యత అని తెలుసుకోవాలి.

# ఐఐటీ మద్రాస్‌లో పరమ్ రుద్ర సూపర్ కంప్యూటింగ్ సిస్టమ్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐఐటీ మద్రాస్‌లో స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 3.1 పెటాఫ్లాప్ పరమ్ రుద్ర సూపర్ కంప్యూటింగ్ సిస్టమ్ అందుబాటులోకి వచ్చింది. సీ-డాక్ రుద్ర సిరీస్ సర్వర్లతో దేశంలో తయారైన ఈ వ్యవస్థ ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌పై నడుస్తుందని ఐఐటీ మద్రాస్ గురువారం ప్రకటనలో పేర్కొంది. ఏరోస్పేస్, మెటీరియల్స్, క్లైమేట్ మోడలింగ్, డ్రగ్ డిస్కవరీ వంటి రంగాల్లో ప్రపంచ స్థాయిలో పోటీ పడేందుకు కూడా వీలుగా ఉండనుందని పేర్కొంది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ కార్యదర్శి ఎస్.కృష్ణన్ ఇటీవల ఈ సూపర్ కంప్యూటింగ్ సిస్టమ్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 'పరమ్ శక్తి' పేరిట ప్రారంభమైన అధునాతన వ్యవస్థను పరిశోధకులు ఉపయోగించుకోవచ్చన్నారు. ప్రారంభోత్సవంలో ఐఐటీ మద్రాస్ డైరెక్టర్, ఆచార్యులు వి.కామకోటి, సీ-డాక్ డైరెక్టర్ ఇ.మగేష్, ఐఐటీ మద్రాస్ కంప్యూటర్ సెంటర్ ఛైర్మన్, ఆచార్యులు జి.ఫణికుమార్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టే కొత్త టెక్నాలజీ: గడ్కరీ

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం సరికొత్త సాంకేతికతను అందుబాటులోకి తీసుకురానుంది. వాహనాలు ఒకదానితో ఒకటి మాట్లాడుకునే విప్లవాత్మక కమ్యూనికేషన్ వ్యవస్థను త్వరలో తప్పనిసరి చేయనున్నట్లు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. న్యూఢిల్లీలో జరిగిన ట్రాన్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.

టెక్నాలజీ ద్వారా వాహనాలు వైర్‌లెస్‌గా సమాచారాన్ని మార్చుకుంటాయి. సమీపంలోని వాహనం ఎంత వేగంతో వస్తోంది? ఎక్కడ ఉంది? సడెన్ బ్రేక్ వేసిందా? వంటి వివరాలను డ్రైవర్‌కు ముందుగానే తెలియజేస్తాయి. దీనివల్ల బ్లైండ్ స్పాట్లలో ఉన్న వాహనాలను కూడా గుర్తించి ప్రమాదాలను నివారించవచ్చు. ఈ పరికరం ధర రూ. 5,000 నుండి రూ. 7,000 వరకు ఉండవచ్చని అంచనా.

స్పెక్ట్రమ్ లక్ష్యాలు:ఈ వ్యవస్థ కోసం టెలికాం శాఖ ఉచితంగా స్పెక్ట్రమ్‌ను కేటాయించడానికి అంగీకరించినట్లు గడ్కరీ (జితిటితిని ఉజీటిఎజీతీ) తెలిపారు. దేశంలో ఏటా లక్షలాది మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని, 2030 నాటికి ఈ మరణాలను 50 శాతం తగ్గించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అలాగే, స్లీపర్ బస్సుల తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రమాద బాధితులకు దేశవ్యాప్తంగా రూ. 1.5 లక్షల వరకు ఉచిత క్యాష్‌లెస్ చికిత్స అందించే పథకాన్ని కూడా అమలు చేయనున్నట్లు తెలిపారు.

## భారత్‌కు మరో షాక్ ఇవ్వబోతున్న ట్రంప్..

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్‌కు మరో భారీ షాక్ ఇచ్చేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (అనినిజీశ్రీట ఎతీబీఎజా) రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. రష్యా నుండి చమురు, యురేనియం కొనుగోలు చేస్తూ, పరోక్షంగా ఉక్రెయిన్ యుద్ధానికి నిధులు సమకూరుస్తున్న దేశాలపై కొరడా ఝులిపించేందుకు అమెరికా కొత్త చట్టాన్ని తీసుకురాబోతోంది. 'గ్రాహమ్-బ్లూమెంథల్ ఆంక్షల బిల్లు'గా పేరు పెట్టిన ఈ ప్రతిపాదిత చట్టం ప్రకారం.. రష్యాతో వాణిజ్యం నడిపే దేశాలపై ఏకంగా 500 శాతం వరకు సుంకాలు విధించే విశేష అధికారం అమెరికా అధ్యక్షుడికి లభిస్తుంది. ఈ బిల్లుపై ట్రంప్ సానుకూలంగా స్పందించారని రిపబ్లికన్ సెనేటర్ లిండ్సే గ్రాహమ్ వెల్లడించారు. పుతిన్ ప్రభుత్వాన్ని ఆర్థికంగా దెబ్బతీయడం ద్వారా యుద్ధాన్ని ముగించాలన్నది దీని ప్రధాన ఉద్దేశం అని చెప్పారు. వైట్‌హౌస్‌లో ట్రంప్‌తో భేటీ అనంతరం గ్రాహమ్ మాట్లాడుతూ.. "శాంతి కోసం ఉక్రెయిన్ త్యాగాలు చేస్తోంది, కానీ రష్యా కేవలం మాటలు చెబుతూ.. అమాయకులను చంపుతోంది. అందుకే ఈ బిల్లు ఇప్పుడు చాలా అవసరం" అని అన్నారు. అయితే సెనేట్‌లో ప్రభుత్వ ఫండింగ్ ప్యాకేజీపై చర్చలు, త్వరలో రానున్న మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ డే సెలవు కారణంగా.. ఈ బిల్లుపై ఓటింగ్ జరగడానికి కనీసం మూడు వారాల సమయం పట్టవచ్చని సమాచారం.

భారత్‌పైనే పెను ప్రభావం?

ఈ బిల్లు కనుక చట్టరూపం దాలిస్తే భారత్‌పై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రష్యా చమురును చైనా, బ్రెజిల్, ఐరోపా దేశాలు కూడా కొంటున్నప్పటికీ.. చైనాతో వాణిజ్య యుద్ధం భయంతో ట్రంప్ అక్కడ ఆంక్షల విషయంలో ఆచితూచి వ్యవహరించే ఛాన్స్ ఉంది. ఇక వెనిజులా పరిణామాల రీత్యా బ్రెజిల్ కూడా రష్యా డీల్స్ నుంచి తప్పుకునే అవకాశం ఉంది. దీంతో రష్యా చమురును భారీగా దిగుమతి చేసుకుంటున్న భారత్.. ఈ కొత్త 500 శాతం సుంకాలకు ప్రధాన టార్గెట్‌గా మారే అవకాశం ఉందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# నెలాఖరులో పబ్లిక్ ఇష్యూకు యాక్సియమ్ గ్యాస్ ఇంజనీరింగ్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఫ్రైమ్ ఫ్యూల్ బ్రాండ్‌తో ఆటో ఎల్పీజీ గ్యాస్‌ను విక్రయించే యాక్సియమ్ గ్యాస్ ఇంజనీరింగ్ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు రానున్నట్టు తెలిపింది. జనవరి చివరి వారంలో ఇష్యూకు వచ్చే అవకాశం ఉందని ఆ సంస్థ ప్రమోటర్ ఎంఎస్ బనాని వెల్లడించారు. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బనాని మాట్లాడుతూ.. ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.40–45 కోట్ల నిధులు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందుకోసం ఒక్కోటి రూ.5ముఖ విలువ కలిగిన 94,92,000 వరకు కొత్త ఈక్విటీ షేర్ల జారీ చేయనున్నామన్నారు. ఫ్రైమ్ ఫ్యుయల్ బ్రాండ్ కింద ప్రస్తుతం తెలంగాణలో 11, మహారాష్ట్రలో 8, కర్నాటకలో 2 చొప్పున ఆటో ఎల్పీజీ డిస్పెన్సింగ్ స్టేషన్లను కలిగి ఉన్నామని చెప్పారు.హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తోన్న తమ సంస్థ ఐపిఓ నిధులలో రూ.27 కోట్లను మూలధన వ్యయ అవసరాలు, విస్తరణ కోసం, రూ.7 కోట్లను కంపెనీ తీసుకున్న కొన్ని బకాయి రుణాలను పాక్షకంగా ముందస్తు చెల్లింపు లేదా తిరిగి చెల్లించడం కోసం ఉపయోగించాలని భావిస్తోందన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరం 2024–25లో తమ సంస్థ రూ.89.83 కోట్ల రెవెన్యూ ఆర్జించడం ద్వారా రూ.7.74 కోట్ల లాభాలను సాధించిందన్నారు. ఇంతక్రితం ఏడాది రూ.74.53 కోట్ల రెవెన్యూ.. రూ.5.74 కోట్ల లాభాలను నమోదు చేసిందన్నారు.

# ‘నెస్లే’ ఉత్పత్తులు వెనక్కి

## శిశు పౌష్టికాహార ప్రోడక్ట్స్‌లో హానికర పదార్థాలు ఉండొచ్చన్న అనుమానంతోనే..

### తన అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడించిన కంపెనీ




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రముఖ ఆహార–పానీయాల సంస్థ నెస్లే కీలక నిర్ణయం తీసుకుంది. తమ కంపెనీకి చెందిన కొన్ని శిశుపౌష్టికాహార ఉత్పత్తుల్లో హానికర పదార్థాలు ఉండొచ్చని గుర్తించిన నేపథ్యంలో వాటిని ప్రపంచ మార్కెట్ నుంచి వెనక్కి తీసుకుంది. మొత్తం 37 దేశాల నుంచి వీటిని వెనక్కి రప్పిస్తున్నది. అయితే ఈ జాబితాలో భారత్ పేరు లేదు. ఈ మేరకు నెస్లే ఒక ప్రకటన చేసింది. ఈ ప్రకటన ప్రకారం.. ఎస్ఎంఏ ఇన్ఫాంట్ ఫార్ములా, ఫాలో–ఆన్ ఫార్ములాలోని కొన్ని బ్యాచ్‌లు శిశువులకు సురక్షితం కావు. ఈ ఉత్పత్తుల్లో సెర్యూలైడ్ అనే హానికరమైన టాక్సిన్ ఉండే అవకాశమున్నదని గుర్తించడంతో ఈ రీకాల్‌ను ప్రారంభించామని వివరించింది. ఈ సమాచారాన్ని నెస్లే తన అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడించింది.సెర్యూలైడ్‌కు గురైతే వికారం, వాంతులు వంటి ఆరోగ్య సమస్యలు కలగవచ్చని కొన్ని నివేదికలు చెప్తున్నాయి. అయితే ఇప్పటి వరకు ఈ ఉత్పత్తులు వాడిన వినియోగదారుల్లో ఎలాంటి ప్రతికూల ప్రభావాలూ నమోదు కాలేదని నెస్లే స్పష్టం చేసింది. ఇది కేవలం ముందస్తు జాగ్రత్త చర్యగా తీసుకున్న నిర్ణయమని వివరించింది. కాగా నెస్లే తాజా రీకాల్‌తో దాదాపు 10 ఫ్యాక్టరీల్లో తయారైన 800కు పైగా ఉత్పత్తులను ప్రభావితం చేస్తోంది. యూరప్, ఆసియా, అమెరికాలలో ఉన్న 37 దేశాలలో ఈ ఉత్పత్తులను మార్కెట్ల నుంచి ఉపసంహరించా లని నెస్లే ఆదేశించింది. ఆసియాలో ప్రస్తుతం హాంకాంగ్ మాత్రమే ఈ జాబితాలో ఉన్నది. భారత్ మాత్రం ఈ జాబితాలో లేదు. అయితే దర్యాప్తు కొనసాగుతున్నదనీ, ఈ జాబితాను నవీకరిస్తామని కంపెనీ తెలిపింది.

# భారత్ కోకింగ్ కోల్ ఐపీఓ.

## . నిమిషాల్లోనే సబ్‌స్క్రిప్షన్ పూర్తి!




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రభుత్వరంగ దిగ్గజం కోల్ ఇండియా అనుబంధ సంస్థ భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకు అనూహ్య స్పందన లభించింది. శుక్రవారం సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమైన కొన్ని నిమిషాల్లోనే పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. ఎన్ఎస్ఈ డేటా ప్రకారం.. మధ్యాహ్నం 11.15 గంటల సమయానికి 34,69,46,500 (34 కోట్ల) షేర్లకు గానూ 84,15,46,800 (84 కోట్ల) షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. అంటే 2.43 రెట్లు స్పందన లభించింది.కేటగిరీ వారీగా చూసినప్పుడు.. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 3.79 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అయ్యింది. రిటైల్ ఇన్వెస్టర్ల పోర్షన్ 3.35 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యింది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషన్ బయ్యర్ల కోటా 1 శాతం సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.273 కోట్లు సమీకరించినట్లు భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ గురువారం వెల్లడించింది. పబ్లిక్ ఇష్యూ ద్వారా మొత్తం రూ.1,071 కోట్లు సమీకరించనుంది. జనవరి 13న సబ్‌స్క్రిప్షన్ ముగియనుంది. ధరల శ్రేణిని రూ.21–23గా కంపెనీ నిర్ణయించింది.విమాన తయారీలోకి అదానీ గ్రూప్!1972లో భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ కంపెనీ ఏర్పాటైంది. జారియా (ఝార్ఖండ్), రాణిగంజ్ (పశ్చిమ బెంగాల్)లోని కోల్ మైన్స్ నుంచి కోకింగ్ కోల్‌ను సరఫరా చేస్తోంది. కోల్ ఇండియా వాల్యూ అన్‌లాక్‌లో భాగంగా అనుబంధ సంస్థలో వాటాలను ప్రభుత్వం విక్రయం చేపట్టింది. పబ్లిక్ ఇష్యూ ద్వారా పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా జరుగుతోంది. కోల్ ఇండియా 46.57 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయిస్తోంది. జనవరి 16న బీఎస్ఈ, ఎన్ఎస్ఈలో కంపెనీ షేర్లు లిస్ట్ కానున్నాయి.

# ఒక ఛార్జింగ్‌తో 810 కి.మీ.



**హైదరాబాద్ పెన్ పవర్:** వోల్వో కార్స్ సంస్థ, సరికొత్త మధ్యశ్రేణి విద్యుత్తు స్పోర్ట్స్ వినియోగ వాహనం (ఎస్‌యూవీ) ఈఎక్స్ 60ని ఆవిష్కరించింది. ఈ కారు బ్యాటరీని పూర్తిగా ఛార్జింగ్ చేస్తే 810 కిలోమీటర్లు (503 మైళ్లు) ప్రయాణించొచ్చని సంస్థ పేర్కొంది. 10 నిముషాల ఛార్జింగుతోనే 340 కి.మీ.వరకు దూసుకెళ్లొచ్చనీ తెలిపింది. ఆల్‌వీల్ డ్రైవ్ మోడ్‌లోనూ ఒక పూర్తి ఛార్జింగుతో 600 కిలోమీటర్ల వరకు ప్రయాణించొచ్చు. ‘ఛార్జింగ్ మౌలిక వసతుల కొరత వల్లే ఆసక్తి ఉన్నా, విద్యుత్తు కార్లు కొనేందుకు కొందరు ముందుకు రావడం లేదు. ఈ భయాలన్నీ దూరం చేసేలా ఈఎక్స్ 60 ఉంటుంద’ని వోల్వో ఈఎక్స్ 60 కార్యక్రమ అధిపతి అఖిల్ కృష్ణన్ తెలిపారు. ఈనెల 21న కారు ధర, ఇతర వివరాలు వెల్లడిస్తారు.

# దలాల్ స్ట్రీట్‌కు యూఎస్ టారిఫ్‌ల దడ



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశీయ స్టాక్ మార్కెట్‌లు వరుసగా నాలుగో రోజూ భారీ నష్టాలను చవి చూశాయి. భారత్, చైనా వంటి దేశాలపై 500 శాతం సుంకాలు విధించేందుకు ఉద్దేశించిన బిల్లుకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆమోదం తెలిపారనే రిపోర్టులు దలాల్ స్ట్రీట్‌ను దారుణంగా పడిపోయేలా చేశాయి. మరోవైపు వెనిజులాపై యూఎస్ ఉగ్రదాడి మరిన్ని భౌగోళిక ఆందోళనలకు దారి తీయొచ్చనే మదుపర్ల అంచనాలు ముంచాయి. దీనికితోడు విదేశీ మదుపర్ల అమ్మకాలు మరింత ఒత్తిడిని పెంచాయి. ఈ పరిణామాల మధ్య ఇటీవల ఎప్పుడూ లేని విధంగా గురువారం భారత మార్కెట్లు కుప్పకూలాయి. ఒక్క పూటలో మదుపర్ల సంపద రూ.8 లక్షల కోట్లు పైగా హరించుకుపోయింది. బీఎస్ఈ సెన్సెక్స్ ఉదయం 84,778 నష్టాల్లో ప్రారంభం కాగా.. ఏ దశలోనూ కోలుకోకపోగా రోజంతా అమ్మకాల ఒత్తిడిని చవి చూసింది. ఇంట్రాడేలో 84,110 కనిష్టానికి పడిపోయింది. తుదకు 780.18 పాయింట్లు లేదా 0.92 శాతం పతనమై 84,180.96కు దిగజారింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 263.9 పాయింట్లు లేదా 1.01 శాతం నష్టంతో 25,876.85కు పరిమితమయ్యింది.2025 డిసెంబర్ 8 తర్వాత మార్కెట్లు అత్యధికంగా పడిపోవడం ఇదే తొలిసారి. గడిచిన నాలుగు సెషన్లలో సెన్సెక్స్ మొత్తంగా 1600 పాయింట్లు, నిఫ్టీ 470 పాయింట్ల చొప్పున క్షీణించాయి. నిఫ్టీలో మిడ్ క్యాప్ 1.96 శాతం, స్మాల్ క్యాప్ 1.99 శాతం చొప్పున పతనమయ్యాయి. అన్ని రంగాల సూచీలు ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. లోహ సూచీ అత్యధికంగా 3 శాతం కోల్పోగా.. ఆయిల్ అండ్ గ్యాస్ 2.8 శాతం, పీఎస్‌యూ బ్యాంకింగ్ 2 శాతం, ఐటీ 1.9 శాతం చొప్పున కుదేలాయ్యాయి. ఒక్క సెషన్‌లోనే మదుపర్ల సంపద రూ.8.1 లక్షల కోట్లు తుడుచుకు పెట్టుకుపోవడంతో. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.480 లక్షల కోట్ల నుంచి రూ.472 లక్షల కోట్లకు పడిపోయింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటెర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, బీఈఎల్ మినహా మిగిలిన అన్ని స్టాక్స్ నేల చూపులు చూశాయి. హిందాల్కో ఇండస్ట్రీస్ 3.78 శాతం, జియో ఫైనాన్సియల్ 3.57 శాతం, ఓఎన్‌జీసీ 3.29 శాతం చొప్పున అత్యధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. బీఎస్ఈలో 4,367 స్టాక్స్ ట్రేడింగ్ కాగా.. 1,039 సూచీలు రాణించగా.. 3,158 స్టాక్స్ పతనమయ్యాయి. మరో 170 స్టాక్స్ యథాతథంగా నమోదయ్యాయి.ప్రతికూలాంశాలు..రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలపై 500 శాతం వరకు అదనపు సుంకాలు విధించడానికి వీలుగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ‘శాంక్షనింగ్ ఆఫ్ రష్యా యాక్ట్ 2025’ అనే బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇది భారత ఎగుమతిదారులు, ఇన్వెస్టర్లలో తీవ్ర ఆందోళన కలిగించింది. వెనిజులా అధ్యక్షుడు మదురోను అమెరికా దుర్మార్గంగా అరెస్ట్ చేయడం అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలను పెంచింది. ఈ వ్యవహారంపై వెనిజులాకు రష్యా, చైనా సహా పలు లాటిన్ అమెరికా దేశాలు మద్దతును ఇవ్వడంతో పరిస్థితులు మరింత తీవ్రతరం కావొచ్చనే ఆందోళనలు ఇన్వెస్టర్లలో పెరిగాయి.దేశీయంగా దిగ్గజ సూచీలు రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ షేర్లు ఈ వారంలో 4 శాతం వరకు నష్టపోయాయి. ఇండెక్స్‌లో వీటి వాటా ఎక్కువ కావడంతో, ఈ షేర్ల పతనం మొత్తం మార్కెట్‌లను ఒత్తిడికి గురి చేశాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు భారత స్టాక్ మార్కెట్ల నుండి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు. జనవరి నెలలో ఇప్పటివరకు సుమారు 694 మిలియన్ డాలర్ల విలువైన షేర్లను విక్రయించారు. భారత జిడిపి 2025–26లో 7.4 శాతం పెరగొచ్చనే అంచనాలు వేసినప్పటికీ.. ద్వితీయార్థంలో ఇది 6.9 శాతానికి పడిపోవచ్చనే రేటింగ్ ఏజెన్సీ అంచనాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. అంతర్జాతీయంగా జపాన్, చైనా, అమెరికా మార్కెట్లు బలహీనంగా ట్రేడింగ్ కావడం భారత మార్కెట్లను ఒత్తిడికి గురి చేశాయి.

# ‘బేర్’మన్న రూ.7.69 లక్షల కోట్లు

**హైదరాబాద్ పెన్ పవర్:** బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.7.69 లక్షల కోట్లు తగ్గి రూ.472.25 లక్షల కోట్ల (5.25 లక్షల కోట్ల డాలర్ల)కు పరిమితమైంది.మూడురోజులుగా నష్టపోతున్న మన సూచీలు, నాలుగోరోజు మరింత ఎరుపెక్కాయి. రష్యా నుంచి ముడిచమురు కొనుగోలు ఆపకపోతే, భారత ఉత్పత్తులపై 500% సుంకాలు విధించే బిల్లుకు ట్రంప్ ఆమోదం తెలపడమే ఇందుకు కారణం. ఫలితంగా మార్కెట్లపై బేర్ పట్టుబిగిసింది. సెన్సెక్స్, నిఫ్టీ సుమారు 1% నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూలతలు, విదేశీ సంస్థాగత మదుపర్ల (ఎఫ్ఐఐ) అమ్మకాలు ఆజ్యం పోశాయి. లోహ, చమురు– గ్యాస్, కమొడిటీ కంపెనీల షేర్లకు తీవ్ర అమ్మకాల ఒత్తిడి ఎదురైంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 7 పైసలు తగ్గి 89.94 వద్ద ముగిసింది. బ్రెంట్ ముడి చమురు 2.55% పెరిగి 61.49 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా మినహా మిగతావన్నీ నష్టాల్లోనే ముగిశాయి.

ఆద్యంతం నష్టాల్లోనే.. బీఎస్ఈ సెన్సెక్స్ 84,778.02 పాయింట్ల వద్ద నష్టాల్లో ఆరంభమయ్యింది. నష్టాలు క్రమంగా పెరిగి, ఒక దశలో సూచీ 84,110.10 పాయింట్లను తాకింది. చివరకు 780.18 పాయింట్ల నష్టంతో 84,180.96 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కీలక 26,000 స్థాయి దిగువకు వచ్చింది. ఈ సూచీ 263.90 పాయింట్లు కోల్పోయి 25,876.85 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 25,858.45 వద్ద కనిష్ఠాన్ని; 26,133.20 వద్ద గరిష్ఠాన్ని నమోదుచేసింది.

నాలుగే లాభాల్లో.. సెన్సెక్స్ 30 కంపెనీల షేర్లలో నాలుగే లాభాల్లో ముగిశాయి. ఎటర్నల్ 0.91%, ఐసీఐసీఐ బ్యాంక్ 0.48%, బజాజ్ ఫైనాన్స్ 0.29%, బీఈఎల్ 0.01% చొప్పున లాభపడ్డాయి. టెక్ మహీంద్రా 2.94%, టీసీఎస్ 2.74%, టాటా స్టీల్ 1.93%, ట్రెంట్ 1.15%, పవర్ గ్రిడ్ 1.74%, ఇన్ఫోసిస్ 1.57%, ఎన్టీపీసీ 1.38% డీలాపడ్డాయి.

రిలయన్స్ షేరుకు 4 రోజుల్లో 8% నష్టంరిలయన్స్ ఇండస్ట్రీస్ షేరుకు గురువారమూ నష్టాలు కొనసాగాయి. బీఎస్ఈలో ఈ సంస్థ షేరు 2.25% నష్టపోయి రూ.1,470.30 వద్ద ముగిసింది. గత నాలుగు రోజుల్లో రిలయన్స్ షేరు మొత్తంగా 7.67% నష్టపోయింది. మార్కెట్ విలువ రూ.1,65,299.15 కోట్లు తగ్గి రూ.19,89,679.45 కోట్లకు పరిమితమైంది.

భారీ యంత్రపరికరాల షేర్లు డీలాప్రభుత్వ కాంట్రాక్టుల కోసం బిడ్ వేసే విషయంలో చైనా కంపెనీలపై ఉన్న ఆంక్షలను ఆర్థిక శాఖ ఎత్తివేసే అవకాశం ఉందంటూ వార్తలు రావడంతో, భెల్ సహా భారీ యంత్రపరికరాల రంగ కంపెనీల షేర్లు డీలాపడ్డాయి. చైనా సంస్థల నుంచి పోటీ ఎదురవుతుందనే ఆందోళనే ఇందుకు కారణం. బీఎస్ఈలో భెల్ 10.34%, ఏబీబీ ఇండియా 4.86%, సీమెన్స్ 3.97%, ఎల్అండ్‌టీ 3.35%, హిటాచీ ఎనర్జీ 5.88%, ఐనాక్స్ విండ్ 4.11%, సుజ్లాన్ ఎనర్జీ 3.7%, టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ 3.54% చొప్పున నష్టపోయాయి.ఎగుమతి ఆధారిత కంపెనీల షేర్లకు ‘సుంకాల’ సెగఅమెరికా 500% సుంకాల హెచ్చరికలతో, ఎగుమతి ఆధారిత కంపెనీల షేర్లకు అమ్మకాల ఒత్తిడి ఎదురైంది. గోకల్‌దాస్ ఎక్స్‌పోర్ట్స్ షేరు ఇంట్రాడేలో 13% కుదేలైనా, చివరకు 8.49% నష్టంతో ముగిసింది. ఈ కంపెనీ మొత్తం ఆదాయంలో అమెరికా వాటానే 60 శాతానికి పైగా ఉండటం ఇందుకు కారణం. కేపీఆర్ మిల్ 4.01%, పెరల్ గ్లోబల్ ఇండస్ట్రీస్ 7.9%, అపెక్స్ ఫ్రోజెన్ ఫుడ్స్ 8.01%, అవంతి ఫుడ్స్ 8.49% వరకు నష్టపోయాయి.

# సంపదలో 75% సమాజానికి ఇచ్చేస్తా



**హైదరాబాద్ పెన్ పవర్:** కుమారుడి హఠాన్మరణం వేళ వేదాంతా అగర్వాల్ పునరుద్ఘాటన వేదాంతా గ్రూప్ ఛైర్మన్ అనిల్ అగర్వాల్, తన సంపదలో 75% కంటే ఎక్కువ మొత్తాన్ని సమాజానికి విరాళంగా ఇస్తానని పునరుద్ఘాటించారు. అమెరికాలో ఆయన కుమారుడు అగ్నివేశ్ ఆకస్మిక మరణం తర్వాత సామాజిక మాధ్యమం ‘ఎక్స్’లో అనిల్ అగర్వాల్ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. భారత్ స్వయం సమృద్ధిపై తన కుమారుడు ఎంతో నమ్మకంతో ఉండేవారని అనిల్ గుర్తుచేసుకున్నారు. మన దేశానికి లోటు ఏమీ లేదని.. ఏ విషయంలోనూ వెనకబడి ఉండకూడదన్నది అగ్నివేశ్ అభిప్రాయంగా వెల్లడించారు. ‘దేశంలో ఏ బిడ్డ ఆకలితో నిద్రపోకూడదు. ఏ ఒక్కరికీ విద్య నిరాకరించరాదు. ప్రతి మహిళ సొంత కాళ్లపై నిలబడాలి. ప్రతి యువ భారతీయుడు అర్థవంతమైన పనిని పొందాలి అనే కలను మేము పంచుకునేవాళ్లం. మనం సంపాదించిన దానిలో 75% కంటే ఎక్కువ మొత్తాన్ని సమాజానికి తిరిగి ఇద్దామని అగ్నితో కలిసి వాగ్దానం చేశాను. నేను ఈ రోజు ఆ వాగ్దానాన్ని పునరుద్ఘాటిస్తున్నాను. మరింత సాధారణమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకున్నా’ అని అగర్వాల్ పేర్కొన్నారు. పలువురికి అందించిన సాయంతో, వారి అభ్యున్నతి రూపంలో అగ్నివేశ్ జీవించే ఉంటారన్నది తన ఆలోచనగా అనిల్ తెలిపారు. అగ్నివేశ్ మరణించిన రోజును తన జీవితంలో ‘చీకటి’ దినంగా ఆయన అభివర్ణించారు. స్కీయింగ్ ప్రమాదంలో గాయపడిన అగ్నివేశ్ న్యూయార్క్‌లోని మౌంట్ సినాయ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, ప్రమాదం నుంచి అతను బయటపడినట్లే భావించామని అనిల్ అగర్వాల్ వివరించారు. ఈ సమయంలో కార్డియాక్ అరెస్ట్ ఆయన ప్రాణాలను బలిగొందన్నారు. ‘బిడ్డలను కోల్పోయిన తల్లిదండ్రుల బాధను వర్ణించడానికి పదాలు లేవు, ఒక కొడుకు తన తండ్రి కంటే ముందే చనిపోకూడదు. ఈ నష్టాన్ని మేము ఇంకా జీర్ణించుకోలేకపోతున్నాం’ అని అనిల్ అగర్వాల్ వెల్లడించారు.

## అమెరికాకు ఏడీహెచ్‌డీ మాత్రలు: గ్రాన్యూల్స్




**హైదరాబాద్ పెన్ పవర్:** అటెన్షన్ డెఫిసిట్ హైపర్ యాక్టివిటీ డిజార్డర్ (ఏడీహెచ్‌డీ) చికిత్సలో ఉపయోగించే జనరిక్ యాంఫిటమైన్ ఎక్స్‌టెండెడ్ రిలీజ్ మాత్రలకు అమెరికా ఔషధ నియంత్రణ సంస్థ యూఎస్ఎఫ్‌డీఏ నుంచి తాత్కాలిక అనుమతులు దక్కినట్లు గ్రాన్యూల్స్ ఇండియా తెలిపింది. తన అనుబంధ సంస్థ గ్రాన్యూల్స్ ఫార్మాస్యూటికల్స్‌కు 180 రోజుల మార్కెటింగ్ ఎక్స్‌క్లూజివిటీ అర్హతను యూఎస్ఎఫ్‌డీఏ ఇచ్చిందని కంపెనీ గ్రాన్యూల్స్ ఇండియా సీఎండీ కృష్ణ ప్రసాద్ చిగురుపాటి తెలిపారు. 5 ఎంజీ, 10 ఎంజీ, 15 ఎంజీ, 20 ఎమ్‌జీ డోసు మాత్రలకు సంబంధించిన అబ్రివియేటెడ్ న్యూ డ్రగ్అప్లికేషన్ (ఏఎన్‌డీఏ)కు తాత్కాలిక ఆమోదం లభించినట్లు వివరించారు.

# విమాన తయారీలోకి అదానీ గ్రూప్!




**హైదరాబాద్ పెన్ పవర్:** బ్రెజిల్ విమాన తయారీ సంస్థ ఎంబ్రాయర్, మనదేశంలో విమానాల రూపకల్పనకు సన్నాహాలు చేస్తోంది. ఇందుకవసరమైన తుది అసెంబ్లీ లైన్ ఏర్పాటు చేయడం కోసం, అదానీ గ్రూప్‌తో ఎంబ్రాయర్, ప్రాథమిక ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. భారత విమాన రంగంలోని భారీ అవకాశాలను అందిపుచ్చుకోవడం కోసం ఎంబ్రాయర్ గత అక్టోబరులో దిల్లీలో తన కార్యాలయాన్ని నెలకొల్పింది. ఎంబ్రాయర్‌తో ఒప్పందం ద్వారా భారత్‌లో విమానాల తయారీ రంగంలోకి అదానీ గ్రూప్ అడుగుపెట్టినట్లయింది. ఫైనల్ అసెంబ్లీ లైన్ (ఎఫ్ఏఎల్) ఏర్పాటు నిమిత్తం ఎంబ్రాయర్‌తో ఇటీవలే అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ ఒప్పందం కుదుర్చుకున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అదానీ, ఎంబ్రాయర్‌ల నుంచి ఈ విషయంపై అధికారిక స్పందన రాలేదు. ‘విమానయాన రంగంలో అతితక్కువ ప్రతిఫలం లభించే మార్కెట్లలో భారత్ ఒకటి. ఇక్కడ నిర్వహణ ఖర్చులు ఎంత తక్కువగా ఉండి, అంత ఎక్కువమందిని చేరవేయగలిగితేనే మనుగడ ఉంటుంది. 146 మంది ప్రయాణించేందుకు అనువైన తమ ఈ195–ఈ2 విమానం ఈ విపణికి ఎంతో అనువైనద’ని ఎంబ్రాయర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాల్ విలరాన్ తెలిపారు.

# కడుపు క్యాన్సర్ లక్షణాలు..



**హైదరాబాద్ పెన్ పవర్:** చాలా మందిని వేధిస్తున్న అతి పెద్ద సమస్యల్లో క్యాన్సర్ ఒకటి. ప్రస్తుతం క్యాన్సర్ అనేది చాప కింద నీరులా వ్యాపిస్తుంది. రోజు రోజుకు క్యాన్సర్ కేసులు అనేవి విపరీతంగా పెరిగిపోతున్నాయి. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు చాలా మంది క్యాన్సర్ బారిన పడుతున్నారు. దీనికి ముఖ్యకారణం, తీసుకుంటున్న ఆహారం, జీవనశైలి. అయితే క్యాన్సర్‌లు అనేక రకాలు ఉన్నాయి. చాలా మందిని వేధిస్తున్న అతి పెద్ద సమస్యల్లో క్యాన్సర్ ఒకటి. ప్రస్తుతం క్యాన్సర్ అనేది చాప కింద నీరులా వ్యాపిస్తుంది. రోజు రోజుకు క్యాన్సర్ కేసులు అనేవి విపరీతంగా పెరిగిపోతున్నాయి. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు చాలా మంది క్యాన్సర్ బారిన పడుతున్నారు. దీనికి ముఖ్యకారణం, తీసుకుంటున్న ఆహారం, జీవనశైలి. అయితే క్యాన్సర్‌లు అనేక రకాలు ఉన్నాయి. కడుపు క్యాన్సర్, గ్యాస్ట్రిక్ క్యాన్సర్ అనేది చాలా సాధారణమైనది. దీనిని సైలెంట్ కిల్లర్ అని కూడా అంటారు. ఎందుకంటే ప్రాణం పోయే స్టేజ్ వరకు దీని లక్షణాలు అంతగా బయటపడవు. ముఖ్యంగా దీని లక్షణాలు సాధారణ కడుపు సమస్యల మాదిరిగా ఉండటం వలన చాలా మంది దీనిని విస్మరిస్తారు. ఇది చాలా ప్రమాదకరంగా మారుతుంది. అయితే ప్రస్తుతం ఈ రకమైన క్యాన్సర్ కేసులు రోజు రోజుకు విపరీతంగా పెరుగుతున్నాయంట. ఆకలి లేకపోవడం, విపరీతంగా బరువు తగ్గడం, ఎవరికైతే ఆకలి అనేది రోజు రోజుకు నశించిపోతుందో లేదా ఆకలి అనేది లేకుండా, విపరీతంగా బరువు తగ్గుతున్నారో వారు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలంట. ఎందుకంటే ఇది కడుపు క్యాన్సర్‌లో ప్రాథమిక లక్షణం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. అంతే కాకుండా కడుపు క్యాన్సర్ ఉన్నవారిలో మిగేటప్పుడు నొప్పి వంటి సమస్యలు ఎదురవుతాయంట. భోజనం చేసిన వెంటనే అజీర్ణం, గ్యాస్, గుండెల్లో మంట వంటి సమస్యలు వస్తే అస్సలే ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలంట. ఎందుకంటే చాలా మంది ఇలాంటి సమస్యలను లైట్ తీసుకుంటారు. కానీ ఇవి ఎక్కువ రోజుల పాటు ఇలానే కొనసాగితే, ఇది కడుపు క్యాన్సర్‌కు కారణం అవుతుందంట. అలాగే నిరంతరం వికారం, వాంతులు లేదా రక్తంతో కలిసిన వాంతులు కూడా కడుపు క్యాన్సర్ ప్రారంభ లక్షణాలేనంట.ఎవరికైతే పొత్తికడపు పై భాగంలో తరచూ నొప్పి, నాభిపై నొప్పి వస్తుందో వారు కూడా జాగ్రత్త పడాలంట. ఇది కూడా కడుపు క్యాన్సర్ లక్షణమే, అలాగే రక్తహీనత, నిరంతరం అలసట, బలహీనత , కొంచెం తిన్నా కడుపు నిండిన భావన కలగడం, కడుపు ఉబ్బరం, కడుపు బరువుగా అనిపించడం ఇవన్నీ కూడా కడుపు క్యాన్సర్ లక్షణాలేనంట.

# జ్ఞాపకశక్తి కావాలా? కొబ్బరిని ఓ పట్టుపట్టండి..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆరోగ్యం, బలం, జ్ఞాపకశక్తిని అందించే పదార్థాల్లో కొబ్బరి ముఖ్యమైనది. ముఖ్యంగా పచ్చి కొబ్బరి తింటే బోలెడు లాభాలున్నాయి. 100 గ్రాముల పచ్చికొబ్బరిలో 354 కెలొరీల శక్తి ఉంటుంది. పీచు, విటమిన్లు, అమైనో ఆమ్లాలు, క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్ లాంటి ఖనిజాలు ఇందులో. కొబ్బరి బోండాం నీళ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాగే ఇందులోని కొబ్బరి కూడా ఎన్నోరకాలుగా మేలు చేస్తుంది. నిజానికి, ఆరోగ్యం, బలం, జ్ఞాపకశక్తిని అందించే పదార్థాల్లో కొబ్బరి ముఖ్యమైనది. ముఖ్యంగా పచ్చి కొబ్బరి తింటే బోలెడు లాభాలున్నాయి. 100 గ్రాముల పచ్చికొబ్బరిలో 354 కెలొరీల శక్తి ఉంటుంది. పీచు, విటమిన్లు, అమైనో ఆమ్లాలు, క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్ లాంటి ఖనిజాలు ఇందులో దండిగా ఉంటాయి. కొబ్బరి బరువు తగ్గడానికి సహాయపడటమే కాకుండా జీర్ణక్రియను కూడా మెరుగుపరుస్తుంది. కొబ్బరి శరీరానికి శక్తిని అందించడంలో కూడా ప్రభావవంతంగా ఉంటుంది. ఈ పండు చాలా పోషకమైనది. దీనిలోని సులభంగా జీర్ణమయ్యే ఫైబర్ మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. మంచి పేగు ఆరోగ్యాన్ని కాపాడుతుంది. దీనిలోని మీడియం చైన్ ట్రైగ్లిజరైడ్స్ అనే కొవ్వు త్వరగా శక్తిని అందిస్తుంది. చాలా మంది కొబ్బరిని మధ్యాహ్నం స్నాక్‌గా కూడా తింటారు. ఇది శరీరానికి ఫైబర్ అవసరాన్ని తీరుస్తుంది. విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే కొబ్బరి గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కొబ్బరిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెకు చాలా మంచివి. అంతేకాకుండా కొబ్బరి తినడం వల్ల కడుపు ఎక్కువసేపు నిండి ఉంటుంది. కొబ్బరిని తినడం వల్ల ఎముకలు, దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి. దీనిని పిల్లలు, పెద్దలు, మహిళలు.. అందరూ తినొచ్చు. కొబ్బరిలో పిండిపదార్థం తక్కువగా, పీచు ఎక్కువగా ఉంటుంది. దాంతో రక్తంలో చక్కెరస్థాయులు నికడగా ఉంటాయి. కాబట్టి దీన్ని తింటే మధుమేహం కూడా అదుపులో ఉంటుంది. ఇది వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుకుంటుంది. కొబ్బరి మూత్ర సంబంధ సమస్యలను తగ్గిస్తుంది. జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుంది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో వంటలలో కొబ్బరి లేకుండా ఏ వంట పూర్తికాదు. ఇక కొబ్బరి నుంచి తీసే నూనె శరీరానికి మేలు చేయడమే కాకుండా ఈ నూనెను పూయడం వల్ల జుట్టు, చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది.

# శనగలు ఎలా తింటే లాభం..!



**హైదరాబాద్ పెన్ పవర్:** శనగలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, ఐరన్, ఫైబర్, ఫోలేట్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. మీరు శనగలను మూడు విధాలుగా తినవచ్చు. వేయించిన, ఉడికించిన లేదా మొలకెత్తిన శనగలు కూగా తింటారు చాలా మంది. ప్రతి రకానికి వేర్వేరు ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. మొలకెత్తిన, వేయించిన, లేదంటే ఉడికించి శనగలు ఎలా తింటే ఎలాంటి లాభాలు కలుగుతాయో తప్పక తెలుసుకోండి. శనగలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, ఐరన్, ఫైబర్, ఫోలేట్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. మీరు శనగలను మూడు విధాలుగా తినవచ్చు. వేయించిన, ఉడికించిన లేదా మొలకెత్తిన శనగలు కూగా తింటారు చాలా మంది. ప్రతి రకానికి వేర్వేరు ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. మొలకెత్తిన శనగలను అథ్లెట్లు లేదా పొలాల్లో పనిచేసేవారు, అలాగే అధిక స్థాయిలో శారీరక శ్రమ చేసేవారు మాత్రమే తినాలని నిపుణులు సూచిస్తున్నారు. మొలకెత్తిన శనగల్లో నీటిలో కరిగే పీచు ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. దాంతో మలబద్ధకం, గ్యాస్ సమస్యలూ తగ్గుతాయి. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో కూడా ఈ ఫైబర్ పనిచేస్తుంది. ఇందులో ఉండే పొటాషియం హైబీపీ సమస్యను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఉడికించిన శనగలు ఒక ఔషధంగా పరిగణిస్తారు. రోజంతా ఆఫీసులో పనిచేసే వారికి ఉడికించిన శనగలు ఔషధం లాంటివి అంటున్నారు నిపుణులు. ఆఫీసు సమయంలో వారు ఒక్కో చిక్కుడు గింజను తింటుండవచ్చు. వీటిలో విటమిన్ బి కాంప్లెక్స్ పుష్కలంగా ఉంటుంది. ఇవి శరీరంలో ప్రోటీన్ లోపాన్నీ తగ్గిస్తాయి. కండరాలను బలోపేతం చేయడం ద్వారా జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మంచి జ్ఞాపకశక్తిని కాపాడుకోవచ్చు. శరీరంలో సెరోటోనిన్ అనే హార్మోన్ ను పెంచడం ద్వారా మంచి మెదడు పనితీరును నిర్వహించడానికి ఇది పనిచేస్తుంది.

ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది.వేయించిన శనగలు తినడం, వాటిపై కొద్దిగా నిమ్మకాయ పిండుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. డయాబెటిస్ లేదా థైరాయిడ్ వంటి వ్యాధులు ఉన్నవారు వేయించిన శెనగలను తినాలి. ఇది డయాబెటిస్‌ను అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది. జలుబు, కఫంతో బాధపడేవారు వీటిని తీసుకోవడం ద్వారా సమస్య నుంచి ఉపశమనం కలుగుతుంది. వేయించిన శనగలు తినడం వల్ల మీ బరువు నియంత్రణలో ఉంటుంది. కాబట్టి అధిక బరువు ఉన్నవారు కూడా వాటిని తినవచ్చు. అలాగే, మీరు మలబద్ధకంతో

బాధపడుతుంటే, ఎట్టి పరిస్థితుల్లోనూ ఉడికించిన శనగపప్పు తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఏ రకంగా చూసినా, ఏ రూపంలో తిన్నా శనగల వల్ల ఆరోగ్యానికి మేలే జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇకపోతే, కొన్ని రకాల చర్మ సమస్యలు ఉన్నవారు శనగపప్పుకు దూరంగా ఉండాలని చెబుతున్నారు. ఆయుర్వేదం ప్రకారం, వాత స్వభావం ఉన్నవారు శనగలు తినకుండా ఉండాలి. పొడి చర్మం ఉన్నవారు కూడా శనగలు తినకుండా ఉండాలి.

## గంధం ఆ చర్మ సమస్యలకు వరం..



ఆయుర్వేదంలో గంధాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారన్న విషయం తెలిసిందే. ముఖంపై మొటిమలను నివారించడానికి, తళతళ మెరిసేందుకు గంధాన్ని ఉపయోగిస్తారు. గంధం పొడి, పేస్ట్ లేదా నూనె రూపంలో ఉపయోగించవచ్చు. ఈ ప్రకృతి సహజసిద్ధమైన పదార్థం చర్మాన్ని సంరక్షించి మెరిసేలా చేస్తుందని నిపుణులు అంటుంటారు. ఈ గంధం ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. మొటిమలను దూరం చేస్తుంది: గంధం చర్మ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. చర్మాన్ని అలర్జీల నుంచి రక్షించి మొటిమలను దూరం చేస్తుంది. ఒక టీస్పూన్ గంధం నూనె, చిటికెడు పసుపు, కర్పూరం కలిపి ముఖానికి ప్యాక్ లాగా రాసుకోవాలి. రాత్రాంత అలాగే ఉంచి ఉదయాన్నే గోరువెచ్చని నీటితో కడిగేస్తే మొటిమలు, నల్లమచ్చలు పోతాయి. చర్మాన్ని మెరిసేలా చేస్తుంది: తేలికపాటి ఎక్స్‌ఫోలియేటింగ్ లక్షణాల వల్ల చందనం.. చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. ఇది మీ చర్మంపై నల్ల మచ్చలను పోగొట్టడానికి సహాయపడుతుంది. టాన్ తొలగించడానికి ఇది సమర్థవంతమైనది. ఒక గిన్నెలో ఒక టేబుల్ స్పూన్ గంధం పొడి, కొబ్బరి నూనె కలపాలి. దీన్ని ముఖానికి పూసుకుని.. మసాజ్ చేసి రాత్రంతా అలాగే ఉంచాలి. డార్క్ స్పాట్స్ వదిలించుకోవడానికి, రెగ్యులర్ టాన్ పొందడానికి దీన్ని రెగ్యులర్‌గా ఉపయోగిస్తే మచ్చలు పోయి.. ముఖం తళతళ మెరుస్తుంది. వృద్ధాప్యానికి చెక్: గంధపు చెక్కలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని ఎదుర్కోవడంలో సహాయపడతాయి. ఇది చర్మ ముడుతలను నివారించి వృద్ధాప్యాన్ని నివారిస్తుంది. దీంతోపాటు చర్మాన్ని కాంతివంతంగా యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. దీని కోసం, 2 టేబుల్ స్పూన్ల ముల్తానీ మట్టి, 2 టేబుల్ స్పూన్ల గంధం కలపి రాయాలి. 15-20 నిమిషాలు అలాగే ఉంచి నీటితో కడిగితే చాలు. పొడి చర్మం నివారణ: చాలా మంది పొడి, నిర్జీవమైన చర్మంతో బాధపడుతుంటారు. అలాంటివారు చందనం ఫేస్ ప్యాక్ వేసుకోవడం వల్ల పొడి, నిర్జీవమైన చర్మానికి చెక్ పెట్టవచ్చు. ఒక గిన్నెలో ఒక టేబుల్ స్పూన్ పాలపొడి, కొన్ని చుక్కల గంధం నూనె, రోజ్ వాటర్ కలిపి ముఖానికి రాయాలి. 15 నిమిషాలు ఉంచి నీటితో కడిగితే చర్మం నిగారింపుగా మారుతుంది. జిడ్డుగల చర్మం: జిడ్డుగల చర్మంపై తరచుగా ధుమ్ము, ధూళి పేరుకుపోతుంది. అలాంటివారికి చందనం దివ్య ఔషధంలా పనిచేస్తుంది. ఒక గిన్నెలో అర టీస్పూన్ గంధం పొడి, కొంచెం టమోటా రసం, అర టీస్పూన్ ముల్తానీ మట్టి వేసి బాగా కలపాలి. ఈ పేస్ట్‌ని ముఖంపై పూసుకొని..15 నిమిషాల తర్వాత క్లీన్ చేసుకోవాలి. ఇలా చేస్తే చర్మం మెరుస్తూ ఉంటుంది.

## మిగిలిన అన్నం లాభాలు తెలిస్తే నోరెళ్లబెడతారు!



**హైదరాబాద్ పెన్ పవర్:** చద్దన్నం (చలి అన్నం లేదా మిగిలిపోయిన అన్నం) తినడం చాలా మందికి ఇష్టం ఉండదు. కొందరు చద్దన్నాన్ని ఇష్టంగా తింటే మరికొంత మంది మాత్రం అస్సలే దానిని తినడానికి ఆసక్తి చూపరు. కానీ చద్దన్నం తినడం వలన కూడా బోలెడు లాభాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. భారతీయుల్లో చాలా మంది తమ ఇంట్లో అప్పటికప్పుడు వండిన వేడి వేడి అన్నం తినడానికే ఎక్కువ ఇంట్రస్ట్ చూపిస్తుంటారు. ఎందుకంటే ఇది రుచిని పెంచడమే కాకుండా, ఆరోగ్యానికి మంచిది. అయితే వేడి వేడి అన్నమే కాదండోయ్, మిగిలిపోయిన అన్నం తినడం వలన కూడా అనేక ప్రయోజనాలు ఉన్నాయంట. చద్దన్నం రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. ఎలా అంటే? బియ్యాన్ని ఉడికించి, దానిని చల్లబరిచినప్పుడు అందులో ఉండే కొంత పిండి పదార్థం, స్టార్చ్ రిట్రోగ్రేడేషన్ అనే ప్రక్రియ ద్వారా నిరోధక పిండి పదార్థంగా మారి, జీర్ణక్రియ నిరోధకతను కలిగి ఉంటుందంట. అందువలన ఇది రక్తంలోకి గ్లూకోజ్‌ను చాలా మెల్లగా విడుదల చేయడం వలన అప్పటికప్పుడు వండిన అన్నం కంటే, చలి అన్నం తినడం వలన డయాబెటీస్ కంట్రోల్‌లో ఉంటుందని చెబుతున్నారు నిపుణులు. దీనిపై పరిశోధకులు తాజాగా ఓ సర్వే కూడా జరపగా, చద్దన్నం రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గిస్తున్నట్లు వారు కనుగొన్నారు. 15 మంది ఆరోగ్యకరమైన పెద్ద వారిని తీసుకొని, తెల్ల బియ్యాన్ని ఉడికించి, 4ళీ%జ% వద్ద 24 గంటలు రిఫ్రిజిరేటర్‌లో ఉంచి, ఆపై మళ్లీ వేడి చేసి తినడం వలన, అప్పటికప్పుడే వండి తినే అన్నం కంటే, చద్దన్నం రక్తంలోని చక్కెర స్థాయిలను గణనీయంగా తగ్గేలా చేసిందంట. అందువలన చద్దన్నం తినడం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందంటున్నారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా ఇది ప్రీ బయోటిక్ గా పని చేయడమే కాకుండా, గట్ బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తుంది. పెద్ద పేగు ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అదే విధంగా ఇన్సులిన్ సెన్సిటివిటీకి సంబంధించిన హార్మోన్స్ ను ప్రభావితం చేస్తుందంట. ఆకలిని తగ్గించి, పొట్టలోని బ్యాడ్ కొలెస్ట్రాల్ తగ్గేలా చేస్తుంది. బరువు తగ్గాలి అనుకునే వారికి, మధుమేహం సమస్యతో బాధపడే వారికి ఇది మంచి ప్రయోజనం. చల్లగా మిగిలిపోయిన అన్నం తినడం మంచిది ఎందుకంటే ఇందులో అధిక మొత్తంలో రెసిస్టెంట్ స్టార్చ్ ఉంటుంది, ఇది పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, రక్తంలో చక్కెర పెరుగుదలను తగ్గించడంలో,కడుపు నిండిన అనుభూతిని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది.

## గుండెని పదిలంగా ఉంచే సీక్రెట్ ఈ ఆహారాలను మానేయండి!

**హైదరాబాద్ పెన్ పవర్:** గుండె ఆరోగ్యానికి హానికరమైన ఆహారాలు – మీరు తప్పక దూరంగా పెట్టాల్సినవి1. అధిక సంతృప్త కొవ్వు పదార్థాలు:కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచే అధిక సంతృప్త కొవ్వులు గుండె జబ్బులకు కారణమవుతాయి. ముఖ్యంగా గొడ్డు మాంసం, గొర్రె మాంసం, పంది మాంసం వంటివి పరిమితంగా తీసుకోవాలి. 2. తక్కువ కొవ్వు దినుసుల ఎంపిక:మొత్తం కొవ్వు మోతాదును తగ్గించేందుకు తక్కువ కొవ్వు పాలు, పెరుగు, జున్ను వంటివి ఎంచుకోండి. వెన్న స్థానంలో ఆలివ్ నూనె లేదా కూరగాయల నూనె ఆధారిత స్ప్రెడ్‌లను వాడటం మెరుగైన ఎంపిక. 3. ప్రాసెస్ చేసిన మరియు వేయించిన ఆహారాలు:బేకన్, సలామీ, హామ్, పాస్ట్రామి వంటి ప్రాసెస్ చేసిన మాంసాన్ని మరియు ఫ్రెంచ్ ఫ్రైస్, ఫ్రైడ్ చికెన్, డోనట్స్ వంటి వేయించిన ఆహారాలను తగ్గించండి. ఇవి అధికంగా సోడియం, కొవ్వు మరియు కేలరీలను కలిగి ఉంటాయి. తక్కువ ఉప్పుతో ఉండే ప్రత్యామ్నాయాలను ఎంచుకోవడం మంచిది. 4. చక్కెర మరియు సోడియం అధికంగా ఉండే పదార్థాలు:సోడా వంటి చక్కెర పానీయాలు బరువు పెరగడాన్ని, రక్తపోటును పెంచడాన్ని ప్రేరేపిస్తాయి. అలాగే కుకీలు, కేకులు, మఫిన్లు వంటివి కూడా పరిమితంగా తీసుకోవాలి. డబ్బాబందీ పదార్థాలు, ప్రాసెస్ చేసిన మాంసాలు వంటివి ఎక్కువగా సోడియం కలిగి ఉంటాయి, వాటినీ తగ్గించండి. 5. గుండెకు మేలు చేసే ఆహారాలు:విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ అధికంగా ఉండే రంగురంగుల పండ్లు మరియు కూరగాయలు ఆహారంలో చేర్చుకోండి. అలాగే బ్రౌన్ రైస్, క్వినోవా, తృణధాన్యాల బ్రెడ్ వంటి ఫైబర్ అధికంగా ఉండే తృణధాన్యాలను ఎంచుకోండి. 6. లీన్ ప్రొటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు:స్కిన్‌లెస్ చికెన్, చేపలు, పప్పులు వంటివి మంచి లీన్ ప్రోటీన్ వనరులు. ఇవి సంతృప్త కొవ్వు తక్కువగా కలిగి ఉంటాయి. అలాగే ఆలివ్ ఆయిల్, అవకాడో, గింజలు వంటి వాటిలో గుండెకు మేలు చేసే కొవ్వులు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి.

# ముస్తాఫిజుర్ ఐపీఎల్ రీ-ఎంట్రీ




**హైదరాబాద్ పెన్ పవర్:** కోల్‌కతా నైట్ రైడర్స్ నుంచి ముస్తాఫిజుర్ విడుదలైన తర్వాత, అతనిని మళ్ళీ లీగ్‌లోకి తీసుకువచ్చేందుకు బీసీసీఐ ప్రయత్నిస్తోందని సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. ఈ పుకార్లపై బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (ఃఅః) అధ్యక్షుడు అమీనుల్ ఇస్లాం బుల్బుల్ స్పష్టతనిచ్చారు.

గత నెలలో జరిగిన ఐపీఎల్ వేలంలో ముస్తాఫిజుర్ రెహమాన్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ సుమారు రూ. 9.20 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, అనూహ్యంగా అతడిని జట్టు నుంచి విడుదల చేయడం బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు ఆగ్రహం తెప్పించింది. ఈ నిర్ణయం వెనుక బీసీసీఐ అగ్రనాయకత్వం ప్రమేయం ఉందని రావడంతో వివాదం ముదిరింది.బీసీసీఐ యూ-టర్న్ తీసుకుందా?ముస్తాఫిజుర్ విడుదల తర్వాత భారత్-బంగ్లాదేశ్ క్రికెట్ సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో, వివాదాన్ని సద్దుమణిగేలా చేయడానికి బీసీసీఐ మళ్ళీ ముస్తాఫిజుర్‌కు ఐపీఎల్ ఆఫర్ ఇచ్చిందని సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. దీనిపై స్పందించిన బిసిబి అధ్యక్షుడు అమీనుల్ ఇస్లాం బుల్బుల్.. "ముస్తాఫిజుర్ పునరాగమనం గురించి బీసీసీఐ నుంచి మాకు ఎటువంటి లిఖితపూర్వక లేదా మౌఖిక సమాచారం రాలేదు. ఈ వార్తల్లో ఏమాత్రం నిజం లేదు" అని స్పష్టం చేశారు.ప్రమాదంలో క్రికెట్ సంబంధాలు: ముస్తాఫిజుర్ వ్యవహారంతో బంగ్లాదేశ్ బోర్డు కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది:బంగ్లాదేశ్‌లో ఐపీఎల్ ప్రసారాలపై నిషేధం విధించింది.

ఫిబ్రవరిలో భారత్‌లో జరగనున్న టీ20 వరల్డ్ కప్‌కు జట్టును పంపేందుకు విముఖత వ్యక్తం చేస్తోంది.భద్రతా కారణాల దృష్ట్యా తమ మ్యాచ్‌లను శ్రీలంకకు తరలించాలని డిమాండ్ చేస్తోంది.తమీమ్ ఇక్బాల్ సూచన: ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్ స్పందించారు. కేవలం ప్రజల భావోద్వేగాలకు లోబడి నిర్ణయాలు తీసుకోవద్దని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని బోర్డుకు సూచించారు. వరల్డ్ కప్ వంటి మెగా టోర్నీలను బహిష్కరిస్తే అది రాబోయే పదేళ్ల బంగ్లాదేశ్ క్రికెట్ భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని హెచ్చరించారు.

# బంగ్లాదేశ్ క్రికెటర్లకు షాక్.. స్పాన్సర్‌షిప్‌కు భారత కంపెనీ గుడ్‌బై?

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, బంగ్లాదేశ్ మధ్య క్రికెట్ సంబంధాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. ఈ ప్రభావం ఇప్పుడు క్రీడాకారుల స్పాన్సర్‌షిప్‌లపై పడింది. ఇరు దేశాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రముఖ భారత క్రీడా పరికరాల తయారీ సంస్థ 'ఎస్‌జీ' ) బంగ్లాదేశ్ క్రికెటర్లతో స్పాన్సర్‌షిప్ ఒప్పందాలను కొనసాగించకూడదని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.ఈ వివాదానికి బీజం ఐపీఎల్‌లో పడింది. బీసీసీఐ ఆదేశాల మేరకు కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) బంగ్లా బౌలర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను జట్టు నుంచి విడుదల చేసింది. దీనికి ప్రతిస్పందనగా బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) భద్రతా కారణాలు చూపుతూ.. రాబోయే టీ20 ప్రపంచకప్‌లో తమ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు తరలించాలని ఐసీసీని కోరింది.ఎస్‌జీ సంస్థ ప్రస్తుతం బంగ్లాదేశ్ కెప్టెన్ లిట్టన్ దాస్, యాసిర్ రబ్బీ, మోమినుల్ హక్ వంటి అగ్రశ్రేణి ఆటగాళ్లకు స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. ఒప్పందాల పునరుద్ధరణ ఉండదని కంపెనీ అధికారికంగా వెల్లడించనప్పటికీ, ఆటగాళ్ల ఏజెంట్లకు ఈ విషయంపై సూచనలు అందినట్లు సమాచారం. "రాబోయే రోజుల్లో ఇదే జరిగే అవకాశం కనిపిస్తోంది" అని ఓ బంగ్లా క్రికెటర్ వశ్రీవఘశీఝంఖు.అవ్ తో చెప్పినట్లు కథనాలు వెలువడ్డాయి.




# టీమిండియాకు బిగ్ షాక్..





**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ జట్టుకు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. యువ సంచలనం, తెలుగు తేజం తిలక వర్మ కడుపు సంబంధిత తీవ్రమైన గాయం కారణంగా రాబోయే న్యూజిలాండ్ సిరీస్‌తో పాటు ఫిబ్రవరిలో జరగనున్న టీ20 వరల్డ్ కప్ 2026కు కూడా దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాజ్‌కోట్‌లో జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో హైదరాబాద్ జట్టు తరఫున ఆడుతున్న తిలక్ వర్మకు బుధవారం ఉదయం అకస్మాత్తుగా కడుపులో తీవ్రమైన నొప్పి వచ్చింది. వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ వైద్యులు స్కాన్ నివేదికలను పరిశీలించిన తర్వాత తిలక్ వర్మకు అత్యవసరంగా సర్జరీ అవసరమని సూచించారు.సర్జరీ తర్వాత కోలుకోవడానికి కనీసం 3 నుంచి 4 వారాల సమయం పడుతుంది. టీ20 వరల్డ్ కప్ ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానుంది. ఈ స్వల్ప సమయంలో తిలక్ వర్మ పూర్తి ఫిట్‌నెస్ సాధించడం కష్టమని తెలుస్తోంది. దీనివల్ల తిలక్ వర్మ న్యూజిలాండ్ సిరీస్‌కు పూర్తిగా దూరమయ్యాడు.

శ్రేయస్ అయ్యర్ రీ-ఎంట్రీ..?ఓ వైపు తిలక్ వర్మ గాయం ఆందోళన కలిగిస్తుంటే.. మరోవైపు శ్రేయస్ అయ్యర్ పూర్తి ఫిట్‌నెస్‌తో తిరిగి రావడం టీమిండియాకు ఊరటనిచ్చే అంశం. గతేడాది గాయపడిన శ్రేయస్ అయ్యర్.. ఇప్పుడు విజయ్ హజారే ట్రోఫీలో ముంబై తరపున ఆడి తన ఫామ్‌ను నిరూపించుకున్నాడు. తిలక్ వర్మ అందుబాటులో లేకపోతే అతని స్థానంలో శ్రేయస్ అయ్యర్‌ను టీ20 జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది.



మింట్ గ్రీన్ పవర్ లుక్‌లో ఈషా గుప్తా స్టన్స్, అభిమానులు దీనిని బాస్-లేడీ వైబ్స్ అని పిలుస్తారు

# బన్నీతో సినిమా..స్టార్ డైరెక్టర్‌కు టఫ్ టాస్కే!



పుష్ప సినిమాతో బన్నీ పాన్ ఇండియా స్టార్‌ల జాబితాలో చేరిపోయాడు. ప్రభాస్ తరువాత ఈ స్థాయిలో బాక్సాఫీస్‌ని ఎన్టీఆర్, రామ్ చరణ్, మహేష్‌బాబు ప్రభావితం చేస్తారని అంతా ఊహించారు. కానీ వారిని వెనక్కి నెట్టి -పుష్ప 2-తో అసాధ్యం అన్న రికార్డుని సుసాధ్యం చేసి చూపించాడు. -పుష్ప 2- వరల్డ్ వైడ్‌గా వైల్డ్ ఫైర్‌ని చూపించి రూ.1600 కోట్లకు పైనే రాబట్టడంతో ప్రభాస్ తరువాత ఆ ఘనత సాధించిన సౌత్ స్టార్‌గా రికార్డు సొంతం చేసుకున్నాడు. పాన్ ఇండియా వైడ్‌గా -పుష్ప 2- బన్నీ చేసిన హంగామా అంతా ఇంత కాదు. దీంతో ఆయన తదుపరి సినిమాపై అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి.-పుష్ప 2- వంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తరువాత అల్లు అర్జున్ పాన్ వరల్డ్ స్థాయి మూవీకి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీతో బన్నీ తన 22వ ప్రాజెక్ట్‌ని ఇటీవలే మొదలు పెట్టాడు. -ూూ22శూ6- అనే వర్కింగ్ టైటిల్‌తో దీన్ని రూపొందిస్తున్నారు. హాలీవుడ్ సూపర్ హీరో తరహాలో సాగే ఈ మూవీకి హాలీవుడ్ టెక్నీషియన్స్ వర్క్ చేస్తున్నారు. బన్నీ సినిమాల్లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ మూవీని దర్శకుడు అట్లీ ఓ విజువల్ వండర్‌గా తెరపైకి తీసుకొస్తున్నారు.ఇదిలా ఉంటే దీని తరువాత బన్నీ ఎవరితో సినిమా చేయబోతున్నాడు అన్నది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలోనే పలువురు స్టార్ డైరెక్టర్ల పేర్లు వినిపించాయి. ఫైనల్‌గా లోకేష్ కనగరాజ్‌తో చేయబోతున్నాడని తెలుస్తోంది. మానగరం, ఖైదీ వంటి రియలిస్టిక్ సినిమాలతో దర్శకుడిగా లోకేష్ ప్రత్యేకతను చాటుకున్నాడు. ఆ తరువాత దళపతి విజయ్‌తో చేసిన -మాస్టర్- కొంత వరకు ఫరవాలేదు అనిపించినా -లియో- మాత్రం పూర్తిగా నిరాశపరిచింది. .

**ఇక -విక్రమ్- కమల్ కెరీర్ ని మళ్లీ ట్రాక్‌లోకి తీసుకొచ్చింది.**

అయితే సూపర్ స్టార్ రజనీకాంత్‌తో చేసిన -కూలీ- డిజాస్టర్ కావడంతో లోకేష్ పై తీవ్ర విమర్శలొచ్చాయి. దీంతో తన కెరీర్ ప్రశ్నార్థకంలో పడింది. ఇలాంటి సమయంలో అల్లు అర్జున్ - లోకేష్ కనగరాజ్‌కు చేయూతనిస్తున్నాడని, తనతో భారీ పాన్ ఇండియా మూవీకి శ్రీకారం చుడుతున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. అంతే కాకుండా త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానుందని, షూటింగ్ కూడా వెంటనే మొదలవుతుందని ఇన్ సైడ్ టాక్. ఇదే నిజమైతే లోకేష్ కనగరాజ్ కెరీర్‌లోనే ఇది అతిపెద్ద ప్రాజెక్ట్‌గా నిలవనుంది.కష్టకాలంలో లోకేష్‌కు బన్నీ ఈ ప్రాజెక్ట్‌తో అండగా నిలిచే అవకాశం ఉందని వార్తలు షికారు చేస్తున్న నేపథ్యంలో నెట్టింట ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. బన్నీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేస్తే లోకేష్ కనగరాజ్‌కు ఈ ప్రాజెక్ట్ టఫ్ టాస్కేనని అయితే దాన్ని కరెక్ట్‌గా యూజ్ చేసుకుని అల్లు అర్జున్ ప్యాషన్, క్యారెక్టర్ కోసం శ్రమించే తత్వాన్ని దృష్టిలో పెట్టుకుని లోకేష్ బలమైన కథని ఎంచుకుంటే మంచిదని, ఇప్పటి వరకు చేసిన తప్పులని మళ్లీ పునరావృతం చేయకుండా ఓ బ్లాక్‌బస్టర్ మూవీని అందించి బన్నీ నమ్మకాన్ని నిజం చేయాలని అంతా కోరుకుంటున్నారు. -పుష్ప 2- తరువాత ఐకాన్ స్టార్ తన పంథా మార్చుకున్నాడు. ప్రతీదీ హైలో ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నాడు.



స్లీక్ బ్లాక్‌లో రిధిమా పండిట్ స్టన్స్

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965